వ్యాకరణ చంద్రికే
4, 5, 6, ఫారములు

మిన్నేకంటి
గురునాథ శర్మ

C-7960

విషయసూచిక

పాఠము	విషయము	పుట
1	వర్ణ సంజ్ఞలు	1
	అక్షరోత్పత్తిస్థానములు	6
2	ద్రుతాంతములు	10
3	కళలు	14
4	కళాస్వరసంధి	19
	యకారాగమము	20
5	మహదాద్యర్థకములు	28
6	ద్రుతప్రకృతిక సంధి	33
7	సమాసములు	38
	భాషాసమాసములు	39
	ద్వంద్వ సమాసము	42
	తత్పురుష సమాసము	44
	కర్మధారయ సమాసము	48
	ద్విగు బహువ్రీహి సమాసములు	51
8	కర్మధారయ సంధి	54
9	సంస్కృతపద వివేచనము	58
10	తెలుగుపదములఁ దెలియుతెన్ను	65
	ఔప విభక్తికములు	70
11	ద్రుతాగమము	75
12	ఆమ్రేడిత సంధి	89
13	అజంతములు తత్సమము లగుచోట్లు	92
	పుంలింగములు	96

పాఠము	విషయము	పుట
	స్త్రీలింగములు	101
	నపుంసక లింగములు	103
14	హలంతములు తన్నుమము లగుచెట్లు	105
	సంస్కృత ప్రథమైక వచనాంతములు	106
	నకారాంత ప్రాతిపదికములు	107
	సంస్కృత ద్వితీయైక వచనాంతములు	111
	నకారాంతములు	113
15	అటసున్న యెచ్చట	115
16	భాషాభాగములు	125
	విశేష్యములు	125
	విశేషణములు	126
	సర్వనామములు	129
	అవ్యయములు	130
	క్రియలు	130
	చకార మెప్పు డెట్లు మాఱును	135
17	తద్భవములు	140
(18)	సంస్కృత సంధులు	149
	సవర్ణ దీర్ఘసంధి	149
	గుణసంధి	151
	వృద్ధిసంధి	152
	యణాదేశ సంధి	153
19	అనుకరణ సంధి	157
20	ఛందస్సు	159
	గురువు నెఱుఁగు తెఱఁగు	169

పారము	విషయము	పు
	లఘువులు	16
	గణములు	16
	ఇంద్రసూర్యగణము	16
	పద్యమున గణములఁ జూచుకొను పద్ధ్	16
	పద్యముల మార్పు	17
	ఏ పదము లెట్లు మాఱును	17
	ప్రాసము	17
	ప్రాసవర్ణ నియమము	17
	ప్రాసపూర్వ నియమము	17
	యతులు	18
21	అలంకారములు	18
	శబ్దాలంకారములు	18
	అర్థాలంకారములు	18
22	విభక్తుల వాడుట	19
	ఒక విభక్తికి మఱొక విభక్తి వచ్చుట	19
23	వాక్యరచనము	20
	చిహ్నములు	20
24	పదవిభాగాదులు	21
	అన్వయములు	21
25	శబ్ద లక్షణము	218
26	S. S. L. C. విద్యాప్రణాళిక ix పేరాలోని తప్పుల దిద్దుపాటు	221

వ్యాకరణ చంద్రిక

4, 5, 6, పారములు

---

1 పారము

వర్ణసంజ్ఞలు

1. అక్షరమును 'వర్ణము' అందురు

2 ప్రత్యయమును 'వర్ణకము' అందురు. వి

డు ము వు లు మొదలైన వానిని ప్రత్యయములు అని గాని వర్ణకములు అని గాని అనవచ్చును.

3. అచ్చులకు 'స్వరములు', 'ప్రాణములు అని పేరులు.

4. అచ్చులు స్వతంత్రములు.

అనఁగా హల్లులతోఁ గూడక ఒంటరిగా నుండియు, హల్లులతోఁ గూడియుండియు, నుచ్చరింపఁ బడుచుండునని భావము.

ఉ॥ ఆరోగ్యము.

5. అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ - ఇవి అచ్చులు.

6. హల్లులకు 'వ్యంజనములు' 'ప్రాణులు' అని నామములు.

7. క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ శ ష స హ ళ ఱ — ఇవి హల్లులు.

8. హల్లులు అస్వతంత్రములు.

అచ్చులతోఁ గూడియుండక ఇవి పూర్తిగాఁ బలుకఁబడ వు. ప్రాణము కలవిగాననే ప్రాణులు అన్న పేరు వచ్చినది. ట్లు ప్రాణముల సాహాయ్యమును బొందుటచే నివి స్వతంత్రములు.

9. అచ్చులేని హల్లును 'ఁ' ఈ గుర్తు పైనఁజేర్చి వ్రాసె రు. అచ్చులేని హల్లును 'పొల్లుహల్లు' అందురు.

క్ ఖ్ గ్ ఘ్ చ్ జ్ ని మ్ య్ ర్ ల్ వ్ మొదలగునవి.

10. హల్లులు రెండుగాని మూఁడుగాని కలిసి యొకటిగా నుండవు.

ఉ॥ పుస్తకము: స్త—సకార తకారములు కలిసియున్నవి.

11. హల్లుపై నొక అచ్చుండునుగాని రెండచ్చు లుండవు.

ము—మకార ఉకారములు = ము అగును.

12. అచ్చునకు పరమై హల్లుండును గావి పొల్లు హల్లు నకు పరమై అచ్చు విడిగా నుండదు.

ఆ ముసుల్—ఉండిరి. ఆమును లుండిరి అనవలయును.

13 అక్షరమునకు 'కారము' చేర్చి పలుకుదురు.

అకారము పకారము మకారము యకారము మొ॥

14. హల్లులకు 'కారము' చేర్చి చెప్పినచో హల్లులను మాత్రమే గ్రహింపవలయును. గాని దానిపైనున్న అచ్చును గూడ గ్రహింపరాదు. ఆ అచ్చు ఉచ్చారణ సౌకర్యమునకై నిలిచియున్నది సుమా.

నకారము అనినపుడు 'న్' అను దానినే అనఁగా హల్లును మాత్రమే గ్రహింపవలయును గాని అందలి అకార మునుగూడ గ్రహింపరాదు.

15. ర-దీనిని రకార పసరాదు, రేఫము అనవలయును అని కొందఱి మతము. అ ఇది శకట రేఫము బండి అ అనఁ బడును.

16. అచ్చులకుమాత్ర ముచ్చారణ కాలముం బట్టి హ్రస్వ దీర్ఘ భేదములు గలవు

అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ — వీనికి హ్రస్వము లని పేరు.

ఆ ఈ ఊ ౠ ౡ ఏ ఐ ఓ ఔ – వీనికి దీర్ఘములని పేరు.

17. హల్లుల కీ భేదము లేదు

కా—అనినపుడు క్+ఆ=కా అగును. దీర్ఘ మచ్చుదే కాని హల్లుది కాదు. అనగా "కా" ఇది దీర్ఘాక్షర మగుట అచ్చువలన నే.

18. బిందువునకు "అనుస్వారము" అని పేరు.

19. బిందువన్నపుడు అరసున్నను నిండుసున్నను గ్రహింప వలెను

20. ం దీనికి పూర్ణబిందువు, పూర్ణానుస్వారము, నిండు సున్న అని పేరులు.

21. ఁ -దీనికి అర్ధబిందువు, అర్ధానుస్వారము-అఱసున్న-ఖండ బిందువు అని పేరులు

22. ః -దీనికి విసర్గము-రెండుసున్నలు అని పేరులు.

23 క చ ట త ప – వీనికి 'పరుషములు' అని పేరు.

24. గ జ డ ద బ—వీనికి 'సరళములు' అని పేరు.

25 పరుషసరళములు గాని హల్లులు స్థిరము లనఁబడును.

26. ఖ ఛ ఠ థ ఫ ఘ ఝ ఢ ధ భ – ఇవి వర్గయుక్తులు.

27. ఙ ఞ ణ న మ—వీనికి అనునాసికములు అని పేరు

28 య ర ఱ ల వ—వీనికి అంతస్థములు అని పేరు

29 శ ష స హ—వీనికి ఊష్మములు అని పేరు

30 నకారమునకు ప్రదుతము అని పేరు

క్ న్ నకారమును రెండు విధముల ప్రాయవచ్చును

31 నకారము చివర గల పదమును ప్రదుత ప్రకృతికము అని గాని ప్రదుతాంతము అని గాని అందురు

వానిన్ – చూచితిన్.

32 నకారము చివరలేని పదమును 'కళ' అందురు.

రాముడు – గోడ మొ

32 ఒకే రకమైన రెండు హల్లులు పెనవేసికొని ఉన్నచో అది ద్విత్వాక్షరము, అనఁబడును ఉ॥ అమ్మ-కొమ్మ మొ

34 ఒక రకముగాని హల్లులు పెనవేసికొని ఉన్నచో అది సంశ్లిష్టాక్షరము అనఁబడును.

కృష్ణుఁడు క్ ఋ-కృ కకార ఋకారములు కృ. ఋకారము హల్లు గాదుగాన కృ సంశ్లిష్టాక్షరము కాదు

ష్ – ణ్ ఈ రెండు హల్లుల నడుమ అచ్చు లేదు కనుక పెనవేసికొనుట అనఁగా నిదియే

ష్ – ణ్ = ష్ణ్ + ఉ = ష్ణు అగును.

35 హల్లున కంతమునసే అచ్చు వచ్చి చేరునది

హల్లులో చివరనే అచ్చుండునుగాన మన తెలుఁగు భాషను అజంతభాష అందురు

36 అచ్చు తెలుఁగునందుండి సంస్కృతమున లేనివర్ణములు6.

ఎ ఒ ఁ చ జ ఱ.

37. సంస్కృతమున నుండి యచ్చు తెలుఁగున లేని వర్ణములు 19 : ఋ ౠ ఌ ౡ ఃఖ ఘ ఙ ఛ ఝ ఞ ఠ ఢ ణ థ ధ ఫ భ శ ష.

38 సంస్కృతమునను అచ్చు తెలుఁగునను ఉన్న వర్ణములు 31 . అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఐ ఓ ఔ ం

క గ చ జ ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ

39 అచ్చు తెలుఁగున కక్షరములు 37 (36-38 సూ వలన)

40 సంస్కృతమున కక్షరములు 50 (37 38సూ వలన)

41. తెలుఁగు ప్రత్యయములను సంస్కృత (ప్రాకృత) నామములకుఁ జేర్చిన నవి తత్సమపదము లనఁబడును

ఉ॥ రాముఁడు, ధనము, గోవు, శంభువు.

42 సంస్కృత (ప్రాకృత) భాషలనుండి పుట్టిన పదములు తద్భవము లనఁబడును ఉ॥ లక్ష్మి – లచ్చి. పక్షి-పక్కి- మొ.

43 ఆంధ్రదేశము నందేర్పడి యందఱి కర్థమగు పదములు దేశ్యము లనఁబడును ఉ॥ ప్రాఁడు – ఊరు మొ.

44. తత్సమ తద్భవ దేశ్యపదములుగలది మనఆంధ్రభాష.

45. ఆంధ్రభాషకు వర్ణములు 56. (36-37-38సూ వలన.

46 క కారము మొదలుకొని మ కారము వఱకున్న వాఁడ్లలు 'స్పర్శములు' అనఁబడును

47. స్పర్శముల నైదువర్గములుగా విభజించి ఆవ్యక్షరముతో వర్గనామముల నేర్పఱిచిరి.

క ఖ గ ఘు ఙ : క వర్గము,
చ ఛ జ ఝ ఞ ఇ : చ వర్గము
ట ఠ డ ఢ ణ : ట వర్గము
త థ ద ధ న : త వర్గము
ప ఫ బ భ మ : ప వర్గము

అక్షరోత్పత్తి స్థానములు

49. అ ఆ క వర్గ హకార విసర్గములు కంఠ్యములు

అ ఆ క ఖ గ ఘు ఙ హఃఇవి కంఠమునందుఁ బుట్టినవి. కంఠమునఁ బుట్టుట అనఁగా కంఠ సాహాయ్యముతోఁ బలుకఁబడునవి అని యర్థము. అంతట నిట్లే

49. ఇ ఈ చవర్గ య శలు తాలవ్యములు.

తాలువు = దవడ. దవడల సాహాయ్యమున నుచ్చరింపఁ బడునవి తాలవ్యములు.

50. ఋ ౠ టవర్గ ర షలు మూర్ధన్యములు.

మూర్ధము = తల. తలయందుఁ బుట్టినవి మూర్ధన్యములు.

ఇవి నాలుక కొన, నోటిలో పైభాగమును తాకుటవలనఁ బుట్టును.

51. ఌ ౡ త వర్గ ల వలు దంత్యములు.

దంతములు=నోటిపండ్లు. ఆ పండ్ల సాహాయ్యమున నుచ్చరింపఁ బడునవి దంత్యములు.

52. ఉ ఊ ప వర్గములు ఓష్ఠ్యములు.

ఓష్ఠములు=పెదవులు; పెదవులతో నుచ్చరింపఁబడునవి.

53. వర్గాంత్యము లనునాసికములు.

ఙ ఞ ణ న మ. వీనిని ముక్కుతోఁ బలుకవలయును.

నాసిక = ముక్కు

54. ఎ ఏ ఐ – కంఠతాలువుల వలనఁ బుట్టునవి.

55 ఒ ఓ ఔ – కంఠోష్ఠముల వలనఁ బుట్టునవి.

56 వ – దంతోష్ఠముల వలనఁ బుట్టునది

57 పూర్ణబిందువు నాసికయందుఁ బుట్టునది.

పుట్టుటఅనఁగానేమియో తెలిసినదా? మఱొకసారివినుఁడు.

బిందువు నాసికయందుఁ బుట్టునది. పుట్టుటయనఁగా నాసికతోఁ బలుకఁ బడునది యని గదా అర్థము. కుంక – ఈ పదమును ముక్కుమూసి పలుకుఁడు. బిందువు పలుకఁబడునేమో తెలిసి కొందురు

లంక – వంక – వీనిని పలుక చూడుఁడు

పాపము,మా బావ బావిలో పడెను ఉమాపా! మామామ పాపము పాపము ఈ వాక్యములను పెదవులు తగులకుండ నుచ్చరింపుఁడు. పెదవులతో నుచ్చరించుట యనఁనేమో తెలియును.

58. 'ఇ ఈ ఎ ఏ' అను అచ్చులతోఁ గూడిన 'చ జ' లు తాలవ్యములు. దవడలతోఁ బలుకవలయును.

చిలుక – చీర – చెఱువు – చేట

జింక – జీతము – జెముడు – జేనెడు మొ॥

59. అ ఆ ఉ ఊ ఒ ఓ ఔ లతోఁ గూడిన చ జ లు దంత్యములు. పండ్లతోఁ బలుకవలయును.

చదువు - చాఁప - చుక్క - చూరు - చొప్ప - చోటు - చొక్క - జంఁబెము - జాబిల్లి - జున్ను - జూలు - జొన్న - జోల - జారు మొ॥ దంత్యములకు పై "ా" గుర్తుంచి వ్రాసెదరు.

ఇఁక పై తాలవ్యమునకుఁ జెప్పుకార్యము దంత్యమునకును దంత్యములకుఁ జెప్పుకార్యము తాలవ్యమునకును వచ్చునని గుర్తుంచుకొనుడు

• 60. పదాదిని ణ ళ ఱ ఌ లు గాని, ద్విత్వాక్షరముగాని ఉండదు

61. తెలుఁగు మాటల మొదట యకారము గాని, వు - వూ - వొ - వో లు గాని ఉండవు అట్లుచ్చరించువాని నచ్చు లనియే యెఱుంగుఁడు

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
యతఁడు	అతఁడు	వుండెను	ఉండెను
యావు	ఆవు	వుప్పు	ఉప్పు
యివుడు	ఇపుడు	వొకటి	ఒకటి
యుండెను	ఉండెను	వోడెను	ఓడెను

పదాది నుండవు కాని వాక్యమధ్యమందు సంధివశంబున నుండవచ్చు రాముడు వోయి రావణుఁ జంపి యసమాన కీర్తిం గాంచె.నీవూరక యుండుము మొ॥

62. సంస్కృతమున యకార మాదియందుఁగలపదములు కలవు : ఉ॥ యముడు - యోగ్యుఁడు - యూథము మొ॥

63 సంస్కృతమునను వోధృ - వోధవ్య యను పద ములు మాత్రము కలవు.

ఓఢ్ = తేరుగడపువాఁడు

వ్యూహము – వ్యుత్పత్త్యర్థికము – ఓఢ్యము. మొదలైన సంయుక్తాక్షరాదులు సంస్కృతమునఁ గలవు.

64. ఆగమము – అక్షరము ప్రక్కన మఱొక యక్షరము మిఁతునివలె వచ్చుట

65 ఆదేశము-అక్షరముం బ్రోఁగొట్టి ఆ చోటను మఱొక యక్షరము శత్రువువలె వచ్చి యాక్రమించుట.

66. నిత్యము– చెప్పిన కార్యము తప్పక రావలయుననుట.

67. వైకల్పికము–చెప్పినకార్యము రావచ్చు, రాకపోవచ్చు ననుట.

68. నిషేధము – రాకూడదనుట.

69. విభాష – వైకల్పిక నిషేధములు కలది.

70. బహుళము – కొన్నిపదముల కొకరీతి – కొన్నింటికి మఱొకరీతి, దానియిష్టము ఇందు నిత్యవైకల్పిక విభాష లుండును. చెప్పని మఱొక రూపము నుండు ననుట

71. ధాతువు : ప్రత్యయములు చేరని క్రియ.

వండు – కొట్టు – ఆట్టు మొ॥

72 ప్రాతిపదికము – అర్థము కలిగి, ప్రత్యయము చివర నుండక, ధాతువు గాని ప్రత్యయముగాని కానిది.

రామ – ధన – పుస్తక మొ॥

(వి) డు ము వు లు మొదలైన ప్రత్యయములు చేరనినామము ప్రాతిపదికము.

అభ్యాసము

1. పొల్లుహల్లంటే? 2 వర్ణము—వర్ణకము. వీని భేదమేమి? 3 కళ—ద్రుతప్రకృతికము— వీనికి రెండు దాహరణము లిండు 4 ప్రాతిపదిక మనగానేది? 5 దంత్యములు—తాలవ్యములు ఈ పేర్లెట్లు వచ్చెను? ఆయక్షరము లేవి? 6 పదాది నుండని యక్షరములేవి? 7 సంశ్లిష్ట ద్విత్వాక్షరముల లక్షణమేమి? 8 చజలు దంత్యతాలవ్య భేదముల నేయచ్చులం గూడి నపుడు పాఠము

---

2 పారము

దృష్టాంతములు

1 ఆంధ్రమందలి పదములు కళలు - ద్రుతప్రకృతికములు - అని రెండు విధములు

ద్రుతప్రకృతికమే ద్రుతాంతము ఈ భేదమెఱుఁగనివ్రాత నిర్దుష్టముకాదు గాన నింతగాఁ జెప్పవలసి వచ్చుచున్నది

2 ద్రుత మంతమందుండునది ద్రుతాంతము ద్రుత మంతమందు లేనిది కళ

ద్రుతమనగా నకారముగదా!

3 డుము వు లు—ప్రథమ

నిన్ నున్ లన్—ద్వితీయ

చేత చేన్ తోడన్ తోన్—తృతీయ

కొఱకిన్ కై చతుర్థి

వానన్ - కంటెనే - పట్టి—పంచమి

కిన్ - కున్ - యొక్క - లోన్ - లోపలన్ — షష్ఠి
అందున్ - నన్ — సప్తమి

ఈ ప్రత్యయములు విశేష్య-విశేషణ-సర్వనామములకుఁ జేరుచుగాన ఈ మూఁడు రకముల భాషాభాగములలోని కళల ప్రత్యాంతముల సుఁ భముగాఁ దెలిసికొనవచ్చును.

4 సర్వనామములలో 'నేను' 'తాను' అను ప్రథమా విభక్తులను ప్రత్యాంతములే · నేను-నే్-తాను-తా్.

5 అవ్యయములలో అంతాదులు ప్రత్యాంతములు.

అంత్ - అంతట్ - అయ్యో్ - అవల్-అవ్వల్ - ఆవల్-ఇఁక్, - ఇంక్ - ఎట్టకేలకు-ఎట్టకేనిన్-ఎడన్-ఎడల్ - ఎల్లన్ - కడున్ - కనుక్ - కానన్ - కావునన్-కాఁబోలున్-కూడన్ - క్రమ్మఱ్ - క్రిందన్- క్రుక్కునన్-చాలన్ , చో్-తక్కు-తప్పక్-తరువాత్ -తర్వాత్-దనుక్-దాఁక్-పరిదిన్-పయిన్-పిదప్-పిమ్మట్-పైన్-పోలెన్-బలెన్-మఱియున్-మాడ్కిన్ - మిగుల్-మీఁదన్-యున్-రీతిన్-వఱకున్-వలెన్ మొదలైనవి అంతాదులు.

ఇవి ప్రతిపదోక్తావ్యయములు

6 అవ్యయములలో 'ఉన్' అను సముచ్చయము ప్రత్యాంతము ఇది ఉకారాంతముపై 'ఉన్' గాఁ జేరును తక్కిన అజంతములమీఁద 'యున్' గా మారును

ఉకారాంతము, రాముఁడు + ఉన్ = రాముఁడున్, కృష్ణుఁడున్ మొ॥ తక్కిన అజంతములు బల్ల-యున్ - బల్లయున్, హరియున్, శ్రీయున్,గారెయున్, ఎంతయున్, వెండియున్, తద్దయున్-

7. అసమాపక క్రియలలో చున్నంత, డున్నంత, అన్నంత, ఇనన్నంతములు దృష్టాంతములు.

చున్నంతములు-వ్రాయుచున్, వండుచున్, చదువుచున్.

డున్నంతములు-వ్రాయుడున్, వండుడున్, చదువుడున్.

అన్నంతములు-వ్రాయన్, వ్రాయఁగన్, వ్రాయఁగాన్.

ఇనన్నంతములు-వ్రాసినన్, చదివినన్, కొట్టినన్ మొ॥

8. అగు ధాతువునకు అన్నంతరూపము 'కాన్' అగును ఇది 'కన్' అని హ్రస్వముగాను మాఱును. ఇది సమాపక క్రియకే విశేషణమగును. ఇది కొన్ని అర్థ విశేషములందు కొన్ని పక్షములకుఁ జేరు చుండును.

I అన్నంతములపైఁజేరి అసమాపకక్రియయే అగును.

కొట్టన్ - కాన్, కొట్టఁగాన్ - లేక కొట్టఁగన్.

నేను కొట్టఁగా వాఁడు చూచెనా ?

వేళకాఁగా పంతులు వచ్చును.

నేను ధనము సంపాదింపఁగా యత్నించుచుంటిని

II విశేషణాదులపైఁ జేరి క్రియావిశేషణ మగును.

అందముగా నుండెను. బాగుగాఁజదువుము. మొ॥

III 'అని' అను నర్థమునందును ప్రయోగింపఁబడును.

సీతను లక్ష్మీఁగాఁ దలంచితిని. మొ॥

ఈ మూఁడు రకములు క్రియావిశేషణములే.

మఱియు దృష్టాంతములు.

9. 'ను' గాని 'ని' గాని చివరఁగల సమాపక క్రియలు దృష్టాంతములు.

చదువును - చదివితిని వచ్చెదను - రాను వండితిని మొ॥

10 తక్ – కాతక్ – కావుతక్ – చివరఁగల ఆశీరాద్యర్థకము ద్రుతాంతము రక్షించుతన్, వండుఁగాతక్, ప్రోచుఁగావుతక్ మొ॥ తక్ – అను ప్రత్యయము ధాతువుపైఁ జేసును. కావుతక్ – కాతక్ అను ప్రత్యయములు తద్ధర్మక్రియపైఁ జేసును.

11. నకారము॰ఇ ఈ ఐ అంతములమీఁద 'ని' గాను; తక్కిన అజంతములమీఁద 'ను' గాను ఉండిన నుండవచ్చును.

చూచితిక్ – చూచితిని. స్త్రీక్ – స్త్రీని.

కైక్ – కైని = చేతిని అర్థము

బల్లక్ – బల్లను. వండున్ – వండును. మొ॥

12. ద్రుతప్రకృతిక శబ్దములను ద్రుతముంచిగాని, తీసివేసిగాని వ్రాయవచ్చును. ద్రుతమును దీసివేసి వ్రాసినను అది కళమాత్రము గాదు – ద్రుతప్రకృతికమే.

I వాక్యాంతమందలి ద్రుతప్రకృతికమును వ్రాయుచో ద్రుతము దీసివేసియు వ్రాయవచ్చు.

నీవు చదువందగు. నీవు చదువనందగును.

II వాక్యము నడుమ సరళశిరములు పరమైనపుడు ద్రుతముందొలగించియు వ్రాయవచ్చును.

తక్కినస్థలముల ద్రుతము లోపింపక ఏదోవిధముగా వేసాలు వేసికొని ఉండునని గ్రహింపుడు.

పర్యవసానము ద్రుతప్రకృతికముల మూఁడు విధముల వ్రాయవచ్చును

వాఁడు వచ్చుక్ }
వాఁడు వచ్చు } 12 సూత్రప్రకారము.

వాఁడు వచ్చును 11 సూత్రప్రకారము.
చూచితి చూచితిన్. చూచితిని మొ॥

అభ్యాసము

1. ద్రుతాంతము లనగా నర్థమేమి? 2. విభక్తులలో ద్రుతాంత ప్రత్యయము లెవ్వి? 3. అవ్యయములలో ద్రుతాంతములేవి? 4. అనుమాపక క్రియలలో చేనికి నకార మంతమున నుండును? 5. ఱకారము ఎప్పుడు "ని" గాను "ను" గాను మాఱును? ఉదాహారణ సహితముగా వ్రాయుఁడు. 6 ద్రుతప్రకృతికముల నెన్ని విధముల వ్రాయవచ్చును? ఒక కొమ్మము దీసి కొని వ్రాయుఁడు.

---

3 పారము

కళలు

1. ద్రుతము లేని పదములు కళలు ఉ రాముఁడు చదివె చదివె అనునది ద్రుతము చివరి లేని పదముగదా కనుక నిది కళ అని యెంచరాదు. మొదట దానికి ద్రుతమున్నది. ఉండి 2 పారము 12 సూత్రముచే లోపించెను. కళలో అసలు ద్రుతము ఉండనే ఉండదు

2 ప్రథమా విభక్తికళ కై, పట్టి, యొక్క ప్రత్యయములు కళలు

1 తత్సమపదములకు "ఁడు, ము, వు, లు" చేరునుగాన అవి చేరిన పదములు కళలు.

రాముఁడ్డు – ధనమ్ము – వస్తువ్వు – కృష్ణుల్లు మొ॥

ii సంబోధనమున ప్రథమ యగును.

ఒరామా – ఓకృష్ణ – ఓరి బావా – ఓసి పిల్లా మొ॥

"ఓ-ఓయి-ఓరి-ఓసి ఇవి వికల్పముగా నామాదిం జేరును.
రామా - రామ ఓరామా - మొ॥
ఈ సంబోధనములు ప్రథమలుగాన కళలే సుమీ

iii స్త్రీలింగములకు గొన్ని ఋకారాంతరములకు ప్రథమా విభక్తిచేరి లోపించును. లోపించినను ప్రథమా ప్రత్యయము చేరినది గాన ప్రథమా విభక్తి అయినది. ప్రథమావిభక్తి అయినది గాన కళ అయ్యెను.

లక్ష్మీ - సీత - పిత - ధాత మొ॥

iv ఏ ప్రత్యయము చేరి యుండని అచ్చు తెలుగు పదము ప్రథమావిభక్తి ప్రథమావిభక్తిగాన కళ యగును

గోడ - కుక్క - కాకి - బల్ల - బడి. మొ॥

సాధారణముగా అచ్చు తెలుగు పదములకు 'డు ము వులు' చేరవు. ద్వితీయాది ప్రత్యయములు చేరినచో ఆ ప్రత్యయము బట్టి కళాద్రుతప్రకృతికముల నెఱుంగుఁడు. ఏ ప్రత్యయము లేనిచో అది ప్రథమ అనుకొని కళగా భావింపుఁడు.

v సర్వనామము లగు 'ఆది - అవి - ఇది - ఇవి - ఏది - ఏవి - అన్ని - ఇన్ని - ఎన్ని - వాఁడు - వారు - నీవు - మీరు - వీఁడు - వీరు - ఆమె - ఆపె - ఈమె - ఈపె - ఎవతె - ఎవఁడు - ఎవరు - మొదలైనవియు 'ఒకటి - రెండు - మూఁడు - నాలుగు' - మొదలైన సంఖ్యావాచకములను ప్రథమావిభక్తులు ప్రథమలు గాన కళలు.

ప్రథమా - కై - పట్టి - యొక్క ప్రత్యయములు కళలని సారాంశము.

3. అవ్యయములలో అక్కఱాదులు కళలు.

అక్కట-అకట అక్కటా-అకటా- కట్టా-కటా - కటకటా అయ్యో-అహో-ఆహా-హా-ఔరా-అవురా-అవుర-ఔర-బళీ - భళీ-బలే-అటులు-అట్లు-ఇటులు-ఇట్లు-ఎటులు-ఎట్లు - అఁట-అంట-అఁటె-అట్టె-ఏల-ఏలా - ఇంచుక-కొంచెము మిక్కిలి రవ్వంత - ఉరక-ఊరక - మిన్నక-ఇదిగో ఏని - (వచ్చెనేని) కాఁబట్టి. అనయము = (ఎల్లప్పుడు)

అప్పుడు - ఇప్పుడు-ఎప్పుడు - అపుడు - ఇపుడు-ఎపుడు - మఱి-వెండి (మఱిమాటాడకు) వెండి=పిమ్మట వేయిట్లైనను నేఁ గొనంగ వెండి యనుభవింతువు మఱియు వెండియు అని, "యు" తోఁగల్పియే యెక్కువగావాడుదురు.

కాని-కాక : (నీవు చెప్పుటయేకాని వాడు వినుటలేదు)

నీకు సంతానము గలుగుఁగాక (ఇక్కడ కాక అను నది ఆశీర్వాదము)

నీవు నలునకు దేవివైనఁ గాక నీ సౌందర్యము సఫలము కాదు. (ఇక్కడ కాక అనఁగా 'తక్క' నని అర్థము)

కద - కదా - కాదా - కాదే - ఏల - ఏలా - ఓ ఓయి - ఓరి - ఓసి.

అ -ఆ- ఎ- ఏ- ఒ- ఓ- ఒకొ- ఒకో- ఒక్కొ-- ఒక్కో. (నీవ యంటివి. నీవాయడిగినది. వశమా వశమె వశమే పొగడ)

ఎవఁడొ ఎవఁడో చూచెనొకొ వినెనొ కో వినెనొక్కొ రాముఁడొక్కో.

ఈ సూత్రముక్రింద నిచ్చిన వన్నియు ప్రతిపదోక్తా వ్యయములు.

శబ్దము పుట్టుకలోనే అవ్యయములుగా నున్నవానిని ప్రతి

పదోక్తావ్యయము లందురు. వ్యాకరణ సూత్రములవలన అవ్యయములైనవానిని లాక్షణికావ్యయము లందురు.

అసమాపక క్రియలన్నియు లాక్షణికములు

4 ఇగంత - అకాంత - అసమాపకక్రియలు కళలు.

అని - విని - చదివి, అనక - వినక - చూడక మొ॥

5. 'ను' గాని 'ని' గాని చివరలేని సమాపకక్రియలు కళలు.

అనగా, ఉత్తమపురుష క్రియలును, భూతార్థక - తద్ధర్మార్థ్యార్థక-ములలో ప్రథమపురుష ఏకవచనములును, గాక తక్కిన క్రియలన్నియుఁ గళలు.

వండుచున్నాఁడు-వండఁడు-వండదు-వండిరి మొ॥

'కాక' చేరిన ఆశీరాద్యర్థకము కళ.

వచ్చునుగాక-చదువునుగాక-రక్షించుంగాక మొ॥

'కాక' తొలఁగించినచో మిగులునది ప్రకృతకృతికము.

వచ్చును-చదువును రక్షించున్ మొ॥

7. ధాతుజ విశేషణములు కళలు

i వండుచున్న (యతడు) వర్తమానార్థక విశేషణము.

ii వండిన (యతఁడు) భూతార్థక విశేషణము.

iii వండఁగల (యతఁడు) భవిష్యదర్థక విశేషణము.

iv వండు (నతడుఁ)
వండెడు (నతఁడు)
వండెడి (యతఁడు)
} నకారము ఆగమముగా వచ్చును. } తద్ధర్మార్థ్యార్థక విశేషణము

v వండని (యతఁడు) వ్యతిరేకార్థక విశేషణము.

ఈ 5 ధాతుజవిశేషణము లెల్లప్పుడు విశేష్యవిశేషణ సర్వనామములఁ బాయక పూర్వమందే యుండును. పరమం

దుండవు. ఇవి యెప్పుడు నామమును గోరుచుండును గాన వీనిని 'నామాకాంక్షకములు' అనియు నందురు.

ఇవి నామముతోఁ గూడి యుండుటచే విశేషణ పూర్వ పదకర్మధారయ సమాసము లగును.

8. కళలు ద్రుత ప్రకృతికములుకావు. ద్రుత ప్రకృతిక ములు కళలు గావు.

చూడక-ఇది కళ దీనికి నకారము చేర్చి 'చూడకన్' అయినదిగదా, ద్రుతమున్నదిగదా, అని ద్రుత ప్రకృతికమని యెంచరాదు. చూడకన్ అని వ్రాయరాదు కళ ద్రుత ప్రకృతికము కాదు. నకారమును నీయిష్టము వచ్చినట్లు చేర్చ వచ్చునా? తీసివేయ వచ్చునా?

నాతోడ - నకారము లేదు గాన దీనిని కళ అని యెంచ రాదు చేను - వ్రాను - పని - గని - కన్ను - మిన్ను మొదలైనవి, ప్రశ్నావిభక్తులు. కళలు. 'ను-ని' అంతమం దున్నదని ద్రుతప్రకృతికమని భావింపరాదు.

అభ్యాసము

1. కళలనగా నర్థమేమి? 2. విభక్తులలో నేవి కళలు? 3. అసమాపక క్రియలలో నేవి కళలు. 4. అవ్యయములలో నేవి కళలు? 5. ధాతుజ శేషణము లెన్ని? అవి యేవి? 6. ఒక పద్యము వ్రాసి అందలి కళా ద్రుతప్రకృతికముల విభజింపుఁడు. 7. ఇందలి కళా ద్రుతప్రకృతికముల వివరింపుఁడు. [j బాలురు శ్రద్ధగా చదివినచో చదువు వచ్చును. jj అశ్రద్ధ వలన నన్ని పనులను చెడిపోవును.]

4 పా ర ము

కళాస్వరసంధి

కళల యచ్చున కచ్చు పరమైన నెట్లు?

1. తెలుఁగు అజంతభాష.

తెలుఁగు పదముల కంతమున అచ్చుండును కనుక అజంతభాష. అచ్ + అంతము = అజంతము

వచ్చున్ – ఇది తెలుఁగు పదమేకదా. మఱి ఇది నకారాంతము కాన హలంతము కాలేదా? అని అనవచ్చేమో వినుఁడు 'వచ్చును' అను రూపమందలి ఉపకారము లోపింపఁగా 'వచ్చున్' అను రూప మేర్పడెను. కనుక నిదియు అజంతమే

2 పొల్లు హల్లునకు పరమై అచ్చు విడిగా నుండును. పొల్లు హల్లులో కలిసి పోవును.

న్ + అ=న; న్ + ఉ=ను; న్ + ఐ=నై మొ॥

3 వాక్యము నడుమ అచ్చులు కన్పింపరాదు

రాముఁడు అక్కడ ఉండెను.

ఇట్లు వాక్యము నడుమ అచ్చులు కన్పింపరాదు.

మఱి మీరు వ్రాయుచుంటిరే అందుగా? మీకు నిస్సందేహముగా విస్పష్టముగాఁ దెలియుట కట్లు వ్రాయుచుంటిని జుఁడీ!

4. సంధి యగు నన్నపుడు అచ్చు పరమైయుండ పూర్వస్వరము లోపించును అని గ్రహింపుఁడు.

సంధియగు, సంధివచ్చు, ఇట్లు వ్రాసినప్పుడు పూర్వ మందున్న అచ్చులోపించునని బాగుగా జ్ఞప్తి ఉంచుకొనుఁడు. పూర్వస్వరము లోపించుట తోడనే పొల్లవాల్లు మిగులును పొల్లువాల్లునకు పరమై అచ్చుండును గాన 2 వ సూత్ర ప్రకారము కలియును.

ఉకార సంధి

5. 'అచ్చు పరమైన' అనినప్పు డెల్ల ఈ సంధిలో, ఋ ౠ ఌ ౡ గాక తక్కిన అచ్చులు పరమైనచో అని గ్రహింపుఁడు

6. ఉకారమునకు అచ్చుపరమైన సంధి యగును.

రాముఁడు + అనెను.

రాముఁడ్ + అనెను. (డ్ + ఉ=డు కాన 'ఉ' లోపింప 'డ్' మిగిలె) చూడు 4 సూత్రము.

రాముఁ డనెను (2 సూ ప్రకారము)

మొదటి పదముయొక్క అంత్యాక్షరముంబట్టి ఉకార సంధి అని పేరిడితిమి పరస్వరముం బట్టి గాక పూర్వస్వర ముంబట్టియే పేరు పెట్టుఁడు.

పాలు + ఇచ్చెను = పాలిచ్చెను

ధనము + ఓడెను = ధనమోడెను – మొ.

యాకారాగమము

7. a సంధి లేనిచో b ఉకారాంతముగాని c కళాపద ముల అచ్చునకు d అచ్చు పరమైన నడుమ యకారమాగ మంబగును.

(యకారము వ్రాయవలసినది యీసూత్రమువలననే. ఇంకే సూత్రము లేదు. కనుక లక్షణముల బాగుగా నెఱుంగుఁడు)

a సంధిచేనివో-సంధికావనిగాని లేపనిగాని అన్నప్పుడును.

b ఉకారాంతముగాని - మొదటి పదము ఉకారాంతము కానిదైనప్పుడును,

c కళాపదముల అచ్చునకు - మొదటి పదము కళయై యున్నప్పుడును,

d అచ్చుపరమైన-అట్టి పదమునకు అచ్చు పరమైనప్పుడును.

• ఆ రెండు పదముల నడుమ 'య్' అగమం బగును.

ఈ 4 విషయము లున్నప్పుడే యకారాగమ మగునది. ఇందులో నేది తక్కు-నైనను యకారమురాదు.

రాముఁడు+అతఁడు (రాముఁడు కళయైనను ఉకారాంతముగాన యకారము రాదు. 'రాముఁడు యతఁడు' అనరాదు అదియుంగాక 6 సూత్రమునకే సంధియగును. సంధి లేనిచోకదా యకారాగమము)

వనమున - ఉండెను. వనమున - ఇది కళగాదు. ప్రుత ప్రకృతికము. కనుక దీనికి యకారము ఆగమముగా రాదు. కళయైనంగదా వచ్చునది. గనుక 'వనమున యుండెను' అనరాదు.

చూచి+కొల్చెను పరమైనది 'కొ' అను హల్లుకాని అచ్చు కాదు గనుక యకారాగమము లేదు.

(2) అచ్చు పరమైనపుడు దీర్ఘాంతములకు సంధిలేదు. ఆ ఈ ఊ ఏ ఐ ఓ ఔ ఇవి దీర్ఘములుగదా! ఇవి అంతమున గల పదములు దీర్ఘాంతములు వానికి అచ్చు పరమైనను సంధి లేదు. సంధి లేదుగాన 7 వ సూత్ర ప్రకారము యకారాగమము. : ఆ — రావా + ఇప్పుడు.

రావా య్ ఇప్పుడు. (సంధిలేదు గాన 7 వ సూత్రము పట్టును) రావా-యిప్పుడు (2 సూత్రము వలన కలియును)
ఈ—స్త్రీ + ఉన్నది. : స్త్రీ-య్-ఉన్నది = స్త్రీయున్నది.

ఊ—ఎట్టూ + ఈతఁడు = ఎట్టూయీతఁడు.

ఏ—ఎవఁడే + అన్నది = ఎవఁడేయన్నది

ఐ—నీకై + ఇచ్చితి = నీకై యిచ్చితి.

ఓ—అదిగో + అవు = అదిగో యావు

ఔ—గ్లౌ + ఉదయించె = గ్లౌ యుదయించె = చంద్రుఁడుదయించె.

(9) ఎకార ఒకారాంతములకును సంధిలేదు.

గేదె+ఏది గేదె-య్-ఏది = గేదెయేది

ఎవ్వఁడో-అడిగె-ఎవ్వఁడో యడిగె మొ.

(10) ఇగంతాసమాపకములకును సంధిలేదు

అచ్చు పరమైనను ఇగంతములకు పూర్వ స్వరము లోపింపదనుట.

చూచి+అడిగితి చూచి-య్-అడిగితి = చూచియడిగితి

వచ్చి+ఇచ్చెను, వచ్చియిచ్చెను, అనియడిగెను మొ

వచ్చిచ్చెను-చూచడిగితి. మొదలైన రూపములు తప్పులు

11. సంబోధనాంతములకును సంధిలేదు.

ఓ వృక్షమ+ఇదె దండము. ఓ వృక్షమ యిదె దండము.

ఓ శౌరి+ఏలుము-నను ఓశౌరియేలుము నను. మొ.

(12). ఏ వాక్యములకును సంధిలేదు.

అ - ఎ - ఏ - ఇవి ఏవార్థకములు నిశ్చయము అను నర్థముం దెల్పును.

రాముఁడు+అ=రాముఁడ+అనెను. రాముఁడ యనెను.

రాముఁడె+అడిగె, రాముఁడె - య్ - అడిగె= రాముఁడె యడిగె.

నీవే - అఱచితివి - నీవే యఱచితివి మొ॥

13. స్త్రీవాచకములకును సంధిలేదు.

స్త్రీలను వచించు పదములు స్త్రీవాచకములు సావిత్రి + అనెను = సావిత్రి యనెను. అమ్మ + ఇచ్చెను=అమ్మ యిచ్చెను. వదిన + అడిగెను = వదిన యడిగెను.

కోడలు - కూతురు మున్నగునవి స్త్రీ వాచకములై నను ఉకారాంతములు గాన 6వ సూత్ర ప్రకారము సంధియగును. 'కోడలు యనెను' అనరాదు. కోడలనెను అనవలయును.

అకార సంధి

14. అకారమున కచ్చుపరమైన సంధి బహుళముగా నగును

బహుళ మనుటచే నిత్య వైకల్పిక విభాష లుండును. అనఁగా కొన్ని అకారాంత పదములకు తప్పక సంధివచ్చును. కొన్ని పదములకు వికల్పముగాను, కొన్నిటికి విభాషను సంధి యగును. కొన్నిటికి సంధి రాఁగూడదు. ఇట్లు రకరకములుగా నుండును.

3 (i) నిత్యము —అయ్య అన్న అమ్మ మొదలగునవి పరమైన నామముల నిత్యసంధి,

రామ+అయ్య=రామయ్య, వెంకన్న, సుబ్బమ్మ మొ.

వైకల్పికము-అకారాంతాసమాపకములకు వైకల్పికసంధి
చూడక + ఉండెను=చూడక యుండెను - చూడకుండెను.
రెండు విధముల నుండవచ్చును)

iii సంధి రాదు వెల+అలు=వెలయాలు

ఇట్లు అకారసంధి వివిధములుగా నుండును

ఇకార సంధి

(5) మధ్యమపురుషక్రియల ఇకారమునకు సంధినిత్యము (నీవు) చూచితివి, (మీరు) చూచిరి.

ఈ రెండే ఇకారాంత మధ్యమ పురుషక్రియలు. మిగిలిన మధ్యమ పురుషక్రియలు ఉకారాంతములు కాన 6 వ సూత్రము పట్టును

చూచితివి+అనెను చూచితివ్+అనెను=చూచితి వనెను (సంధివచ్చుటంబూర్వ స్వరము లోపించెను 4 సూ చూడు)

చూచితిరి+అప్పుడు-చూచితిర్-అప్పుడు=చూచితిరప్పుడు

సంధియగు ననుటచే 7 వ సూత్రప్రకారము చూచితివి యనెను చూచితిరి యప్పుడు అనికాదు

భూతార్థక మధ్యమ పురుష క్రియల తుదినున్న "వి" వికల్పముగా లోపించును లోపించినను ఇకారాంతమై యుండును గాన సంధి నిత్యము.

నీవు చూచితివి. నీవు చూచితి, అనియు ననవచ్చును.

నీవు చూచితి+ఇపుడు—నీవు చూచి తిపుడు (సంధి వచ్చెను.

నేను చూచితి అనియు ద్రుతము లోపింపఁజేసి అన వచ్చును గాన అర్థమునుబట్టి ఏపురుషయోగ్రహింపవలయును.

16. కళలను ప్రథమోత్తమ పురుషముల ఇకారమునకు సంధివైకల్పికము.

ఇక్కడఁగూడ కళలన ఇకారాంత క్రియలనే తీసికొనవలయును ఉకారాంతములఁ దీసికొనరాదు ప్రుతాంతములఁ దీసికొనరాదు. వైకల్పిక మనుటచే సంధివచ్చి యొకరూపము. రాక ఒకరూపము. ఇట్లు రెండుండుననని భావము.

ప్రథమ: (వారు) వచ్చిరి + అపుడు

i వచ్చిరపుడు (సంధివచ్చినది గాన 4 సూ. చూడు.)

ii వచ్చిరియపుడు (సంధిరాలేదుగాన 7 సూ. చూడు)

ఉత్తమ: (మేము) వచ్చితిమి + ఇపుడు

i వచ్చితిమిపుడు (సంధియగును గాన 4వసూ. ప్రకారము)

ii వచ్చితిమి యిపుడు (సంధిరాదుగాన 7 సూ. ప్రకారము)

ఈ పాఠమున కళాపదములనే తీసికొనవలయును గాన వచ్చితిని - అపుడు. ఇట్టి రూపములఁ దీసికొనరాదు)

వచ్చితిని-ఇది ప్రుతప్రకృతికముగదా (ప్రుతప్రకృతికముల కచ్చుపరమైన నెట్లు వ్రాయవలయునో ముందు పాఠము చూడుము.)

17. ఏమ్యాదుల ఇకారమునకు సంధివైకల్పికము.

ఏమి+ఆదులు=ఏమ్యాదులు. ఆదులు=మొదలైనవి.

ఏమి ఏది-ఏవి-అది-అవి-ఇది-ఇవి-మఱి- వీనిని ఏమ్యాదులందురు. వైకల్పికముగాన సంధివచ్చును, రాదు. రెండు రూపము లుండుననని భావము.

	సంధి వచ్చినది	సంధి రాలేదు.
ఏమి, (ఏమ్)+అంటివి	ఏమంటివి	ఏమియంటివి

ఏది + ఇచ్చెను	ఏదిచ్చెను	ఏది యిచ్చెను
ఏవి + అడిగితివి	ఏవడిగితివి	ఏవి యడిగితివి
అది + ఎప్పుడు	అదెప్పుడు	అది యెప్పుడు
అవి + ఏవి	అవేవి	అవి యేవి
మఱి + ఎచ్చట	మఱెచ్చట	మఱి యెచ్చట

18 తక్కిన పదముల ఇకారమున కచ్చుపరమైన సంధి లేదు

సూత్రముల వలనఁ జెప్పబడినవిగాక తక్కిన ఇకారాంత పదములకు సంధిలేదని తెలిసికొని 7 వ సూత్రప్రకారము వ్రాయుఁడు.

కోఁతి+ఆడెను కోఁతి-య్-ఆడెను (7న సూత్ర ప్రకారము య్ ఆగమము) కోఁతి యాడెను బడి యున్నది. బావి యెక్కడ మొ॥

అజాద్యా గ్రేడితము

19. అచ్చు ఆదియందుగల ఆగ్రేడితము పరమగుచో సంధి బహుళము.

ఒకేపదమును రెండుసారు లందురు. రెండవసారియనిన దాని కిందు ఆగ్రేడితము అని సంజ్ఞ.

1 2

బొర-బొర (రెండవ 'బొర' కు ఆగ్రేడితమని పేరు) బొఁకార

ఆహా + ఆహా = ఆహాహా. ఎట్టు + ఎట్టు = ఎట్టెట్టూ.

ఓహో + ఓహో = ఓహోహో మొ॥

ఇందు నిత్యముగా సంధి వచ్చినది.

ఏమి + ఏమి—ఏమేమి
ఏమియేమి } వైకల్పికము (17 సూ.)

అని + అని — 'అనని' అనికాదు ఇక్కడ సంధి నిషేధము (10 సూ.)

ఇంచక + ఇంచుక — ఇంచుకించుక.

'ఇంచించుక' అని చెప్పని మాత్రాక రూపమునంగలదు.

అనఁగా 'క' లోపించెను

బహుళ మనుటచే నిన్నివిధములుగా నుండును.

అజాది యగు నాగమేడితము పరమైన ననుటచే హలాది పరమైన సంధి గాదుగదా! కనక—కడ + కడ కడ్కడ అని కాదు. సంధి లక్షణము పట్టదు

అజాది ప్రత్యయములు

20 అజాది ప్రత్యయము పరమైనఁ బూర్వమందేయచ్చు న్నను అది లోపించును.

అచ్చు ఆదియందుగల ప్రత్యయములు అజాదిప్రత్యయములు.

ఇ-ఇంచు-ఎడి-ఎఁడు మొదలైనవి అజాదిప్రత్యయములు.

వండు + ఇ = వండి

తిలక + ఇంచు = తిలకించు

చూచు + ఎడి = చూచెడి

మూర + ఎఁడు = మూరెఁడు

పుట్టి + ఎఁడు = పుట్టెఁడు

వీసె + ఎఁడు = వీసెఁడు మొ

21. ఎఁడు-కొలఁతను దెలుపు ప్రత్యయము. ఇది పరమగుచో పూర్వమందున్న 'లి' లోపించినపిదప సంధియగును.

పిడికిలి + ఎఁడు-పిడికి + ఎఁడు-పిడిక్ + ఎఁడు = పిడికెఁడు.

గుప్పిలి + ఎఁడు = గుప్పెఁడు

దోసిలి + ఎఁడు = దోసెఁడు

సందిలి + ఎఁడు = సందెఁడు.

బుట్ట + ఎఁడు = బుట్టెఁడు మొ॥ ఎఁడు పరమగుచో పూర్వ మందు "లి" ఉన్నచో లోపించును. లేకున్న లేదు.

22. అందు-అవ. ఈ రెండు నజాదిప్రత్యయములై ననుఁ 20 వ సూత్రమునకు కట్టుఁబడవు

రాముల - అందు - రాములందు రాములయందు మొ॥ హరి-అందు-హరియందు మొ॥ రాము-అందు - రాముఁన్ - అందు = రామునందు—ధనము - అందు - ధనమందు - ధనము నందు మొ॥ ఎనిమిది - అవ—ఎనిమిదవ - ఎనిమిది యవ మొదలైనవి.

అభ్యాసము

1. యుకారాగమమెప్పుడు? పోదాహారముగ వ్రాయుము. 2. ఏయంతములకు సంధిలేదు? 3. నిత్యసంధి కుదాహరణమిమ్ము. 4. వైకల్పిక సంధికి రెండుదాహరణములిండు. 5. అక్షేపిక మనఁగా నేమి? 6. (ఎ) చూచితి రపుడు (బి) ఆహా! (సి) మూఁడెఁడు (డి) పుస్తక మిచ్చితి (ఇ) మేనల్లుఁడు (ఎఫ్) ఏమంటిని ఇందలి సంధులం జూపి సూత్రముల వ్రాయుఁడు. 7. ఏపుమమున సంధి నిత్యము? ఏపుమమున వైకల్పికము? 8. సవరింపుఁడు (ఎ) సావిత్రనెమ (బి) నీవేంటిని (సి) పిడికెలెఁడు

---

5 పాఠము

మహాదాద్యర్థకములు

1. పదములలోఁ గొన్ని పురుషజాతిని, కొన్ని స్త్రీ జాతిని, కొన్ని తదితరములను దెల్పునవి కలవు స్త్రీ పురుషాదులఁ దెల్పునదే లింగము.

2. సంస్కృతభాషలో అర్థమునుబట్టి కాక శబ్దమునుబట్టి యే పుంలింగ, స్త్రీలింగ, నపుంసకలింగము లేర్పడియున్నవి.

వృక్షము- (చెట్టు అని అర్థము) సంస్కృతమున నిది పుంలింగము. : దార-(భార్య) ఇది పుంలింగము.

కళత్రము (భార్య) ఇది నపుంసకలింగము.

ఇట్లు సంస్కృతమున శబ్దమునకే లింగముండును. తెలుఁగున నట్లుకాదు.

3. తెలుఁగున నర్థముఁ బట్టి లింగ మేర్పడును. కనుకనే అర్థకమనుట.

4. పురుషులను, వాని విశేషణములను దెల్పు పదములు మహదర్థకములు.

మహత్ - అర్థకము - మహదర్థకము. పుంలింగము.

రాముఁడు చక్కనివాఁడు.

రాముఁడు—ఈపదము పురుషునిఁ దెల్పుచున్నది.

చక్కనివాఁడు.రాముఁడను పదమునకు విశేషణము. ఈ రెండుపదములు మహదర్థకములు అనఁగా పుంలింగములనుట

దుష్టుఁడగు రావణుఁడు మృతిఁజెందె

రావణునకు 'దుష్టుఁడు' అనుపదము విశేషణము. రెండును మహదర్థకములు. మహత్తును వచించునదిగాన మహద్వాచకము అనియు ననవచ్చును.

5. స్త్రీలను, వాని విశేషణములను, దెల్పు పదములు మహత్యర్థకములు.

మహతీ+అర్థకము = మహత్యర్థకము. స్త్రీ లింగము.

పతివ్రతయగు సీతకు నమస్కరింపుము.

సీత—ఇది స్త్రీని దెలుపు పదము

పతివ్రత—ఇది సీతకు విశేషణము ఈ రెండు మహత్యర్థకములు మహతీవాచకములు అనియు నవవచ్చును

6 తిర్యగ్జడములు, వాని విశేషణములను అమహదర్థకములు. : తిర్యక్కులు = అడ్డముగాఁబోవునవి. పశువులు, పక్షులు మొ॥ జడములు=ప్రాణము లేనివి కొండ-చెట్టు మొ॥

మహత్-మహతీ-కానిది అమహత్ అనఁగాపురుషులు స్త్రీలు గాని వానిం దెల్పునది అమహత్.

అమహదర్థకము లేక అమహద్వాచకము అని యనవచ్చును. . కొండ పెద్దదిగదా! . కొండ విశేష్యము

పెద్దది-ఈ పదము కొండకు విశేషణము ఈ రెండును అమహచ్ఛర్థకములు. నపుంసక లింగములు.

ఈ అర్థములను తెలిసికొన లాభ మేమియో కొలఁదిగా సూచించెదను.

విశేష్యమునకు సర్వనామముంగాని, విశేషణమును గాని క్రియను గాని చేర్చుట కీ మహదాద్యర్థకముల నెఱిఁగి యుండ వలయును.

ము, 'ఁడు' పుంలింగ మగు మహద్వాచకమునకుఁ జేరును.

పుంలింగ స్త్రీలింగ నపుంసక లింగము లను—పేరులు సంస్కృతపదములకు, మహత్-మహతీ-అమహత్ అను నామములు తెలుఁగు పదములకు ఉండినవి.

మహద్వాచకముగాని పుంలింగము 'వృక్ష' అను నామము దీనికి 'ము' జేరునా? 'ఁడు' చేరునా? అను సందేహము రాఁగా మహద్వాచకమైననే 'ఁడు' చేరు ననుటచే 'వృక్షఁడు'అనికాదు.

శంభు—వీఁడు పురుషుఁడు, మహాదర్థకము పుంలింగము గాన 'ఁడు' చేరి 'శంభుఁడు' అగును.

కృష్ణుఁడు—శూరుఁడు-సుందరుఁడు మొ॥

8. 'ము' అకారాంతము లగు అమహత్తులకు నపుంసకము లకు చేరును

'వన' ఇది అమహత్తు నపుంసకము. అకారాంతము కాన 'ము' చేరి 'వనము' అగును.

వృక్షము – పర్వతము – మొదలైనవి సంస్కృతమున పుంలింగములైనను తెలుఁగులో అమహత్తులు గాన 'ము' చేర్పఁబడును. ఇట్లు ప్రత్యయములను చేర్చుటకు మహాదా ద్యర్థక జ్ఞానము పలయును.

9. సర్వనామములలోను మహాదాదులు గలవు

వాఁడు వీఁడు-ఇతఁడు-ఈతఁడు-అతఁడు-ఆతఁడు-ఎవఁడు వాండ్రు-వీండ్రు-ఒకఁడు-ఇద్దరు. మొదలైనవి మహాదర్థకములు.

అది-ఆమె – ఆపె – ఇది–ఈమె–ఈపె ఎవతె–మొదలైనవి మహాత్యర్థకములు.

అది-అవి-ఇది-ఇవి-దానిని దానితో-ఒకటి-రెండు మొద లైనవి. అమహత్తులు

10. మహత్తులకు వచ్చు విశేషణములను సర్వ నామము లును క్రియలును మహత్తులుగానే ఉండవలయును.

రాముఁడు గుణవంతుఁడు–వాఁడు పరకాంతను చూడఁడు.

రాముఁడు— మహత్తు. దీనికి వచ్చిన 'గుణవంతుఁడు' అను విశేషణ పదము, వాఁడు అను సర్వనామ పదము, 'చూఁడడు' అను క్రియాపదము మహాద్వాచకములే.

"రాముఁడు గుణవంతురాలు, ఆమె పరకాంతను మూఁడదు" అందుమా?

11. మహత్యర్థకముల విశేషణ సర్వనామ క్రియలును మహత్యర్థములుగానే ఉండవలయును.

పూజ్యురాలగు లక్ష్మిని సేవింపుము ఆమె నీకు సంపదల నీయఁగలదు లక్ష్మి—విశేష్యము మహతీవాచకము. దానికి 'పూజ్యురాలు' అనునది విశేషణము 'ఆమె' అనునది సర్వనామము. 'ఈయఁగలదు' అనునది క్రియ. అన్నియు మహతీ వాచకములే.

12. అమహత్తులకు వచ్చు విశేషణ సర్వనామ క్రియలును అమహత్తులుగానే ఉండవలయును.

మా ఆవు మంచివాఁడు. ఆమె ఈనుచున్నది. వాని జున్నుఁ బాలను నేను త్రాగెదను. అని అందువా?

పిట్టలలో హంస అందమైనది. దాని యీఁకలు మెత్తగానున్నవి. ఇట్లు అర్థక ప్రయోజనము గలదు.

అభ్యాసము

1. సంస్కృతమున స్త్రీలింగ పుంలింగముల పదములు రెండు వ్రాయుఁడు? 2. మహదర్థకమున కొక యుదాహరణము మహత్యర్థకములకు రెండుదాహరణములు వ్రాయుఁడు. 3. ఇందలివేవి యే యర్థకములు? (ఏ) పుస్తకమును రాముఁడు చదువఁడు. (బి) పీఠ బుద్ధిమంతురాలు. 4. అమహత్పదమును కర్తను చేసియు, దాని కొక సర్వనామమును వేసియు రెంటికి రెండు వాక్యములు వ్రాయుఁడు. 5. సర్వనామములలోని అమహత్తుల వాలుగింటిని వ్రాయుఁడు.

6 పాఠము

ద్రుతప్రకృతికసంధి

1. అచ్చు పరమగు నపుడు తదమందలి ను్-మొఅకు్-కు్-అందు్-చు్' అను ప్రత్యయముల' ఉ్' వికల్ప ముగా లోపించును.

ధనమును్-అడిగె-ధనము ను నడిగె (ఉ్ లోపింపలేదు)'
ధనము్-అడిగె-ధనము నడిగె (ఉ్ లోపించెను)

నాకొఅకు్-ఇచ్చె } నాకొఅకు నిచ్చె (ఉ్ లోపింపలేదు)
} నాకొఅకిచ్చె (ఉ్ లోపించెను)

మీకు్-ఇచ్చితి } మీకు నిచ్చితి
} మీకిచ్చితి

నాయందు్-ఉండెడి } నా యందు నుండెడి
} నా యందుండెడి

ప్రాయుము్-ఉంటిని } ప్రాయుము నుంటిని
} ప్రాయుముంటిని మొ

2. అచ్చు పరమగునపుడు ని్-కి్' ప్రత్యయము లందలి 'ఇ్' వైకల్పికముగా లోపించును.

వానిని్-అడిగె } వానిని నడిగె (ఇ్లోపము లేదు)
} వాని నడిగె (ఇ్ లోపము)

వానికి్-ఇచ్చె } వానికి నిచ్చె (ఇ్ లోపము లేదు)
} వాని కిచ్చె (ఇ్ లోపము)

3. అచ్చు పరమగునపుడు ఇఁక్-ఇఁగ్-ఎట్ట కేలకు్-ఎట్టకేని్' అను పదముల ద్రుతము, తత్పూర్వ స్వరము వికల్పముగా లోపించును.

ఇక్క+ఏమి } ఇంక నేమి
ఇంకేమి

ఇంక నను నదియే ఇంక నగును. ఇంక నేమి, ఇంకేమి.

ఇంగ్ + ఏమి } ఇంగ నేమి
ఇంగేమి

ఎట్టకేలక్కు+ఒప్పించితి } ఎట్టకేలకు నొప్పించితి
ఎట్టకేల నొప్పించితి

ఎట్టకేన్+ఇచ్చెను } ఎట్టకేని నిచ్చెను
ఎట్టకే నిచ్చెను

'ఎట్టకేలకు' ఎట్టకేని – వీనికి 'అతి కష్టముమీఁద' నని యర్థము.

4. అజాదియగు నామ్రేడితము పరంబగు నపుడు పూర్వ పదమందలి విభక్తిలోపంబు బహుళంబుగా నగును.

ఇంట్—ఇంట్ · ఇంటి+అ+ఇంట్ (అ-అను సప్తమీవిభక్తి లోపము)

ఇంటింట్— (4. పా 20 సూత్రప్రకారము 'టి' లోని 'ఇ' లోపించెను) . ఇంటనింట్ అనియు అనవచ్చును-ప్రత్యయము లోపింపలేదు.)

ఊర్+ఊర } ఊరూర్ (అ అను ప్రత్యయలోపము
ఊర నూర్ (ప్రత్యయలోపము లేదు)

అప్పటికి+అప్పటికి } అప్పటప్పటికి (కి-షష్టిలోపము
అపటి కప్పటికి (లోపము లేదు)

అక్కడ్+అక్కడ్ } అక్కడక్కడ్
అక్కడ నక్కడ్

5 అచ్చుపరమైనచో 'ఎడుఁ, తఁ' ప్రత్యయముల ద్రుతమునకు మకారాదేశం బగును.

పోయెడుఁ + అనియె

పోయెడు + మ్ + అనియె (నకారమును నెట్టి మకారము వచ్చెను) పోయెడు మనియె

కావుతఁ - అనియె. కావుత మనియె మొ॥

6. అనుక్తంబులగు ద్రుతప్రకృతికముల కచ్చు పరమైన ద్రుతము లోపింపదు.

అనుక్తము లనఁగా చెప్పబడనివి. అనఁగా 1, 2, 3, 4, 5 సూత్రాలలోఁ జెప్పఁబడినవి గాక మిగిలిన ద్రుతప్రకృతికముల కచ్చుపరమైన ద్రుతము లోపింపదు ఒకవేళ నదివరకు లోపించి యున్నను రావలసినదే ఇది అన్ని ద్రుత ప్రకృతికములకు వచ్చు సామాన్య సూత్రము.

నాతో - అనెను.

నాతో - తఁ - అనెను = నాతో ననెను. (4పా. 2సూ.)

అందువలనఁ - ఇచ్చితి - అందువలన నిచ్చితి. మొ॥

నాతో యుండెను. అనవచ్చునా?

అంత టతఁడు - కనుకప్పుడు అనవచ్చునా?

అంతట యతఁడు-అనరాదు ఏల? మీరు విచారింపుఁడు.

7. ద్రుతప్రకృతికమునకు పరమైన పరుషములకు సరళము లాదేశమగును.

8. ఆదేశ సరళములకు ముందున్న ద్రుతములకు 1 ఖండ బిందు 2 పూర్ణబిందు 2 స్వాత్వ 4 సంశ్లేషములువిభాషనగును.

పుస్తకముఁ - కొంటిని

పుస్తకమ్ గొంటిని (క కారమునకు గ కారాదేశము)

1. పుస్తకముఁ గొంటిని (ద్రుతము అరసున్న ఐనది)

2. పుస్తకముం గొంటిని. (ద్రుతము నిండుసున్న ఐనది)

3. పుస్తకమును గొంటిని. (ద్రుతమునకు స్వతంత్రరూపము)

4. పుస్తకము గొంటిని (ద్రుతము సంశ్లేషము చెందినది)

ఈ 4 రూపములు గాక 'పుస్తకమ్ గొంటిని'.

అనియు వ్రాయవచ్చును.

ను - ని ఇవి ద్రుతమునకు స్వతంత్రరూపములు

ద్రుతముమీఁది హల్లుతోఁ గూడియుండుటయే సంశ్లేషము. [గొ] పుస్తకమ్ గొంటిని-ఇట్టిరూపమునకు సంశ్లేష లక్షణము పట్టినను ఆకారమున భిన్నత్వము కన్పించుచుండుటచే వెఱుగాఁ జెప్పితిని పెద్దలు మన్నింపుడు.

పుస్తకమ్ + చించితి - పుస్తకమ్ జించితి - పుస్తకముంగించితి-పుస్తకమును జించితి పుస్తకము న్జించితి పుస్తకమ్ జించితి. ఎట్లయినను వ్రాయవచ్చును. ఇట్లే తక్కిన వాని నెఱుంగుఁడు.

పరుషము ద్రుతము, రెండును మాఱవలయునుజుమీ. చివరకు పరుషమైన మాఱి తీరవలయును.

9. సిద్ధసరళము పరమైన ద్రుతమునకు i పూర్ణబిందు ii స్వతంత్ర iii సంశ్లేష iv లోపములు విభాషనగును. సిద్ధసరళ మనఁగా శబ్దము పుట్టుకలోనే సరళముగా ఉన్నది. అదేశసరళ మనఁగా మొదట పరుషముగానుండి తర్వాత సరళ మైనది.

వీచెఁ-గాలి : i వీచెం గాలి (పూర్ణబిందువు) ii వీచెను గాలి (స్వత్వము)
iii వీచెన్గాలి (సంశ్లేషము) iv వీచెగాలి (లోపము) వీచెఁ గాలి అనియు ననవచ్చును

వచ్చెఁ జాబు i వచ్చెంజాబు ii వచ్చెనుజాబు iii వచ్చెన్జాబు iv వచ్చెజాబు v వచ్చెఁజాబు

ఈ 5 విధముల వ్రాయవచ్చును.

10. స్థిరములు పరమైనపుడు ద్రుతమునకు i స్వత్వ ii సంశ్లేష iii లోపములు విభాష నగును.

వచ్చెఁ ఖరము i వచ్చెను ఖరము (స్వత్వము) ii వచ్చెఖ్ఖరము (సంశ్లేషము) iii వచ్చె ఖరము (లోపము) iv వచ్చెఁ ఖరము ఈ నాలుగు విధముల వ్రాయవచ్చును

11. దీర్ఘముమీఁది ద్రుతము నిండుసున్న కాదు.

నాతోన్+పలికె : నాతోంబలికె అనరాదు.

నాతోఁబలికె. నాతోనుబలికె. నాతోన్బలికె అనవచ్చు.

12. తాను నేను పదముల ద్రుతమునకు సంశ్లేషము లేదు.

తాన్బలికె నేన్జెప్పితి అనరాదు.

తాంబలికె, నేంజెప్పితి అనరాదు (11 సూత్రమున) ఇఁక మిగిలిన రూపములుండును. తాఁబలికె, తానుబలికె, నేఁబలికితి, నేను బలికితి మొ॥

అభ్యాసము

1. ఏ విభక్తి ప్రత్యయముల ద్రుతము అచ్చు పరమైన లోపించును? 2. ద్రుతమచ్చుపరమైన లోపించునా? లోపింపదా? 3. అచ్చుపరమైన ఏ ప్రత్యయముల ద్రుతము మకార మగును? 4. ద్రుతము పదములు పరమైన కొన్నివిధముల మాఱును? 5. సరళములు స్థిరములు పరమైన

ద్రుతమునకు వచ్చు మార్పు లేవి? 6. ఆదేశ సరళము, శిష్టసరళము, వీని లక్షణమేమి? 7. సరిపుడు, j వానిఁ జూచిఁ నాకు భయమగును. ii నాతోఁ నాతఁడు పల్కఁజాలఁడు. iii చదువఁగాఁ చదువఁగాఁ తెలియని విషయముఁగూడ తెలియును. iv చదువక నాకుఁ తెలియులేదన్నఁ నేనేమి చేయుదును. 8. సంధి కలుపుడు i నాతో అనెను. ii నీకుఁ చెప్పితిని. iii వానికి ఇచ్చితి iv పుస్తకమున్ తెచ్చితి.

---

7 పా ఠ ము

సమాసములు

1. వేరు వేఅర్థములు గల రెండుపదముల కొకే యర్థము వచ్చునట్లు చేర్చిన సమాసమగును.

సీత – ఈ పదమునకు ఒక అర్థము కలదు.

పతి – ఈపదమునకు నొక అర్థముకలదు. ఇట్లు వేర్వే అర్థములుగల యీరెండు పదములను చేర్చిన "సీతాపతి" అని యగును. సీతయొక్క పతి రాముఁడు వేర్వేఅర్థములు గల్గిన యీ రెండు సమసించి రాముఁడను ఒకే యర్థము నిచ్చుచున్నవి. ఇదే సమాసము.

2. కొన్ని యక్షరములను గాని కొన్ని పదములను గాని తగ్గించి కొద్దిలో నిముడ్చుటకు సమాసము నుపయోగింతురు.

సింహము లరణ్యమున నుండును.

వ్యాఘ్రము లరణ్యమున నుండును.

ఈ రెండు వాక్యముల అర్థము వచ్చునట్లు కొద్దిలో నిమడ్చ వలయునన్న "సింహ వ్యాఘ్రము లరణ్యమున నుండును" అన్న చాలదా?

3. సమాసమున మొదటి పదముయొక్క విభక్తి లోపించును. బహుత్వముం దెలుప విభక్తికి ముందువచ్చు "ల" మాత్రము లోపింపదు

హరియొక్క బాణము, హరి బాణము (యొక్క లోపించెను.), విభక్తి లోపించుట తోడనే సమాసమగును, హరియొక్క బాణము (సమాసము కాదు), హరి బాణము (సమాసమైనది), గొల్లలయొక్క మంద, గొల్ల మంద. (యొక్క లోపించెఁగాని "ల" లోపింపలేదు)

4. లోపించియున్న విభక్తిని మఱలం జేర్చి చెప్పుటనే సమాసమునకు విగ్రహము చెప్పుట యందురు.

దశరథుని కొడుకు (సమాసము. విభక్తి లోపించినది)

దశరథునియొక్క కొడుకు (ఇదియే విగ్రహము చెప్పుట)

విభక్తిని లోపింపఁ జేసిన సమాస మగునుగదా.

5. అర్థముగలిగి, ప్రత్యయము చివరనుండక, ధాతువు గాని, ప్రత్యయముగాని కానిదానిని, సంస్కృతమున ప్రాతిపదికము అందురు.

రామ. దీనికొక అర్థమున్నది. దీనికి చివర ప్రత్యయము లేదు.

ఇది ధాతువుగాదు. ప్రత్యయముగాదు. కనుక దీనిని ప్రాతిపదిక మందురు.

భాషాసమాసములు సాంస్కృతికము-ఆచ్చికము-మిశ్రము

6. సంస్కృతపదములే యుండు సమాసమును సాంస్కృతిక సమాస మందురు. అది సిద్ధమనియు సాధ్యమనియు రెండు విధము లగును.

7. ప్రాతిపదికములం గూర్చి చివరనున్న ప్రాతిపదికము నకు విభక్తిం జేర్చినచో నది సిద్ధసమాసమగును (మీరిట్లు నేర్చుకొనుడు)

రామ-లక్ష్మణ (రెండును ప్రాతిపదికములు)

రామ లక్ష్మణులు. రెండవ దానికి బహువచన మంటించితిమి.

కేవల సంస్కృత పదముల తోడనే సిద్ధసమాస మగుంగాన దీనికి సంధులును తెలుఁగులవి పనికిరావు (సిద్ధసమాస మున తెలుఁగు పదముండదు)

రామ + ఆజ్ఞ - రామాజ్ఞ.

రాజాగ్రహము. సూర్యోదయము మొ॥

8. తత్పను మూలములతో నైనది తత్పమసమాసము. దీనినే సాధ్య సమాస మందురు. ఇందు రెండు పదములును తత్పమములే. దీనికి తెలుఁగు సంధులే

తటాక - ప్రాతిపదికము, తటాకము - తత్పమము.

తటాకము యొక్క జలము. తటాకము జలము. (యొక్క లోపించె)

తటాక జలము - సిద్ధసమాసము. : తటాకము జలము. సాధ్యసమాసము ప్రభు-ప్రాతిపదికము. ప్రభువు తత్పమము.

ప్రభువుయొక్క వాక్యము ప్రభువువాక్యము. సాధ్య సమాసము : ప్రభువాక్యము సిద్ధసమాసము.

9 అచ్చు తెలుఁగు పదముల సమాసమును అచ్చిక సమాస మందురు. దీనిని సమాసకము అనియు ననవచ్చును.

(ఇందు రెండు పదములు తెలుఁగులే)

దొరయొక్క- మాట = దొరమాట

కంటిపాప గుంటనీరు మొ॥

10 అచ్చ తెలుఁగు పదము తత్సమ పదము కూడి సమ సించినచో దానిని మిశ్ర సమాన మందురు

ఇందు మొదటి పదము తెలుఁగు, రెండవ పదము తత్సమ ముగాని లేక మొదటిది తత్సమము, రెండవది తెలుఁగుగాని అయి యుండును

చెఱువు జలము (చెఱువు తెలుఁగు జలము తత్సమము)

సిరివల్లభుఁడు – రాజుమాట – రామునిమాట మొ॥ మిశ్ర సమాసము సాధారణముగా నొంటరిగా నుండును అనఁగా మిశ్ర సమాసముపై మఱొక పదము చేరి సమసింపదని భావము

మిశ్ర సమాసమున మొదటి పదము తెలుఁగు ప్రత్య యము చేరు తత్సమమై యుండును అనఁగా తత్సమమూలమై యుండును కాని సంస్కృత ప్రాతిపదికముగా మాత్రము మొదటి పదముండదు

11 సంస్కృత ప్రాతిపదికము, పైనచ్చ తెలుఁగు, రెండుం గూడి సనుసింపవు

రామమాట అనరాదు (రామ సంస్కృత ప్రాతిపదికము. మాట తెలుఁగు)

రాము మాట –రాము – తత్సమమూలముగాన సమ సింపవచ్చును (10 సూ)

12 అర్థ సందర్భములం బట్టి మొదటి పదమునకు విభక్తి వచనములం జేర్పవలయును

గాలి వాన వలన వృక్షశాఖలు విఱిగెను

వృక్షశాఖలు సమాసము దీనికి (4 వ సూత్రప్రకారము) విగ్రహము చెప్పవలసినచో వృక్షము యొక్క శాఖలు, అన వలయునా? వృక్షములయొక్క శాఖలు అనవలయునా? గాలి వానవలన అనేక వృక్షముల శాఖలు విఱుగును గాని ఒక వృక్షముయొక్క శాఖలే విరుగవు కనుక సందర్భముంబట్టి వచనముండును

ఆబాలునికి నీటి గండము కలదు నీటివలన గండము అని పంచమి చెప్పవలయును కాని నీటియొక్క గండము అని షష్ఠి చెప్పరాదు నాకు దొంగభయము కలదు నాకు దొంగవలన భయ మని భావము దొంగయొక్క భయము అనినచో భయము దొంగకే చెందును కాని నాకు చెందదు ఇట్లు అర్థసందర్భములం బట్టి చెప్పికొనవలయును

13 తెలుఁగున నవ్యయములు సమాపక అసమాపక్రియలు సమసింపవు విశేష్య విశేషణ సర్వనామము లే సమసింపనది

అంత నతఁడు నన్ను చూచి పలుకరించెను

అందు సమాసములు లేవు ఉండవు

అర్థములం బట్టి వచ్చు సమాసములు — ద్వంద్వము తత్పురుషము – కర్మధారయము – ద్విగువు – బహువ్రీహి

ద్వంద్వసమాసము

14 రెండుపదముల యర్థము ముఖ్యమైనచో నది ద్వంద్వ సమాసవ

నీవు తల్లి దండ్రులకు నమస్కరింపుము అనినపుడు నీవు తల్లికి నమస్కరించెదవా? తండ్రికి నమస్కరించెదవా? ఇద్దఱకును కాన రెండుపదముల యర్థము ముఖ్యమైనది తల్లిదండ్రులు ద్వంద్వ సమాసము

15 ద్వంద్వమున సాధ్య మిశ్రసమాసము లుండవు సిద్ధ – ఆచ్చిక సమాసములే యుండునది

సిద్ధద్వంద్వము —జననీజనకులు గజతురంగములు మొ (7 సూ)

ఆచ్చికద్వంద్వము —తల్లిదండ్రులు కూరగాయలు అప్ప సెల్లెండ్రు మొ॥ (9 సూ)

జననీ తండ్రులు గజ గుఱ్ఱములు అనరాదు

16 ఏకము కాని దానిం దెల్పునది బహువచనము కాన రెండవపదాంతమున "లు"అనెడి బహువచనము చేరవలయు.

తల్లి-తండ్రి + లు (తల్లితండ్రి ఇర్వురు కాన బహువచనము చేరును)

తల్లి-తండ్రులు (13 పా, 24 సూత్రప్రకారము "డ్రు" అయినది)

16 ఆచ్చికద్వంద్వమున రెండవపదము మొదట నున్న కచట తపకు గనడదవలు బహుళముగా నాదేశమగును

తల్లి + తండ్రులు · తల్లి ద్రండ్రులు

కూర + కాయలు = కూరగాయలు

కాలు + చేతులు = కాలుసేతులు

ఊరు + పల్లెలు = ఊరు వల్లెలు మొ॥

బహుళ మనుటచే ఆట పాటలు – హెచ్చు తగ్గులు,

అక్కఁచెల్లెండ్రు మొదలైనవానిలో గసడదవాదేశము లేదు
ఆచ్చికద్వంద్వమున ననుటచే సిద్ధద్వంద్వమునఁ గావు
కౌరవ పాండవులు అనుటకు కౌరవపాండవు లనరాదు
లక్ష్మీ పార్వతులు-అనుటకు లక్ష్మీపార్వతు లనరాదు
గజ తురంగములు-దీనిని గజ తురంగము లనరాదు

18 ఆచ్చిక ద్వంద్వమున మొదటిపదము చివర "డు-ము-వు మున్నగు విభక్తిలుండవు ఉన్నచో సమాసము కాదు
అల్లము + బెల్లము అల్లబెల్లము అనరాదు
మగఁడు + కూతురు మగకూతుండ్రు అనరాదు

సమసించిన పరమును సమస్త పదము, అని కాని సమాస పదము అని కాని అందురు సమసింపనివి వ్యస్తపదములు

తత్పురుషసమాసము

19 రెండవ పదమునొక్క అర్థము ముఖ్యమైనచో నది తత్పురుష సమాసము

రాజ భటుఁడు గస్తి లేదు

గస్తీ తిరిగినది రాజా? భటుఁడా? భటుఁడే కాన రెండవ పదార్థమే ముఖ్యముగదా ఇట్టిది తత్పురుషము

20 విగ్రహము చెప్పునపుడు మొదటి పదమున కే విభక్తి వచ్చిన నా విభక్తి పేరిటి తత్పురుష సమాసమగును

ప్రథమా తత్పురుషము లేదు

ద్వితీయా తత్పురుష - నెలతాల్పు, నెలను = చంద్రుని, తాల్పు = ధరించినవాఁడు నెలను అని ద్వితీయా విభక్తి వచ్చుటచే నిది ద్వితీయా తత్పురుషము

జడధారి=జడను ధరించినవాఁడు

తృతీయా తత్పురుషము-విద్యానిపుణుఁడు విద్యచేత నిపుణుఁడు అని విగ్రహము

రాజపూజితుఁడు శ్రీరామ రక్షితుఁడు మొ॥

చతుర్థీ తత్పురుషము-ధనాశ-ధనము కొఱ కాశ వంట కట్టెలు-వంట కొఱకు కట్టెలు

పంచమీ తత్పురుషము-దొంగభయము-దొంగ వలని భయము స్వర్గపతితుఁడు - స్వర్గమునుండి పతితుఁడు = పడిన వాఁడు

షష్ఠీ తత్పురుషము - శ్రీరాముని దయ - శ్రీరాముని యొక్క దయ

సప్తమీ తత్పురుషము - మాట నేర్పరి మాటయందు నేర్పరి వ్యాకరణ పండితుఁడు వ్యాకరణమందు పండితుఁడు దైవభక్తి-దైవమందు భక్తి

(క్రొత్తసమాసముల సృష్టింపఁబూనక, యున్న సమాసముల నెఱుంగఁ బూనుఁడు) వష్ఠి సమాసము మాత్రము మాకందుబాటులోనిది వంస్కృతిక ఆచ్చిక, మిశ్ర సమాసము లందుండవచ్చును)

21 సమాసమునం బరమైన 'అది-అవి' శబ్దముల అకార మునకు లోపము బహుళముగా నగును

బహుళ మనుటచే షష్ఠీసమాసమున విభాషను, ఇకారాంత తద్ధర్మ విశేషణములమీఁద నిత్యముగాను లోపించును ఉకారాంత తద్ధర్మ విశేషణములమీఁద లోపింపదు.

నాయొక్క + అది (యొక్క ఉంటచే షష్ఠీతత్పురుషము)

నా—అది (3 సూత్రీము)

నా ది (అకారము లోపించెను)

నాయది - అనియు ననవచ్చును (యకారాగమమైనది 4 పా 7-8 సూత్రములు)

నీయొక్క-+అది } నీది
} నీయది

మాయొక్క-+అవి- } మావి
} మాయవి

రాముల+అవి- } రాములవి
} రాములయవి

ఇకారాంతతద్ధర్మము —వచ్చెడి+అవి-వచ్చెడివి
వచ్చెడి+అది-వచ్చెడిది

వచ్చెడియది అనికాదు అకారముతప్పక లోపించును

ఉకారాంతతద్ధర్మము —వచ్చెడు+అది - వచ్చెడు-నది (ద్రుతాగమమెట్లో ముందు తెలియును) 11 పా 2 సూ

వచ్చు+అది-వచ్చునది

చదువు+అవి-చదువునవి

వచ్చుది అని కాదు అకారము లోపింపదు

22 సమాసమున "చేత-తోడ-వలన"ల ।దుతమునకి 'ఇ' ।పత్యయ మాదే

చేత-తోడ - వలన-ద్రుతాంతములుగదా. కను ద్రుతమున కంటిని

వానిచేత+ప్రోపు (చేత-తృతీయా ప్రత్యయము)

వానిచేత+ఇ+ప్రోపు (ద్రుతముం గొట్టి 'ఇ' వచ్చినది

వానిచేతి ప్రోపు (4 పా 20 సూత్రము ప్రకారము నంధి)
ప్రోపు = పోషణము
ఆ బాలిక వానిచేతి ప్రోపున బ్రతుకుచుండెను (సమాన మైనపుడు)
ఆబాలిక వానిచేత పోషింపబడుచుండెను (సమాసము కానపుడు)
మీతోడ్ - కలహము-మీతోడి కలహము
ధర్మజా! మీతోడి కలహము కౌరవులకు క్షేమకరము కాదు
సమాసము కానపుడు — మీతోడఁ గలహించినఁ గౌరవులకు క్షేమము కలుగదు
నీవలనన్ - జయము - నీవలని జయము
నీవలన జయము కలుగును (సమాసము కాలేదు)
నీవలని జయము మాకులాభము కల్గించెను (సమాసము)
23 సమాసమున 'అందు-ఇందు-ఎందు'ల కుదుతమునకు "అలి" ప్రత్యయ మాదేశమగును
నాయందున్ + కరుణ-నాయందలి కరుణ
ఇందున్ + రత్నములు-ఇందలి రత్నములు
ఎందున్ + జనములు — ఎందలి జనములు
24 "నా—నీ—తన"లకు మఱొకశబ్దము పరమగుచో నడుమ "దు" వర్ణకమును వైకల్పికముగా నాగమంబగును
నాయొక్క + కలము
నా కలము (3వసూత్ర ప్రకారముయొక్క లోపించెను)
నా దు కలము (నా అను దానికి 'దు' చేరినది

నా కలము అనియు ననవచ్చును

నీ యొక్క దయ } నీ దు దయ
} నీ దయ

తన యొక్క పుస్తకము } తనదు పుస్తకము
} తన పుస్తకము

కర్మధారయ సమాసము

25 ఒకటియే ఆధారముగలది కర్మధారయ సమాసము అనగా సమాసము నందలి రెండు పదముల పదమందే నిలిచి యుండవలయుననుట

తెల్లని యావు

తెల్లదనము - ఆవు దనము ఆవునందేయున్నది అనఁగా రెండు పదముల అర్థమునకు ఆవను ఒకపదమే ఆధారము

తెల్లనియావు మేయుచున్నది మేయుచున్నది తెలుపా? లేక ఆవా? తెలుపుదనము గలిగిన ఆవుసుమా మేయుచున్నది

26 మొదటి పదము విశేషణము రెండవ పదము విశేష్యము నైనచో అది విశేషణ పూర్వపద కర్మధారయ సమాసము అగును

మధుర ఫలము (మధురమైన ఫలము అని విగ్రహము)

వేడిపాలు-వాడికత్తి (ఆచ్చిక సమాసములు)

కరిన వాక్యము శుభ్రవస్త్రము (స్థిరసమాసములు)

27 ధాతుజవిశేషణ పూర్వపదముగానున్న ధాతుజ విశేషణ పూర్వపద కర్మధారయ సమాసమగును

ఎగురుచున్న పక్షి ఎగిరిన పక్షి ఎగురఁగల పక్షి ఎగురు పక్షి ఎగిరెడు పక్షి ఎగిరెడి పక్షి ఎగురని పక్షి మొ

ధాతుజ విశేషణములు తప్పక సమాసమందే యుండును

28 ధాతుజ విశేషణములు విభక్తియుత సర్వనామాదుల తోడను సమసించి కర్మధారయ మగును

చూచినవాఁడు – చూచినవానిని – చూడఁగలవానితో, చూచువాఁడు – చూడనియది – చూడనిదానిని మొ॥

అది – దీనికి షష్ఠీవిభక్తి 'దానికి' విభక్తియుత సర్వనామమైనది

జవిశేషణమునకు చేరిన సమాసమగును

చూచినదానికి, వ్రాసిన వారలకు మొ॥

29 నల్లని మున్నగు గుణవాచకములు పూర్వమందున్న గుణవాచక విశేషణపూర్వపద కర్మధారయ సమాసమగును

నల్లని కలము – తెల్లనిపాలు, పచ్చని కాగితము, ఎఱ్ఱని వాఁడు, తియ్యని కంద, కమ్మని చారు, పుల్లని మజ్జిగ మొ॥

30 త్రికము పూర్వమందున్న త్రికపూర్వకర్మధారయము.

ఆ – ఈ – ఏ ఇవి త్రికమనంబడును

ఆకలము – ఈబాలుఁడు – ఏ పుస్తకము మొ॥

31 ఊష్మ లేతర మగు అసంయుక్తహల్లు పరమైనచో ఆ హల్లునకు ద్విత్వమును, పూర్వమందలి త్రికమునకు హ్రస్వమును వికల్పముగా వచ్చును

ఆ మాట	ఈ కలము	ఏకాలము
అమ్మాట	ఇక్కలము	ఎక్కాలము మొ॥

ఊష్మములు పరమైన మార్పులేదు ఉ॥ ఆసమయము. ఈ హరి మొ.

అస్సమయము ఇహ్హారి అనరాదు
శేషము పరమైనను మార్పులేదు ఆరాజు,
అర్రాజు అని అనరాదు
సంయుక్తహల్లు పరమైనను మార్పులేదు
అ - వ్యాసము అవ్యాసము అని కాదు

ఆ-ఆవు ఆ-య్ - ఆవు (4 పారము 7-8 ప్రకారము), ఆ-యావు అయ్యావు (యకారము హల్లుగాన ద్విత్వాదులు వచ్చెను)

అచ్చుపరమైనపు డిట్లు యకారాగమచేసి పిదప ద్విత్వాదుల నొనర్పుడు

32 ముకారాంతము పూర్వపదమైన ముకారాంత విశేషణ పూర్వపద కర్మధారయము ముకారము 'పుంపు' లుగా మాఱును మాఱనిచో సమాసము కానేరదు

సరసము - వచనము
సరసపు వచనము సరసంపు వచనము (8పా 3సూ)
కఠినము - మాట కఠినపు మాట - కఠినంపుమాట

33 రెండుపదములును విశేషణములైన విశేషణోభయ పద కర్మధారయమగును

ఉ॥ శీతోష్ణము శీతము - ఉష్ణము రెండును విశేషణములే ఉభయము = రెండు

ఈ సూత్రమున మిశ్రసాధ్య సమాసము లుండవు

34. ధాతుజ విశేషణములకు 'అట్టి' అను విశేషణమును జేర విశేషణ భయ పదకర్మధారయ సమాసమగును. (దీనిపై తప్పక నామముండును

చదివిన + అట్టి – చదివిన యట్టి బాలుఁడు. చదివినట్టి బాలుఁడు. . చూచినట్టి బాలిక, ఎగురునట్టి పక్షి. మొ॥

35. సంభావనా పదము పూర్వమందుఁ గలది సంభావనా పూర్వపద కర్మధారయము

సంభావన యనఁగా ఊహ. లేక సంజ్ఞ=పేరు.

ఉ॥ చింత చెట్టు . చెట్టు జాతి వాచకము ఆ జాతిలో నొకదాని పేరు చింత-అదియే సంజ్ఞ. నిమ్మచెట్టు. వింధ్యపర్వతము. రామశాస్త్రి. సుబ్బిసెట్టి నన్నయభట్టు. మొ॥

36. సమాసమున నాము | పేము-వేము-పాము శబ్దముల మువర్ణమునకు 'ఁప' ఆదేశ మగును

నాము=చేను: నాఁప చేను, . ప్రేము+బుట్ట-ప్రేఁప బుట్ట. వేము+చెట్టు వేఁప చెట్టు మొ॥

ద్విగు సమాసము

37. మొదటి పదము సంఖ్యావాచక మైనచో ద్విగు సమాసమగును. మూఁడులోకములు. రెండు కలములు. మొ॥

బహువ్రీహి సమాసము

38. అన్యపదార్థ ప్రధానము బహువ్రీహి సమాసము సమాసమందున్న రెండు పదముల అర్థముగాక అన్యపదము యొక్క అర్థమే ప్రధానమైనచో అది బహువ్రీహి. విగ్రహము చెప్పునపుడు 'కలవాఁడు' అని చెప్పవలసి వచ్చినపుడు బహువ్రీహి యగునని యొక గుర్తు పెట్టుకొనుఁడు.

ఉ. పీతాంబరుఁడు : పీతమైన అంబరము గలవాఁడు పీతాంబరుఁడు. అని విగ్రహము.

పీతము=పసుపురంగు. అంబరము=గుడ్డ.

పీతాంబరము=పచ్చని గుడ్డ ఇది కర్మధారయము అగుని, కాని పీతాంబరుఁడు అనినచో పచ్చని గుడ్డకలవాఁడు ఎవఁడో వాఁడు. మఱొక పదము అర్థము రావలయును. ఏది ఆపదము? విష్ణువు ఇచే అన్యపదార్థ ప్రధానము అనుట కనుక బహు వ్రీహి- నీలాంబరుఁడు, నీలకంఠుఁడు, ముక్కంటి మొ॥

ఎవని అంబరము పీతమో వాఁడు పీతాంబరుఁడు=విష్ణువు ఎవనికంఠము నీలమో వాఁడు నీలకంఠుఁడు=ఈశ్వరుఁడు ఎవని అంబరము నీలమో వాఁడు నీలాంబరుఁడు=బలరాముఁడు. ఎవనికి కన్నులుమూఁడో వాఁడు ముక్కంటి = ఈశ్వరుఁడు. ఇట్లును విగ్రహము చెప్పవచ్చును. ఏదియో ఒక గుర్తుంచుకొనుఁడు.

39 అనేక పదములు సమసించును. ప్రతి రెండు పదములకు నేదోయొక సమాస నామ ముండును.

ఏకము గానిది అనేకము అనఁగా ఒకటిగాక రెండుగాని అంతకు మించిగాని పదము లున్నచో అది అనేకము

వచ్చుచున్నట్టి రాముని వైఖరిం జూడుము.

వచ్చుచున్న-అట్టి (విశేషణోభయపద కర్మధారయము. 33 సూ.)

వచ్చుచున్నట్టి-రాముని (విశేషణ పూర్వపద కర్మధారయము. 26 సూత్రము)

వచ్చుచున్నట్టి రాముని - వైఖరి.

రాముని యొక్క వైఖరి. అని విగ్రహము కాన షష్ఠీ తత్పురుషము. 20 సూత్రము)



ఈ సమాసములు పైకిఁ జూచినపుడెట్లు గోచరించును ?

	మొదటి పదము	రెండవ పదము
సిద్ధమున :	సంస్కృత ప్రాతిపదికము	తత్సమ పదము
సాధ్యమున :	తత్సమమూలము	తత్సమ పదము
ఆచ్చికమున :	అచ్చ తెలుఁగుపదము	అచ్చ తెలుఁగుపదము
మిశ్రమున:	తెలుఁగుపదము	తత్సమ పదము
	తత్సమమూలము	తెలుఁగు పదము

అభ్యాసము

1. సమాసమనఁ బెట్లు? 2. విగ్రహవాక్యమనఁ బేమి? 3. భాషనుబట్టి సమాసము లెన్నివిధములు ? 4. అర్థమునుబట్టి సమాసము లెన్నివిధములు ? ఏవి ? 5. తత్పురుషమున నెన్నిరకములు చేర్చితిరి ? ఏవి ? 6. కర్మధారయమున నెన్నిరకములు చేర్చితిరి ? 7. ద్వంద్వసమాస లక్షణ మేమి ? 8. ఈక్రింది వే సమాసములు ? (ఎ) నాయిల్లు 2. తిమ్మనిపండు (బి) కలదివయఁతులు (సి) రాజు మాటలు (డి) అప్పచెల్లెండ్రు (ఇ) చూచువాఁడు (ఎఫ్) సమాసములవలన లాభమేమి ? 10. ప్రకృతిపూర్వక కర్మధారయమున కొక యుదాహరణమిమ్ము. 11. 'ఉప' వీపదముల కెప్పు డాదేశమగును ? 12. ధాతుజ విశేషణములెన్ని ? వానితో నే సమాసమగును ?

18. I వాడి II ఇయ్యాకు III వేఁపచెట్టు IV రాజభటుఁడు V పెద్ద వాఁడు ఇవి ఏసమాసములు ? ఇవి ఎట్లేర్పడును ?

---

5 పాఠము

కర్మధారయ సంధి

1. కర్మధారయమున తెలుఁగులకు పేదాదులకు "ఆలు" శబ్దము పరమగునప్పుడు లోపాగమంబగు.

పేదాదులకు వచ్చుననుటచే ఆ పదముల కంతమున వచ్చునని యెఱుంగుఁడు. దేని కేది వచ్చునెడమో అది దాని కంతమున వచ్చును.

పేద-బీద-ముద్ద-బాలెంత-కొమ-జవ-అయిదువ-మనుమ-గొడ్డు ఇవి పేదాదులు.

ఆలుశబ్దమున కీసమాసమందు స్త్రీ అని అర్థము. భార్య అని కాదు.

పేద+ఆలు : పేద+ర్+ఆలు (లోపము 'ర్' కాన అది ఆగమమయ్యె.) పేదరాలు = పేదదియగు స్త్రీ. బీదరాలు. ముద్దరాలు = తెలివితక్కువ స్త్రీ. బాలెంతరాలు.

కొమరాలు = జవరాలు = వయసువచ్చిన స్త్రీ అయిదువ రాలు = భర్తగల స్త్రీ

2. కర్మధారయమున సంస్కృతములకు ఆలుశబ్దము పరంబగు నప్పుడు 'ఉర్' ఆగమంబగును.

ధీర+ఆలు

ధీర+ఉర్+ఆలు=ధీరురాలు=ధైర్యముగల స్త్రీ.

గుణవంత+ఆలు=గుణవంతురాలు

పూజ్య+ఆలు పూజ్య + ఉర్+ఆలు=పూజ్యుర్ + ఆలు (ఉర్ ప్రత్యయము గాన సంధి నిత్యము 1 పా 20 సూ)

పూజ్యురాలు పుణ్యాత్ములాలు మొ॥

3. వృత్తియం దే వర్ణము పరమగుచున్నమ్ము వర్ణకము నకు "పు-ంపు" లలో నొకటి ఆదేశమగును

వృత్తిఅనుటచే కర్మధారయము తత్పురుషము-తద్ధితము అనువానిం గ్రహింపుఁడు. "తనము" ఇది తద్ధిత ప్రత్యయము ఇది పరమగుచున్న "ము" అనుదానికి "పు" గాని ంపు" గాని ఒకటి వచ్చును

తత్పురుషమునకు-కంచరము+దున్న = కంచరపు దున్న

తద్ధితమునకు—సరసము = తనము - సరసపుఁదనము - (ముందు భాగముగాఁ దెలియును)

కర్మధారయమునకు—సరసము + వాక్యము సరసము+ వాక్యము-సరసపువాక్యము-సరసంపు వాక్యము 'ము' ప్రత్యయమునకు 'పు' 'ంపు' లు వచ్చెను.

విరసము+మాట— { విరసపుమాట / విరసంపుమాట }

ఇట్లు రెండు విధముల వ్రాయవచ్చును 'విరసఁపు మాట' అని మాత్రము వ్రాయరాదు. 'పు' వచ్చును. లేక 'ంపు' వచ్చును, గాని, 'ఁపు' రాదుగదా. అఱసున్న నిండుసున్న యగుటకు సూత్రమున్నదిగాని నిండుసున్న అఱసున్న యగుటకు సూత్రము లేదు.

సమాసమైననే సరసపువాక్యము అని పు. ంపు లు వచ్చు ది. సమాసము కానియెడల రాదు సరసము వాక్యము ునియే అగును. ఇది వ్యస్తము.

4. కర్మధారయమున ఉకారమున కచ్చు పరంబగునపుడు ఎకారాగమం బగును.

కఱకు+అమ్మ కఱకు+ట్+అమ్మ (కఱకు ఉకారాం తము గాన 'ట్' వచ్చెను.

కఱకుటమ్మ=వాఁడియగు బాణము.

నిగ్గు అద్దము=నిగ్గుటద్దము, నిలువుటద్దము మొ॥

సరసము+అలుక-అని యుండఁగా 'సరసముటలుక అని కాదు. ఏల యందురా? 3 వ సూత్రము పట్టుచుండఁగా దానిని వడలి 4వ సూత్రము పట్టించరాదు. 3 వ సూత్ర ప్రకారము చేసి పిదప 4వ సూత్రప్రకారము చేయవలయును.

సరసము+అలుక—సరసపు+అలుక (3వ సూత్రప్రకా రము 'పు' వచ్చెను.

సరపు-ట్-అలుక (4-వ సూత్రమువచ్చెను. 'పు' లో ఉకారమున్నదిగాన 'ట్' వచ్చెను.

సరసపుటలుక : సరసంపుటలుక నిష్టంపుటద్దము మొ॥

5. కర్మధారయమున పేర్వాదిశబ్దములకు అచ్చు పరమగు నపుడు టకారాగమము విభాషనగును.

పేరు – చిగురు – పొదరు – పండు – ముదురు మొదలైనవి పేర్వాదులు.

పేరు+శిరము : పేరు+ట్-ఉరము – పేరుటురము. పెడ ల్పగు టొమ్మ. విభాషగాన టకారాగమము లేనిచో-

పేరు+ఉరము అని యుండ ఉకారసంధి వచ్చి పెరురము అగును. ఇట్లు రెండు విధముల వ్రాయవచ్చును.

చిగురు + ఆకు } చిగురుటాకు / చిగురాకు

పొదరు + ఇల్లు } పొదరుటిల్లు / పొదరిల్లు

పండు + ఆకు } పండుటాకు / పండాకు

ముదురు + ఆకు } ముదురుటాకు / ముదురాకు

విభాషలో నిషేధ ముండుటచే—టకారాగమము రానే రాకూడదు. కాని పేరాస—అనియే యుండును. పేరుటాస అని కాదు.

6. కుఱు-చిఱు-కడు-నడు-నిడు శబ్దముల 'ఱుడు'ల కచ్చు పరంబగునపుడు ద్విత్వటకార మాదేశముగా వచ్చును.

"ట్ట" ఇది ద్విత్వటకారము.

కుఱు + ఉసురు-కుట్ట + ఉసురు 'ఱు' స్థానమున 'ట్ట' వచ్చెను. కుట్టుసురు.

చిఱు + ఎలుక—చిట్టెలుక

కడు+ఎండ-కట్ట+ఎండ (డు వర్ణముంగొట్టి 'ట్ట'వచ్చెను) కట్టెండ

నడు + ఇల్లు—నట్టిల్లు-నిడు + ఊర్పు=నిట్టూర్పు మొ।

అభ్యాసము

1. పుంపు లెప్పుడు వచ్చును? దేనికి వచ్చును? ఉదాహరణముగా వ్రాయుము. 2. ద్విత్వటుకార మెప్పు డే పదముల కాదేశమగును? 3. ఆదేశమనగా నర్థమేమి? లక్ష్యలక్షణములలో వ్రాయుము. 4. వేద రాలు-ధీరురాలు-ఈ రెండు పదములలో ఆగమమెవడది? 5. కఱకుటమ్ము-సరసపులుకు. ఈసూపములఁ జేయుము. 6. చిగురు+ఆకు వడు+ఇల్లు పూజ్యు+ఆలు. కుంచరము+ఎద్దు నూత్రములు చెప్పి కిలుపుడు. 7. ఎ. చిట్టెలుకలు బీదరాలింటి నుండినా? బి. కిరిపు మాటలు ధనికురాలు పలుకును. సి. నిలువుటద్దము జూచితివా. ఇందలి వ్యాకరణవిశేషములు వ్రాయవలెను.

---

9 పాఠము

సంస్కృతపద వివేచనము

1. తెలుఁగుననుండక సంస్కృతమందు 19 అక్షరములు గలవుగదా! కనుక ఆయక్షరములుగల పదములుతత్సమములు.

భాషనుబట్టిచూడ సంస్కృతమన్నను తత్సమమన్నను ఒక్కటే. సంస్కృత ప్రత్యయము చేరిన దానిని సంస్కృత పదమనియు, దానికే తెలుఁగు ప్రత్యయములు చేరిన తత్సమమనియు నందురు

రామ—రామః—సంస్కృతము. రామ—రాముఁడు—తత్సమము. ధన—ధనమ్—సంస్కృతము ధన—ధనము—తత్సమము

ఋ ౠ ఌ ౡ ఖ ఘ ఙ ఛ ఝ ఞ ఠ ఢ ణ థ ధ ఫ భ శ ష 19 ఋతువు పిత్యాణము. దుఃఖము. ఖరము. ఘనము. శౌర్ఙము. ఛత్రము. ఝషము. ఞరము.

దృఢము. మిథునము. ధనము. ఫలము. శుభము. శేషము. విషము. మొదలైన పదములు సంస్కృతములు. తెలుఁగు ప్రత్యయము చేర తత్సమములయ్యెను. ఋత్వమే హల్లుతో జేరినపుడు 'ృ' ఇట్లగుంగాన ఋత్వము గల పదములను తత్సమము లే. కృప: సరీసృపము. బృందము. మొ॥

2. పూర్ణబిందువు పూర్వమునందున్న స్థిరాక్షరములు గల పదములు. తత్సమములు.

సంయమి. సంరావము. సంలాపము. సంవాదము. వంశము. పుంసవనము. హంస. సంహారము.అహంయువు మొ॥

స్థిరములలో—వర్గయుక్కులు, అనునాసిక, అంతస్థ. ఊష్మములు గలవు.

వర్గయుక్కులు గలవి 1 సూత్రము వలననే తత్సమములు గాన పూర్ణబిందు పూర్వక వర్గయుక్కుల కుదాహరణముల నీయ నక్కరలేదు.

అనునాసికలకు పూర్వము బిందువుండ నేయుండదు.

ఊష్మములలో 'శషలు' 1 సూత్రముక్రిందికే వచ్చును.

ఇఁక మిగిలిన 'య ర ల వ శ ష స హ' లు తెలుఁగులోను నుండును గాన వీనికి పూర్వము పూర్ణబిందువు గలవి తత్సమములని భేద మెఱుంగుఁడు. ఉదాహరణముల నిచ్చితిని.

ళ-దీనికి పూర్వమందు బిందు వుండదు.

3. ఉపసర్గములు గల పదములు తత్సమములు॥

శ్లో. ప్ర పరా ప్రతి పర్య త్య ధ్య భ్యవా నూప సం స్వప
ని వి ని ర్దుర ద ప్యాజి త్యుపసర్గాస్తు వింశతిః.

1. ప్ర – ప్రభావము. ప్రణామము, 2 పరా. పరాభవము, 3. ప్రతి. ప్రతిజ్ఞ, 4. పరి. పరిచయము, 5. అతి అతిశేకము=హెచ్చు; 6 అధి అధికారము, 7. అభి.అభిమానము, 8. అవ. అవమానము, 9. అను. అనుమానము 10 ఉప ఉపమానము, 11. సమ్ సమ్మానము, 12 సు. సుజనుఁడు సులభము, 13. అప అపకారము, 14 ని,నివారణము, 15. వి. విమానము, 16 నిర్. నిర్మాణము, 17 దుర్. దుర్మార్గము, 18 ఉత్. ఉత్తమము, 19. అపి అపినద్ధము–కట్టఁబడినది. 20 ఆ. ఆహారము.

ఈ 20 ఉపసర్గములు పదముల ఆదిం జేరును ఇవి గలవి సంస్కృతములు.

4. సై—జై మొదటఁగల పదములు తత్సమములు.

సైత్రము–చైతన్యము–జైవాతృకుఁడు మొ॥

5. యకారము 'వో' కారము ఆదియందుఁ గల పదములు తత్సమములు. యముఁడు – యోగము–యువతి– యూపము–యోగ్యుఁడు – యౌవనము మొ॥

వో— వోఢ–రథము తోలువాఁడు (వహించువాఁడు) ఈ పద మొక్కటే సంస్కృతమున గలదు వు–వూ–వొ–వో ఆది యందుఁగల పదములు తెలుఁగునసేగాక సంస్కృతమునను లేవు.

6. సంశ్లిష్టాక్షరములు గల పదములు తత్సమములు.

గ్రామము –వ్యవహారము–పుస్తకము–విద్య–వైద్యము మొ॥

సంశ్లిష్టాక్షరము పదాది మధ్యావసానముల నున్నను సరియే అది తత్సమము.

7. అభావార్థకము లిచ్చుట కాదియందు 'అ అన్' గల పదములు తత్సమములు.

న-అనునది హలాదిపదము పరమైన "అ" గాను, అజాది పదము పరమైన 'అన్' గాను మాఱును. ఇది సంస్కృత విషయము అ—అసమానము-అవిద్య-అచంచలము మొ॥

అన్-అనుపమానము-అనపాయము-అనాదరణము మొ॥

8. స-సత్-కా-కు పదాదిం గలవి తత్సమములు.

స=తోడ నని అర్థము. సపరివారముగా=పరివారముతోఁ గూడ నని అర్థము. సకళత్రముగా = భార్యతోఁగూడనని అర్థము మొ॥

సత్=మంచి-సత్తాపసుఁడు. సజ్జనుఁడు. సన్మార్గము మొ॥

కా } చెడ్డ కాపురుషుఁడు-కాపథము-కాకవి మొ॥
కు } చెడ్డ కుజనుఁడు-కువాదము మొ॥

ఇవి పదములకు మొదటఁ జేరి యాయా యర్థములనిచ్చును కుడుము-కు చెడ్డ అను నర్థము నిచ్చుటలేదు. డుము-అనిన నొక పదము కాదుగదా కాన నిది సంస్కృతము కాదు. ఇట్లే తక్కినవి.

9. తర-తమ, వంత-మంత, వతి-మతి, అను ప్రత్యయాంతములు తత్సమములు సుందరతరము-సుందరతమము

బలవంతుఁడు-బుద్ధిమంతుఁడు-హనుమంతుఁడు

గుణవతి-బలవతి-శ్రీమతి మొ॥

10. హలంతములు సంస్కృతశబ్దములు.

సంస్కృతము	తత్సమము
జలముచ్	జలముక్కు--జలముచము=మేఘము
భిషజ్	భిషక్కు=వైద్యుఁడు

మరుత్	మరుత్తు=గాలి
దివిషద్	దివిషదులు=దేవతలు
ముద్	ముదము=సంతోషము
క్షుధ్	క్షుత్తు=ఆఁకలి
ఆత్మన్	ఆత్మ=జీవుఁడు-బుద్ధి-మనస్సు
కకుభ్	కకుప్పు=దిక్కు
దివ్	దివి=స్వర్గము=ఆకాశము
దిశ్	దిక్కు
ద్విష్	ద్విషుఁడు
వేధస్	వేధ=బ్రహ్మ
మనస్	మనస్సు-మనసు-మనము
ఉరస్	ఉరస్సు=ఉరము
వక్షస్	వక్షస్సు వక్షము
ధనుస్	ధనుస్సు-ధనువు
వయస్	వయస్సు
శిరస్	శిరస్సు-శిరసు శిరము మొ!

11. ఆవులించు మున్నగుపవి తప్ప 'ఇంచు' చివరఁగల ప్రేరణ ధాతువులు తత్సమములు.

ఇంచు చివరఁగలవి మూఁడు రకముల ధాతువులు గలవు.

i నంస్కృత ధాతువులు తత్సమము లగుటకు 'ఇంచు' చేరవలయును.

వచ్ + ఇంచు=వచించు హాస్ + ఇంచు=హాసించు
పాల్ + ఇంచు=పాలించు వస్ + ఇంచు=వసించు.
తప్ + ఇంచు=తపించు రచ్ + ఇంచు=రచించు మొ!

ii తెలుఁగు ధాతువులు ప్రేరణార్థ మిచ్చుటకు "ఇంచు" చేరవలయును.

చదువు + ఇంచు=చదివించు

ప్రాయు+ఇంచు=ప్రాయించు మొ॥

చదువుచున్నాఁడు - ఆప్రేరణము చదివించుచున్నాఁడు ప్రేరణము.

iii ఆవులించు మున్నగునవి అప్రేరణ మందును 'ఇంచు'ను వహించును. అప్రేరణ మనఁగా స్వార్థము. అనగా నొక పని తానే చేయుట స్వార్థము. పరులచే చేయించుట ప్రేరణార్థము.

ఆవులించు మున్నగు ధాతువు లేవియనఁగా,

ఆవులించు=వాఁడావులించుచున్నాఁడు.

ఆలించు=వినుఁ. నామాట నాలింపుము.

జాడించు=గుడ్డలుసీళ్ళలో వేసి జాడించెను.

తిలకించు=చూచు. ఆమె నిన్ను తిలకించెను.

పరికించు=విచారించు ఏపనినైనను బరికించి చేయుము.

పలవరించు=వాగుట. శిశుపాలుఁడు పలవరించెను.

అప్పగించు=ఒప్పగించు, పారము నప్పగింపుము.

ఆరగించు=తిను చుట్టము లారగించిరి.

గాలించు=వెదకు. హనుమలంకలో గాలించి సీతంగాంచెను.

ఇందు i, iii. అప్రేరణధాతువులు. ఇందేవి తత్సమము లనఁగా, ఆవులించు మున్నగునవి గాక మిగిలినవి 1. భాగము క్రింద నిచ్చిన రకము తత్సమములు అని భావము.

1? సిద్ధసమాసముల సాహచర్యము వలనను తత్సమముల గ్రహింపవచ్చును.

కరసహస్రములు :—

సహస్రములు-స్ర. సంయుక్తాక్షరముగాన ఆ పదము సంస్కృతము. దానితో నున్న "కర" అనునదియు సంస్కృతమే. ఇట్లెఱుంగుఁడు

సంస్కృత పదజ్ఞాన మావశ్యకముగాన కొండగుర్తుగాఁ జూపితిని.

13. ప్రథమలమీఁది తెలుఁగు పదముల కచటతప లకు గనడదవలు వైకల్పికముగా నాదేశమగును. తత్సమ పదముములకు గనడదవలు రావు.

వాఁడు – కొట్టెను	వాఁడు గొట్టెను.
	వాఁడు కొట్టెను.
వాఁడు – చదివెను.	వాఁడు సదివెను
	వాఁడు చదివెను.
వాఁడు – పడెను.	వాఁడు వడెను.
	వాఁడు పడెను:

తెలుఁగుమీఁది తెలుఁగులు—మాఱును.

తత్సమము మీఁది తెలుఁగులు—మాఱును.

తెలుఁగుమీఁది తత్సమములు—మాఱవు.

తత్సమముల మీఁది తత్సమములు—మాఱవు.

ఇట్టి పట్టుల సంస్కృతపదజ్ఞాన మావశ్యకముగాదా !

అభ్యాసము

1. తెలుఁగు సంస్కృతపదజ్ఞాన మేలకావలయును? 2. ఏయక్షరములు గల పదములు సంస్కృతములు ? 3. ఉపసర్గము లెన్ని ? కొండు చెప్పి వానిని పదములకుఁజేర్చి వ్రాయుఁడు. 4. పదాదియం దే యక్షరమున్నచో

సంస్కృత మనవచ్చును? 5 ఇందలి సంస్కృతపదముల సకారణముగా వ్రాయుఁడ. (ఎ) యజ్ఞముల భూమిసుయు లాచరింతురు (బి) సత్పురుషులు కాపథమున సంచరింపరు. (సి) వేఱ వ్రాసిన వ్రాఁతను ఏ బలవంతుఁడును తప్పించుకొనలేఁడ. (డి) అధికార మద మున్నతుల కుండదు. 6. ప్రథమల మీఁది తెలుఁగుపదముల కవటతపలకు గడవవలె వైకల్పికముగా నాదేశ మగును. తస్మాత్ పదములకు రావు. ఈ సూత్రమున కర్థమును వ్రాసి అన్నింటికి ఉదాహరణములు వ్రాయుఁడు. (7) హలంతములన నర్థమేమి? రెండుదాహరణము లిండ.

10 పా ఠ ము

తెలుఁగు పదములఁ దెలియు తెన్ను

1. ఎ ఒ చ జ అ అను వర్ణములుగల పదములు తెలుఁగులు. ఇవి సంస్కృతమున నుండవు

2 'ఎ-ఒ' అను అచ్చులొంటరిగానున్నను, హల్లులతోఁ గూడి యున్నను ఆ పదములు తెలుఁగులు

ఎగతాళి ఎల్లి-ఎవరు మొ॥ } అచ్చు లొంట
ఒకఁడు-ఒప్పులు-ఒయ్యారము మొ॥ } రిగా నున్నవి.
నెయ్యము-చెలిమి-పెద్ద-తెర మొ॥ } హల్లులతోఁ
దొర-మొగము-పొగరు-రొక్కము మొ॥ } గూడియున్నవి.

3. దంత్యములగు చ జ లు గల పదములు తెలుఁగులు.

చాప - జత జుట్టు - చుట్ట మొ॥

సంస్కృతమున దంత్య చ జ లు లేవు. కాని,

అర్చి - అర్చులు, వీచి - వీచులు, రోచి - రోచులు, రాజి - రాజులు, వాజి - వాజులు.

ఇట్లు బహువచనము పరంబగునపు డా 'లు' వర్ణకమునకు పూర్వమందున్న ఇకారము ఉకారమగునుగాన, ఉకారముతోఁ గూడిన చ జ లు దంత్యములగును గావున సంస్కృత పదము లిట్టివి బహువచనమున దంత్యయుక్తము లుండెడిం గనుక వీనికి ఏకవచనముల నెఱింగి సంస్కృతమో తెలుఁగో తెలిసి కొనుఁడు. ఏకవచనమున తాలవ్యముగానే సంస్కృతపద ముండును.

4 శకటరేఫము గల పదములు తెలుఁగులు.

ఱాయి, ఎఱుపు, ఱంపము, తత్తఱము మొ!

5. సిద్ధఖండ బిందువు గల పదములు తెలుఁగులు. అఱ సున్న యున్నచో తెలుఁగున పరుష సరళములకు పూర్వమందే యుండును.

శబ్దము తోడనే పుట్టినది సిద్ధము. తరువాత వచ్చినది సాధ్యము.

కోఁతి, తెలుఁగు, అరఁటి, ఒవఁగును మొ!

సాధ్య ఖండబిందువు తత్సమమున నుండును.

రామ, రాముఁడు మొదలగుచోట్ల డు వర్ణకముతో ఖండ బిందువు వచ్చినది

సంస్కృతభాషలో అటసున్న లేనేలేదు.

6. ద్విత్వ శకటరేఫములు గలవి తెలుఁగులు.

గుఱ్ఱము, గొఱ్ఱె కట్లు మొ!

రేఫ శకట రేఫములకు వత్రువనుడిగాని క్రావడిగాని లేదు. అట్లిచ్చి వ్రాయరాదు!

అర్ర, అఱ్ఱ, అర్రు. అఱ్ఱు, ఇట్లు వ్రాయరాదు. అట్లు

అనియే వ్రాయవలయును. ఆ యెట్టని కుట్టువాఁడు వెట్టి గుట్టు మును మట్టికట్టతోఁగొట్ట నది గిట్టునతిరిగి పుట్టెపగులఁదన్నెను.

7 శకట రేఫము తనపై నున్న అచ్చుంబాసి సంశ్లిష్టాక్షర మగుచో లఘురేఫ మగును.

అ-శకటరేఫము. బండిఱా. ర-లఘురేఫము.

మాఱు + మొగము - మారొగము

మాఱు + కొను - మారుకొను

తీఱుచు + కొనుము — తీర్చుకొనుము మొ॥

'ఱు' లోని ఉకారము పోగా 'ర్' అయినది. పిదప పరమైన హల్లుతో సంశ్లేషించినది.

8. కొన్నియెడల 'అయి-అవు' లు ఒంటరిగా నున్నను హల్లులమీఁద నున్నను 'ఐ - ఔ' లుగా బహుళముగా మాఱును అట్టివి తెలుఁగులు.

అయి-ఐ-ఇది ఇగంతఅపమాపక్రియ (అగుధాతువు)

అయినది-ఐనది—అయిదు-ఐదు

కయి-కై = చేయి : వయిని - పైని — వయిరు-పైరు మొ॥

అవు - ఔ	తవుడు - తౌడు
అవును - ఔను	గవుసెన - గౌసెన
అవుర - ఔర	సవురు-సౌరు = అందము మొ॥

ఐశ్వర్యమును అయిశ్వర్యమని వ్రాయరాదు సంస్కృత పదమున నీ మార్పు లేదు ఔర్వానలమును 'అవుర్వానల' మని వ్రాయరాదు

9. పదాదినుండని గ కారమునకు వ కారము విభాషా దేశమగును-అవి తెలుఁగులు.

పగడము పవడము, పగలు-పవలు, నలుగురు నలువురు మొ॥ విభాషలో నిషేధముం గలదు గాన పెరుగు-పెరువు-సాగెను-సావెను అని కాదు.

పదాది గ కారమునకు రాదు. గడ్డి-వడ్డికాదు. గాడిద-వాడిద కాదు.

10. ద్విత్వాక్షరములు గలవియు క్రొవడులు గలవియు తప్ప సంశ్లిష్టాక్షరములు గల పదములు తెలుఁగున లేవు.

ద్విత్వముం బొందు నక్షరములును - క గ చ జ ట డ త ద న ప బ మ య అ ల వ స ళ అనునవి మాత్రమే.

క్రొవడులు పదాదినే యుండును. ఇఁక నే యితర హల్లుతో సంయుక్తమైన హల్లును తెలుఁగున మొదట నుండదు సూత్రములవలన పద మధ్యావసానముల నుండిన నుండును. (చూడు 12 సూ)

క్రొద్దు-క్రుంకెను, క్రొత్త-క్రద్ద, కుత్తుక-క్రెంచెను మొ॥

11. పదమధ్యమందలి 'న ల డ ర' లు తమ పై యచ్చులం బాసి సంశ్లేషించును అవి తెలుఁగులు.

కినుక-కిన్క=కోపము, చిలుక-చిల్క, కలికి-కల్కి. వేడుక-వేడ్క, అడుగు-అడ్గు, బుడిపి-బుడ్పి, పెరుగు-పెర్గు, కూరుక-కూర్క మొ॥

12. బహువచనమున 'ండ్రు డ్లు ట్లు ళ్ళు' గలవి తెలుఁగులు

ఇవి యెట్లు వచ్చునో సూత్రములు రెండవ భాగము పుస్తకమునసే కలవు గదా! ఇట్లు సూత్రముల వలన సంశ్లిష్టాక్షరములు తెలుఁగున నేర్పఁబడును. కాని సహజముగా నుండవు.

గండఁడు – గండంద్రు, విలుఁకాఁడు-విలుకాంద్రు, వేట కాఁడు- వేటకాంద్రు, వాంద్రు వీంద్రు

ఆలు-ఆంద్రు, చెల్లెలు చెల్లెంద్రు, కోడంద్రు, మఱఁదెంద్రు

గుండు-గుండ్లు ఏఁడు-ఎండ్లు,

కొడవలి-కొడవండ్లు. రోకండ్లు, తిరుగండ్లు

అనఁటి-అనంట్లు. తేఁటి-తేంట్లు

మొసలి మొసళ్లు కొడవ్లు-రోకళ్ళు, పిడికిళ్ళు

గుమ్మడి-గుమ్మళ్ళు, త్రాడు-త్రాళ్ళు

ఊరు ఊళ్ళు, మొదలైనవి తెలుఁగులు

13, స్త్రీలింగములంగాక ప్రథమైక వచనమున "ఁడు-ము-వు" చేరని అకార ఉకారాంత పదములు తెలుఁగులు

గోడ-బల్ల-మేడ-గుడ్డ-అన్న-అయ్య-గ్రద్ది-కుక్క- మొ॥

తలుపు-జుట్టు-కట్టు-బొట్టు-ఇల్లు-పాలు వాము మొ॥

సంస్కృతమున అకార ఉకారాంతములకు "డు, ము, వు" చేరి తత్సమములగును.

పుంలింగము } అ రామ-రాముఁడు. కృష్ణుఁడు మొ॥
} ఉ-శంభు శంభుఁడు గురుఁడు గురువు

నపుంసకము, అ-వృక్ష-వృక్షము పర్వతము మొ॥

తెలుఁగున-కొమరుఁడు – చందురుఁడు-మగఁడు-మనుమఁడు తేఁడు-వేఁటకాఁడు-అటమటీఁడు ఇట్టివి కొన్నిమాత్రము "ఁడు"చేరునవి కలవుకాని పెక్కుపదములు 'ఁడు' చేరనివే కలవు

అల్లము-బెల్లము-బియ్యము-ఇల్లు కొద్దిగా మాత్రమే "ము" చేరిన తెలుఁగు పదములు కలవు తక్కినవన్నియు "ము" చేరనివే

14. ఆ - ఈ - ఏ నా - నీ - తా - మన మున్నగు వాని వలన నేర్పడు పదములు లెలుఁగులు.

ఆ-వలన — వాఁడు, వారు, అతఁడు, అది, అవి, ఆమె, అన్ని అందఱు మొ॥

ఈ-వలన.—వీఁడు, వీరు, ఈతఁడు, ఇది, ఇవి ఇన్ని, ఇందఱు మొ॥

ఏ-వలన.—ఎవఁడు, ఎవరు, ఏది, ఏవి, ఎవతె, ఎన్ని, ఎందఱు మొ॥

నా-వలన —నేను, మేము, నన్ను, మమ్ము, నాతో, మాతో మొ

నీ-వలన.— నీవు, మీరు, నిన్ను, మిమ్ము, నీతో, మీతో మొ॥

తా-వలన.—తాను, తాము, తమరు, తారు, తనతో, తమతో మొ॥

మన-వలన:—మనము, మనకు, మనతో, మొ॥

విభక్తులం జేర్చిన నెన్నియో రూపము లగును.

15. ఒకటి రెండు మూఁడు మున్నగునవి యాంధ్రులకుఁ దెలిసిన సంఖ్యావాచకములు లక్షవరకుఁ దెలుఁగులు.

ఒకటి, రెండు, మూఁడు, నాలుగు, పది, నూఱు, వేయి, పదివేలు మొ॥ లక్ష, కోటి, సంస్కృతములు.

ఔపవిభక్తికములు.

16 సమాసమందుఁగాని, ద్వితీయాది విభక్తులు చేరిన పుడుగాని కొన్ని నామములకు 'ఇ, టి, టి' అను ఔపవిభక్తికములు చేరును. అవి లెలుఁగులు.

ని, ను, ల, చేత మొదలైన నామ విభక్తులకు పూర్వ భాగమున సమీపమున చేరుటచే ఉపవిభక్తులయ్యెను ఉప విభక్తులే ఔపవిభక్తికములు.

ఈ ప్రత్యయములు సాధారణముగా నేకవచన మందే చేరునది.

17. ఊరు మొదలగువానికి 'ఇ' త్వము చేరును.

ఊరు ని (ఊరు పదమునకు ద్వితీయైక వచనము చేరినది)
ఊరు ఇ ని ('ఇ' చేరినది) ఊరిని.

విభక్తి	సమాసము
కాలు—కాలిని	కాలిగోరు
ప్రాను—ప్రానికి	ప్రానినీడ
నోరు—నోరితో	నోరికంపు
చోటు—చోటికి	అచ్చోటి పనులు మొ॥

18. గోయి మొదలైనవాని తుదివర్ణంబునకు "తి" ఆదేశముగా వచ్చును. ఆదేశముగావచ్చు పనుటచే అక్కడనున్న "యి" వర్ణస్థానమున "తి" వచ్చుననుట.

గోయి—కి. గోతికి (యి వర్ణమును గొట్టి "తి"వచ్చెను)

విభక్తి	సమాసము
చేయి - చేతిని	చేతిగోరు
నూయి - నూతితో	నూతినీరు
నేయి - నేతికి	నేతిముద్ద
వాయి - వాతికి	వాతిపండ్లు (నోటిపండ్లు)

19. 'టి' కొన్ని పదముల కాదేశముగను, కొన్నిటి కాగమముగను వచ్చును.

ఆదేశమునకు:—

విభక్తి	సమాసము
త్రాడు ని-త్రాటిని	త్రాటిముడి
కాడు-కి-కాటికి	కాటిపాగ
నోరు-కి-నోటికి	నోటిపండ్లు

రెండయొక్క-రెంటియొక్క-రెంటిపగ

మూఁడు-యొక్క-మూఁటియొక్క-మూఁటిపలుపులు మొ॥

ఆగమముగా వచ్చుటకు.-(అనఁగా ప్రక్కన వచ్చిచేరును)

అన్ని - ని - అన్నిటిని. ఎనిమిది - కి - ఎనిమిదిటికి. వేయి-తో - వేయిటితో. కొన్ని - కి - కొన్నిటికి మొ॥

20. 'టి' పరంబగునపుడు దానికి పూర్వమందున్న ఉత్వం బున కిత్వంబగు.

21. 'టి' వచ్చుచో కొన్నిపదములలో నాదేశాగమములు రెండు నుండును

ఆగమము—రెండు + టి ని

రెండిటిని (20 సూత్రప్రకారము 'డు' వర్ణము 'డి' ఐనది (పగలు + టిని-పగలిటిని (లు వర్ణము 20 సూ. ప్రకారము 'లి' ఐనది) మొదలు-టిని మొదలిటిని.

మూఁడు టని - మూఁడిఁటిని. నూఱిటిని మొ॥

ఆదేశము - రెండు - టిని - రెంటిని. (డు వర్ణమును నెట్టి 'టి' వచ్చెను)

పగటిని- మొదటికి మూఁటికి-నూటికి మొ॥ రెండు మొద లైన పదముల కాదేశాగమములు రెండు నుండెను. కాన రెండు విధముల వ్రాయవచ్చును.

22 'టి' వర్ణకము పరంబగునపుటు 'పు' వర్ణమునకును క్రిందు – మీఁదు – ముందు పదముల యంత్యవర్ణమునకును అత్వంబగును.

అప్పుడు—కి. అప్పటికి ('టి') ఆదేశముగా వచ్చినది. అప్పటికి ('ప్ప') వర్ణమునకు అత్వముఁరాఁగా 'ప్ప' అయ్యెను. ఎప్పుడు కి ఎప్పటికిని, ఇప్పటికిని మొ॥ : "అప్పుటికి-ఎప్పుటికి" ఇట్లు వ్రాయరాదు. · మాపు+టికి — మాపటికి —చేపటికి మొ॥ : క్రిందు-టి-కి క్రిందటికి (దువర్ణమునకు 'అ' చేరగా 'ద' అయ్యెను) : మీఁదటికి-ముందటికి

23 హ్రాస్వముమీది 'టి' వర్ణమునకు ముందు పూర్ణబిందువు బహుళముగా అగును.

బహుళ మనుటచే నిత్యవైకల్పిక నిషేధాదు లుండును.

ఎ. కన్ను మున్నగు పదములలో తప్పక బిందువు రావల యును : కన్ను—ని · క—టిని ('టి'అంత్యాక్షరమున కా దేశము) కంటిని ('క' హ్రాస్వముగాన పూర్ణబిందువు వచ్చి నది) ఇల్లు – టిని-ఇంటిని . పల్లు-టిని-పంటిని : మిన్ను-టిని- మింటిని మొ॥

బి. వైకల్పికముగా కొన్ని పదములలో బిందువువచ్చును. కొన్నిటికి – కొన్నింటికి. అన్నిటికి – అన్నింటికి.

సి. నిషేధము కొన్ని పదములలో అనఁగా పూర్ణబిందువు రాఁగూడదు

క్రిందటిని. : క్రిందటిని – మాపంటిని – మీదంటిని అన రాదు.

కొందఱు కొన్నిఁటికి-అన్నిఁటికి-ఇట్లు అర్థానుసార ముంచి వ్రాసెదరు అట్లు వ్రాయరాదు. టి' వర్ణకమునకు ముందు పూర్ణబిందువుండునుగాని అర్థబిందు వుండదు

24 ఔపవిభక్తికముల తృతీయాసప్తములకు అఁ' ప్రత్యయము బహుళముగా నాదేశంబగును

ఈ "అఁ" ప్రత్యయము "ఇతిటి' అను ఔపవిభక్తికముల మీఁదనే చేరునది.

సప్తమికి-ఇల్లు-అందు

ఇంటి-అందు (అందు అను సప్తమీ ప్రత్యయము పరమగు చుండ ంటి' వచ్చెను చూడు 23)

ఇంటి-అన్ (అందు-ప్రత్యయమును గొట్టి "అన్" వచ్చెను.

ఇంటఁ (అన్ ప్రత్యయముకాన 4 పా. 20 సూ,

వాఁడింటలేఁడు. బహుళముగాన, వాఁడింటియందు లేఁడు అనియు ననవచ్చును.

రవి మింటనుండెను-రవి మింటియందుండెను.

తృతీయకు—కన్ను-తో (తృతీయావిభక్తి,

కంటి-తో (ంటి-ఔపవిభక్తి వచ్చినది)

కంటి-అన్ (తో, అనుప్రత్యయముంగొట్టి అన్'వచ్చెను)

కంటఁ (4 పాదము 20 సూత్రప్రకారము సంధి)

వాఁడు నన్నుఁ గంటఁ జూడలేదు, బహుళముగాన

'కంటితో' అనియు ననవచ్చును.

గోటఁ బిమ్మెను. గొడ్డట నఱకెను చేతం జెయివ్రై చెనుమొ!

ఆ భ్యా స ము

1. తెలుఁగున నుండి సంస్కృతమున లేని వర్ణము లెవ్వి? దీని భావ మేము? 2. కకట కేఫము ఏ భాషం గఁలదు? ఏ భాషలో లేదు. 3. పదాది నుండని గకారము వకారమగును. దీనికి నాల్గు పదాలు వ్రాయుఁడు. 4. ఔపవిభక్తికము లేవి? రెండు వ్రాయుఁడు. 5. ఈ క్రింది వాక్యముల లోని తెలుఁగులం గారణము చెప్పి గుర్తింపుఁడు (ఏ) సూర్యుఁడు నిత్యము లోకోపకార కార్యములం బ్రవర్తిల్లును. (బి) మబ్బులు వర్షింప గుమ్మర్తు నరంట్లుచక్కఁగాఁ బెరిగెను. (సి) నేను నలుగురు విలుకాండ్లను కినుకతోఁ జంపితిని. (డి) కొన్ని గొడ్డండ్లఁ జేతనెత్తలేము. (ఇ) నూతిలో చేదత్రాడు వేయ తాలఁజాలఁడను. (ఎఫ్) గోట జిమ్మ వానిని గొడ్డంటఁ జిమ్మఁట్లు మెలంగరాదు. 6. కం॥ నీ పాదకమలసేవయు - నీ పాదార్చకులతోడి నెయ్యమును నిశాంతాపారభూతదయయును తాపసమందార నాకు దయ యీయఁగదే. ఇందలి సంస్కృతాంధ్ర పదముల గుర్తింపుఁడు.

---

11 పా ర ము

ద్రుతాగమము

ఈ పారముం జదువుటకు ముందు 6-వ పారము నందలి 7, 8, 9, 10 సూత్రములైన వచ్చి యుండనలయును.

1. షష్ఠీసమాసమునందు ఉత్వబుత్వముల కచ్చుపరమగు నపుడు ద్రుతాగమం బగును.

ప్రత్యయము దేనికి వచ్చునని చెప్పెదమో దాని కంత మున్నఁ జేరు ననుటను మఱువకుఁడు

రాజుయొక్క ఆనతి

రాజు ఆనతి (7 పాఠము 3 సూత్రము)

రాజు-న్-ఆనతి (రాజు-ఉకారాంతము గాన దీని కచ్చు పరమయినది గాన నడుమ 'న్' వచ్చెను.

రాజానానతి (4 పా. 2 సూ)

కృష్ణయొక్క అనుజుడు

కృష్ణు- అనుజుడు

కృ-ష్ణు-న్ అనుజుడు-కృష్ణుననుజుడు

విధాతయొక్క ఆజ్ఞ

విధాతృ ఆజ్ఞ

విధాతృ-న్ ఆజ్ఞ ('ఆజ్ఞ' అచ్చుపరమైనది. విధాతృ బుత్వాంతము కనుక ద్రుతము వచ్చెను) విధాతృనాజ్ఞ

సవితృయొక్క ఉదయము

సవితృ-ఉ ఉదయము - సవితృనుదయము

వీనిని విడదీయుచో ద్రుతముతో విడదీయరాదు.

రాజు నానతి, రాజ్ఞ ఆనతి అని విడదీయరాదు. రాజు+ఆనతి అని చెప్పవలయును.

2. ఉకారాంత తద్ధర్మవిశేషణమున కచ్చుపరంబగు నపుడు ద్రుతాగమం బగును

వచ్చు - వచ్చెడు - వచ్చెడి - ఈమూఁడు తద్ధర్మ విశేషణములు ఇందు ఉకారాంతములమాత్రమే తీసికొనవలయును

వచ్చు - అతఁడు - వచ్చున్ - అతఁడు - వచ్చునతఁడు.

వ్రాయి+అట్టివాఁడు

వ్రాయు - స్ - అట్టివాఁడు - వ్రాయనట్టివాఁడు.

చదివెడు+అంగన-చదివెడు నంగన.

చూచెడు+ఈతనిఁ-చూచెడు నీతనిఁ మొ।

ఇకారాంతమునకు ద్రుతాగమము లేమగాన 'చూచెడి నీతని' అనరాదు. వీనిని విడఁదీయునపుడును ద్రుతసహితముగా విడఁదీయరాదు.

వచ్చునతడు దీనిని, వచ్చు్ +అతఁడు అని విడఁదీయరాదు. వచ్చు+అతఁడు అనియే చెప్పవలయును.

వచ్చు్ -అతఁడు అనినచో వచ్చు్ అనునది 'సమాపక క్రియ అగును. అర్థముం బట్టి సమాపక క్రియగా విడఁదీయవలయునో ధాతుజ విశేషణముగా విడఁదీయవలయునో యెఱింగి పిదప విడఁదీయుఁడు.

3. వృత్తియం దాగమ ద్రుతమునకు స్వత్వము లేదు ఇచ్చట వృత్తియనఁగా సమాసమును తద్ధితమును గ్రహింపుఁడు. : చూచె్ పుస్తకము

చూచెను బుస్తకము. ఇది సమాసముకాదు. కాన ద్రుతమునకు స్వత్వారూపము వచ్చినది సమాసమందైనచో (సూత్రము వలన వచ్చు ఆగమద్రుతములకు స్వత్వారూపముండదు.

4. సమాసములందు i ఉకారాంత స్త్రీసమంబులకును ii పు, ంపు లకును పురుషసరళంబులు పరంబులగునపుడు ద్రుతాగమంబగును.

స్త్రీసమము లనగా 'ఁడు ము వు' ప్రత్యయములు చేరక ప్రథమైక వచనాంతము లగు తెలుఁగు పదములు.

అలరు-చిగురు తలుపు-మంచు ఆకు-తోట-కాకి-గది-గేదె మొదలైనవి స్త్రీసమంబులు.

ఉకారాంతము లగు స్త్రీసమములనే యీ సూత్రమందు గ్రహింపవలయు. అట్టివానికిని 8 పా-3 సూత్ర ప్రకార మాగ

మంబైన పు-ంపు లకును పరుషములు గాని సరళములు గాని పరమైనచో ద్రుతాగమంబగు

స్త్రీ సమంబులకుఁ బరుషములు పరమైన —

ఉ చిగురు+గొమ్మ-చిగురు+ఁ+గొమ్మ (చిగురు ఉకారాంత స్త్రీసమము. దీనికి 'గొ' అను పరుషము పరమగటచే ద్రుతము వచ్చెను)

చిగురుఁ గొమ్మ (6 పా. 7 సూ. సరళాదేశము)

i చిగురుఁ గొమ్మ (6 పా. 8. సూ. అఆసున్న)

ii చిగురుం గొమ్మ (6 పా. 8 సూ. పూర్ణబిందువు)

iii చిగురు న్గొమ్మ (6 పా. 8 సూ. పంక్లేషము)

3. వ సూత్రప్రకారము "చిగురును గొమ్మ" అనరాదు. 6 పా. 8 సూత్రమువ ప్వత్వము వచ్చుచుండఁగా సమాసములలో రాదని చెప్పితిమి.

5. ఆగమ ద్రుతమ్మును పంక్లేషమున మీఁదివాల్లుతోఁ గలుపక విడిగా వ్రాయరాదు.

చిగురుఁ గొమ్మయని వ్రాయరాదు. వ్యస్తపదములలో వ్రాసినను సమసించిన పదములలో వ్రాయరాదు.

చ — ముద్దు చెక్కిలి

ముద్దు - న్ - చెక్కిలి - ముద్దుఁ జెక్కిలి ముద్దుం - జెక్కిలి ముద్దుజ్జెక్కిలి.

త — ఆకు-తోఁట
ఆకు -ఁ -తోఁట
ఆకుఁ దోఁట
ఆకుందోట
ఆకున్దోఁట

వ — సాగను-పువ్వులు — సాగనుఁ బువ్వులు-సాగనుం బువ్వులు-సాగను న్బువ్వులు.

స్త్రీసమములకు సరళములు పరమైనచో-

తళుకు-గజ్జెలు. తళుకు. క్-గజ్జెలు (ద్రుతాగమము 4సూ)

పూర్ణబిందువు	తళుకుం గజ్జెలు	(ఆ. 9 సూత్రము)
సంశ్లేషము	తళుకు న్గజ్జెలు	
లోపము	తళుకు గజ్జెలు	

3-వసూత్రప్రకారము తళుకును గజ్జెలు అనరాదు.

జ — పూవు-జొంపము.

పూవున్ - జొంపము - పూవుంజొంపము (నిండుసున్న) పూవున్జొంపము (సంశ్లేషము) పూవుజొంపము (లోపము)

ద — కన్ను-దోయి, కన్నుందోయి, కన్నున్దోయి, కన్నుదోయి.

బ — ముద్దు - బిడ్డలు-ముద్దుంబిడ్డలు-ముద్దున్బిడ్డలు-ముద్దు బిడ్డలు.

పు, ంపు లకు పరుషములు పరమైనపుడు :—

గండము కొండ

పు	ంపు
గండపు-కొండ	గండంపు-కొండ (8పా 3సూ)
గండపు-క-కొండ	గండంపు-క-కొండ (ద్రుతాగమము -4 సూత్రప్రకారము)
(అర్ధబిందువు)	గండపుఁగొండ — గండపుఁగొండ (6 పా. 7, 8 సూ.)
(పూర్ణబిందువు)	గండపుంగొండ గండంపుంగొండ
(సంశ్లేషము)	గండంపు న్గొండ గండంపు న్గొండ

చ— తాంబూలము – చాఱు

తాంబూలపు–చాఱు తాంబూలంపు–చాఱు

8 పా. 3 సూ.

తాంబూలపు – న్‌చాఱు—తాంబూలంపు – న్‌ – చాఱు

(అఱసున్న) తాంబూలపుఁ జాఱు తాంబూలంపుఁ జాఱు

(6 పా. 7, 8 సూ,)

(నిండుసున్న) తాంబూలపుంజాఱు తాంబూలంపుంజాఱు

సంశ్లేషము) తాంబూలపున్జాఱు తాంబూలంపున్జాఱు

త— కుందనము – తళుకు

కుందనపు - తళుకు కుందనంపు-తళుకు

కుందనపు న్‌-తళుకు కుందనంపు–న్‌–తళుకు

(అఱసున్న) కుందనపుఁ దళుకు కుఁదనంపుఁ దళుకు

(నిండుసున్న) కుందనపుం దళుకు కుందనంపుం దళుకు

(సంశ్లేషము) కుందనపు న్దళుకు కుందనంపు న్దళుకు

ప— సరసము – పలుకు

సరసపు – పలుకు సరసంపు పలుకు

సరసపు- న్‌– పలుకు సరసంపు-న్‌-పలుకు

(అఱసున్న) సరసపుఁ బలుకు సరసంపుఁ బలుకు

(నిండుసున్న) సరసపుం బలుకు సరసంపుం బలుకు

(సంశ్లేషము) సరసపు న్బలుకు సరసంపు న్బలుకు.

పుంపులకు సరళములు పరమైనచో

గ— సింగము – గద్దె

సింగపు–గద్దె సింగంపు గద్దె (8పా. 3సూ)

సింగపు-క్-గద్దె సింగంపు-క్-గద్దె (II పా. 4 సూ.)
(నిండుసున్న) సింగపుంగద్దె సింగపుంగబ్బె (6 పా. 9 సూ.)
(సంశ్లేషము) సింగపున్గద్దె సింగంపున్గద్దె
(లోపము) సింగపుగద్దె సింగంపుగద్దె.

జ— ముత్తెము జాలరుల్
ముత్తెపు - జాలరుల్ ముత్తెంపు - జాలరుల్....
ముత్తెపు క్-జాలరుల్ ముత్తెంపు క్ జాలరుల్
(నిండుసున్న) ముత్తెంపు జాలరుల్ ముత్తెంపుంజాలరుల్
(సంశ్లేషము) ముత్తెపున్జాలరుల్ ముత్తెంపున్జాలరుల్
(లోపము) ముత్తెపు జాలరుల్ ముత్తెంపు జాలరుల్

ద— తేగము- దారి
తేగపుందారి తేగంపుందారి
తేగపున్దారి తేగంపున్దారి
తేగపుదారి తేగంపుదారి.

బ— దంతము-బరణి
దంతపుంబరణి దంతంపుం బరణి
దంతపుం బరణి దంతంపు బరణి
దంతపు బరణి దంతంపు బరణి.

కొందఱు దంతఁపు బరణి అని వ్రాసెదరు. అది తప్పు. 'పు' వచ్చును. లేక 'ంపు' వచ్చును. కాని 'ఁపు' రాదు. కనుక అట్లు వ్రాయ కూడదు.

6. i ఉకారాంత స్త్రీ నపుంబులకును ii పుం పు లకును iii అకారాంత గుణవాచకంబులకును 'తనము' పరంబగు నపుడు ద్రుతాగమం బగును.

నల్ల, తెల్ల, పచ్చ, ఎఱ్ఱ, తియ్య, పుల్ల, చక్క- మొదలై నవి అకారాంత గుణవాచకములు.

తనము. ఇదియొక తద్ధిత ప్రత్యయము. ఇది చేరిన పదము విశేష్యమగును.

i ఉకారాంత స్త్రీసమములకు తనము పరమైన —

సొగసు — తనము, సొగసు-ఁ-తనము, సొగసుఁదనము (6 పా. 7, 8, సూ) సొగసుందనము, సొగసున్దనము. ఇఁక, సొగసునుదనము, సొగసుఁదనము అని వ్రాయరాదు. (3 సూ.)

ii పు-ంపు లకు తనము పరమైన. —

సరసము + తనము

సరసపు-తనము సరసంపుతనము. (8 పా. 3 సూ.)

సరసపు-ఁ-తనము సరసంపు-ఁ-తనము

సరసపుఁదనము సరసంపుఁదనము (6 పా. 7, 8 సూ.)

సరసపుందనము సరసంపుందనము

సరసపున్దనము సరసంపున్దనము

iii అకారాంత గుణవాచకములకు తనము పరమైన:

నల్ల-తనము, నల్ల-ఁ-తనము, నల్లఁదనము, నల్లందనము, నల్లన్దనము, తియ్యఁదనము, తియ్యందనము తియ్యన్దనము మొ॥

7. సమాసమున మఱొకపదము పరమగుచుండ ప్రాఁతాదుల తొలి యచ్చుమీఁది వర్ణమ్ములకెల్ల లోపంబు బహుళంబుగా నగును.

ప్రాఁత-లేత-పూవు-కొను-వేగ్ర-మీఁదు-ఆవు-నాము - చెన్ను-పొన్ను-కెంపు ముందు-క్రొత్త మొ॥ ప్రాఁతాదులు. వీని యుదాహరణములు పారము తుదివఱకు నుండును.

ప్రాఁత - ఇల్లు

ప్రా-ఇల్లు. (ప్రాఁత అను శబ్దమున మొదట నున్న అచ్చు ప్రా అను వర్ణములోని ఆకారము. దానిపై నున్న వన్నియు లోపింప ననుటచే (ఁత) అరసున్నయు తకారమును లోపించెను. అంతట నిట్లే యెఱుంగుఁడు

ప్రా-య్-ఇల్లు (1 పా. 8,7 సూత్రముల ప్రకారము 'య్' కారము వచ్చెను. ప్రా. యిల్లు)

బహుళంబుగా లోపించుననుటచే లోపింపక 'ప్రాఁత యిల్లు' అనియు ననవచ్చును.

8. ప్రాఁతాదుల ఆద్యక్షర శేషమునకు పరుషములు పరమైన ద్రుతాగమం బగు.

ప్రాఁత+తెనుఁగు ప్రాఁతతెనుఁగు అనియు ననవచ్చును. (6 పా. 6 సూ. బహుళమనెంగాన లోపింపనపుడు)

లోపించుచో?—ప్రాఁత+తెనుఁగు

ప్రా+తెనుఁగు ('ప్రా' అను ఆద్యక్షరము మిగిలెను)

ప్రాట్+తెనుఁగు (4 సూ)

ఇపుడు ద్రుతసంధి. 6 పా 7 సూత్రమువచ్చి ప్రాట్-డెనుఁగు అగును. పిదప 6 పా 8 సూత్రము వచ్చును కాని, దీర్ఘము మీఁద ద్రుతము నిండుసున్నకాదు (6పా. 11 సూ.) అనుట వలన ప్రాండెనుఁగు-అనరాదు.

9. ఆద్యక్షర శేషమునకు వచ్చు ఆగమద్రుతము సంశ్లేషముం బొరయదు. సంశ్లేషమనుటచే మీఁది హల్లుతో కలిపి వ్రాయుటయు కలుపక వ్రాయుటయు రెండురూపములు గ్రహింపవలసియుండ నీ సూత్రమట్టి రూపములుండ వనుచున్నది, కనుక 'ప్రాట్‌డెనుఁగు' అనరాదు. 3 సూత్ర ప్రకారము 'ప్రానుడెనుఁగు' అనియు ననరాదు.

సారాంశము. 6 పా. 8 సూత్రమువలన ద్రుతమునకు i ఖండబిందు ii పూర్ణబిందు iii స్వత్వ iv సంశ్లేషములు వచ్చుచుండఁగా, ఈ పాఠమందలి 3 సూత్రముచే స్వత్వము రాదనియు, 6 పా. 11 సూత్రముచే పూర్ణబిందువు రాదనియు ఈ 11 పాఠమందలి ఈ 9-వ సూత్రముచే సంశ్లేషము రాదనియు నిషేధించితిమి. ఇఁక మిగిలిన ఖండబిందువు మాత్రమే వచ్చి ప్రాఁదెనుఁగు అని అగును.

కాఁగా, i ప్రాఁత తెనుఁగు, ii ప్రాఁదెనుఁగు. ఈ రెండు సూపములు తేలినవి ఎట్లయిన వ్రాయవచ్చును.

'ఆద్యక్షర శేషమునకు వచ్చు' అనుటచే,

ఆద్యక్షర శేషములు కావు గాన 'వాని న్జూచితి, సింగపు న్గద్దియ, సొగసున్దనము' అని యగును.

లేఁత+చిగురు : లేఁత చిగురు-అనియే యుండవచ్చును. లేదా ఆద్యక్షర శేషమైనచో – లేఁత-చిగురు.

లే-చిగురు ('లే' పైనున్న ఏకారము తర్వాతనున్న వర్ణమును లోపించునుగాన అటనున్న, 'త' వర్ణము లోపించెను.)

లే ్ చిగురు (8 సూ)

లే ఁజిగురు (6పా. 7, 8 సూ) అగును.

లేను జిగురు (11 పా. 3 సూ)
లేనిగురు (11 పా. 9 సూ) } అనరాదు
లేంజిగురు (6 పా. 11 సూ)

పూవు+పానుపు. పూవు-పానుపు ('వు' లోపింపనవుడు అల్లేయుండఁగా

'పూవు'ఉకారాంత స్త్రీసమముగాన 4 సూత్రము వచ్చి పూవు-్ పానుపు అనియుండ,

పూవుఁ బానుపు
పూవుం బానుపు } 6 పా. 7, 9 సూత్రములువచ్చుటచే.
పూవున్బానుపు

ఆద్యక్షర శేషము గాదు గాన పూవున్బానుపు అనవచ్చు. 9 సూత్రము పట్టదు.

ఆద్యక్షర శేషమైనచో — పూ + పానుపు (7 సూ) పూ-న్ పానుపు (8 సూ) ద్రుతాగమము. ఇపుడు ద్రుత సంధి వచ్చి (6 పా. 7, 8 సూత్రములు)

పూఁబానుపు అగును తక్కిన రూపములు కావు

కొను-తీగ 'ను' లోపింపనపుడు 'కొను తీఁగ' అని యుండ, కొను ఉకారాంత స్త్రీసమముగాన 4 వ సూత్రము వచ్చి, కొను-న్-తీఁగ అని కాఁగా కొనుఁదీఁగ, కొనుందీగ, కొనుద్దీగ 6. పా. 7, 8 సూత్రములు వచ్చును.

'ను' లోపించినచో—కొ - తీఁగ (7 సూత్రప్రకారము లోపము) కొ - న్ - తీఁగ (8 సూత్ర ప్రకారము) కొఁదీఁగ (6 పా. 7, 8 సూత్రములు)

వేగ—పోక 'గు' లోపింపనపుడు వేగు ఉకారాంత మగును కాన 4 వ సూత్రమువచ్చి, వేగు న్ - పోక వేగుఁ బోక, వేగుంబోక - వేగున్బోక, ఇపుడు ద్రుతసంధి 6 పా. 7, 8 సూత్రములు వచ్చి,

'గు' లోపించనచో - వే - పోక, వే - న్ పోక (8 - సూ) వేఁబోక (6 పా 7 - 8 సూ)

7 వ సూత్రమున బహుళము గాన మీఁదు నుండి నిత్య లోపము.

మీఁదు - కడ మీ - కడ (7 సూ) మీ - న్ - కడ మీఁగడ (6 పా 7, 8 సూ)

ఆవు - పోతు ఆ - పోతు (7 సూత్రమున బహుళ మనుటచే నిత్యముగా లోపము వచ్చును)

ఆ - న్ పోతు (8 సూ) ఆఁ బోతు (6 పా. 7-8 సూత్రములు.)

సాము - పాలు సా పాలు (7సూ) సా - న్ పాలు (8సూ) సాఁ బాలు (6 పా. 7, 8 సూ)

చెన్ను - ఎఱ్ఱని అని సమాసమందర్థము

చెన్ను-కలువ-చె - కలువ - 7 సూత్రప్రకారము లోపము నిత్యము) చె - న్ - కలువ (8 సూ)

ఇపుడు 6 పారము 7-8 సూత్రములు వచ్చుచుండగా 10 "అఁట - ఇ-క చుఁడు" లలోఁ దప్ప పదము మొదటి హ్రస్వము మీఁద అఱసున్న యుండదు.

చె గలువ (అని 6 పారము 8 సూత్ర ప్రకారము అఱ సున్న వచ్చుచుండ ఈ 10 సూత్రమువలన అఱసున్న రాదంటిమి. అఁట, ఇఁక, చుఁడు, అను మూఁడు పదముల లోనే మొదటి హ్రస్వముమీఁద అఱసున్న యుండునది. 'చెఁగలువ' అనినచో చె హ్రస్వముగాన దానిమీఁద అఱ సున్న యెట్లుండును? కనుక అఱసున్న లేదు. 3-వ సూత్రము వలన 'చెనుగలువ' అని కాదు 9 సూత్రమువలన 'చెన్గలువ' అని కాదు ఇఁక మిగిలినది పూర్ణ బిందువే వచ్చును. ఈ మాట మఱువకుడు. చెంగలువ అని సూత్ర మగును.

పొన్ను-తామర: పొ-తామర (7 సూత్రము-నిత్యలోపము)

పొ - ఱ తామర (8 సూ)

పొందామర. (6 పా. 7-8 సూత్రములు)

ద్రుత సంధి వచ్చి—పొఁదామర అనికాదు (10 సూ)

పొనుదామర అనికాదు (3 సూ)

పొన్దామర అనికాదు (9 సూ)

కెంపు - కేలు

కె - కేలు (7 సూత్రము వలన 'కె' అను ఎకారముపై నున్న వన్నియు లోపింపవలయుఁగాన 'ంపు' లోపించెను.)

కె - ఱ కేలు (8 సూ)

కెంగేలు (6 పా. 7. 8 సూత్రములు)

కెఁగేలు కాదు (10)

కెనుగేలు కాదు. (3 సూ) కెన్గేలు కాదు (9 సూ)

ముందు-కురులు. ము-కురులు (7 సూత్రమున "ందు" లోపించును. ము - ఱ - కురులు (8 సూ)

ముంగురులు (6 పా. 7. 8 సూ.)

ముఁగురులు - మునుగురులు - మున్గురులు అనరాదు.

క్రొత్త - చెమట - క్రొ - చెమట (7 సూ) క్రొ - ఱ చెమట (8 సూ) క్రొంజెమట (6 పా. 7. 8. సూ)

క్రొంజాయ - క్రొందమ్మి - క్రొంబొగ మొ.

11. ఆద్యక్షర శేషమగు క్రొత్తశబ్దమునకు కొన్ని యెడల పరమైన మాల్లునకు ద్విత్వము వచ్చును.

క్రొత్త - మావి

క్రొ-మావి (క్రొ - మాత్రము శేషించెను. ఇదె ఆద్యక్షర శేషమగు క్రొత్త శబ్దము.)

క్రొమ్మావి (పరమైన మాకు ద్విత్వము వచ్చినది)
క్రొత్త - నన - క్రొ - నన. క్రొన్నన
క్రొత్త - కారు - క్రొ - కారు - క్రొక్కారు
క్రొత్త - క్రొ - తావి - క్రొత్తావి
క్రొత్త - ముడి - క్రొ - ముడి - క్రొమ్ముడి
క్రొత్త - విరి - క్రొ - విరి - క్రొవ్విరి
క్రొత్త-నెత్తురు క్రొ - నెత్తురు - క్రొన్నెత్తురు మొ.

12 ప్రాఁతాదులు గాక తదితరంబులు కొన్నిశబ్దంబు లాద్యక్షర శేషంబులై ద్రుతాగమంబుం బొందును.

పది - తొమ్మిది
ప - తొమ్మిది (ఆద్యక్షర శేష మయ్యెను)
ప - ఱ - తొమ్మిది (ద్రుతాగమంబు)
పందొమ్మిది (ద్రుతసంధి)
తొమ్మిది - పది
తొ - పది, తొ - ఱ పది - తొంబది మొ!

13. ప్రాఁతాదులు గాక తదితరంబులకు నాద్యక్షర శేషమ్ము లకు పరమైన హల్లు ద్విత్వముం బొందును.

నిండు - నెఱ. ని - వెఱ, నివ్వెఱ.
నెఱ - మది—నె మది—నెమ్మది.
చల్ల - నీళ్ళు—చ - నీళ్ళు - చన్నీళ్ళు.
వేఁడి - నీళ్ళు - వే - వేన్నీళ్ళు.
కొన్ని - నాళ్ళు—కొ - కొ-న్నాళ్ళు - కొన్నాళ్ళు.
రెండు - నాళ్ళు—రె - నాళ్ళు-రెన్నాళ్ళు.
మూఁడు - నాళ్ళు - మూ-నాళ్ళు-మూన్నాళ్ళు. మొ!

అభ్యాసము

1. ద్రుతాగమము మనకెప్పుడు? 2. కృత్తియం దాగమద్రుతమునకు స్వత్వము లేదు. దీనికొక యుదాహరణము వ్రాయుము. 3. ద్రుత మెప్పుడు నిండుసున్న కాదు? ఎప్పుడు సంశ్లేషము కాదు? సోదాహరణముగా వ్రాయుము. 4. ద్రుత మెప్పుడు అటుసున్న కాదు? రెండుదాహరణము లిమ్ము. 5. పుర్వ్యశ్చాన పు—అగుటయా, పూర్వాశ్చాన పు. కాకపోవుటయా? 6. సకారణముగా వివరింపుడు. i మావూందొటలో చెఱకల్వలు గలవు. ii పాన్దామరలు కెంపుకలం గోసితి. iii వచ్చితిడు చిగురు గొమ్మ ఒట్టి సొగసుఁ బువ్వులు గోసెను. iv సింగపుర గద్దియ దంతపుబొగ్గి గలదు. 7. i రాజు నాతిం బూని చదువు నాతినిం బట్టు కొంటిని. ii తొంబోలపుంజాఱులఁ జెక్కుటద్దములు వెలిగె. iii తళుకుం గజెల ముద్దు బిడలు చిందులు ద్రొక్కిరి. iv ఆంబోతు క్రొమ్మావి కొమ్మలు విఱిచెను. ఇందలి సమాస సంధుల సనూత్రముగా వివరింపుడు. 8. ద్రుత మెప్పుడు సంశ్లేషముం బొరయును? ఎప్పుడు పొరయదు. సోదాహరణముగా వ్రాయుడు.

---

12 పారము

ఆమ్రేడితసంధి

4 – 6 – పారములలోఁ గొన్ని ఆమ్రేడిత సంధుల వ్రాసితి. మఱికొన్నింటి వ్రాసెద.

1. ఆమ్రేడితము పరంబగు నపుడు మధ్యమ పురుషమున వచ్చు ప్రార్థనార్థక ప్రత్యయము లగు 'ము' – 'డు' లకు లోపము విభాష నగును.

ఉండుము + ఉండుము (ప్రార్థనార్థక మధ్యమ పురుషైక వచనము) ఉండు + ఉండుము ('ము' లోపము)

i ఉండుండుము.

ము లోపము కానిచో,

ఉండుము + ఉండుము ii ఉండు ముండుము అగును. రెండు విధముల వ్రాయవచ్చును.

చదువుఁడు + చదువుఁడు (ప్రార్థనార్థక మధ్యమబహు వచనము)

i చదువు చదువుఁడు (ఁడు లోపము) } రెండువిధముల
ii చదువుఁడుచదువుఁడు (ఁడులోపింపనివో } వ్రాయవచ్చును.

2. ఆమ్రేడితము పరమగు నపుడు రమ్మ్ - లెమ్మ్ - పొమ్మ్‌లు వికల్పముగా నాద్యక్షర శేష దీర్ఘములం బొరయును.

మొదటి పదము ఆద్యక్షరము శేషించుటయు, శేషించిన దానికి దీర్ఘము వచ్చుటయు రెండుం జరుగ వలయును. లేదా రెండుం జరుగరాదు.

రమ్మ్ - రమ్మ్ - ర - రమ్మ్ (ఆమ్రేడితము పరమగుటచే మొదటిపదమున "ము" లోపించెను రా రమ్మ్ (శేషించిన దానికి దీర్ఘము వచ్చెను)

ఆద్యక్షర శేషము కానిచో 'రమ్మ్ రమ్మ్' అనియే యుండును.

పొమ్మ్ + పొమ్మ్ — { పో పొమ్మ్ / పొమ్మ్ పొమ్మ్ }

లెమ్మ్ - లెమ్మ్ — { లే లెమ్మ్ / లెమ్మ్ లెమ్మ్ }

3. ఆద్యక్షరము దీర్ఘముం బొందిన పిదప ఆమ్రేడితమ్మును ఆద్యక్షర శేషదీర్ఘముల వికల్పముగాఁ బొరయును.

లే - లెమ్మ్మ (లే అనునది 2-వ సూత్రమువలన నయ్యె)

లే లే (ఆమ్రేడితమును అనఁగా రెండవ లెమ్మ్మ అను నదియు ఆవ్యక్షరమూ మిగుల, దీర్ఘముం బొందెను

లే లెమ్ము-(వికల్పముగాన లెమ్మ్మ అనునది అట్లైయుండును.)

రా-రమ్మ్మ-రారా రా రమ్మ్మ-పో పొమ్మ్మ-పో పో.

4. ఆమ్రేడితము పరంబగు నపుడు కడాదుల తొలి యచ్చు మీఁది వర్ణంబుల కెల్ల అకారాంత మగు ద్విత్వటకార మాదేశంబగును.

ట్ట—ఇది అకారాంత మగు ద్విత్వటకారము.

కడ-ఎదురు-కొన-చివర తుద-తెన్ను - తెరువు నడుము-పగలు-పిడుగు-బయలు-మొదలు మొదలైనవి కడాదులు.

మిక్కిలి యను నర్థమం దీ యామ్రేడితము వచ్చును.

కడ + కడ - క - కడ కట్ట - కడ. : ('డ'ను పోఁగొట్టి "ట్ట" వచ్చెను.) . కట్టకడ - మిక్కిలి చివర అని అర్థము. ఎదురు + ఎదురు - ఎ ఎదురు

ఎ ట్ట - ఎదురు 'ఎ' ఇది తొలియచ్చు దీనిపైనున్న వర్ణం బుల నెల్ల అనఁగా 'దురు'అను వర్ణములను గొట్టి "ట్ట" వచ్చెను.

ఎట్ట యెదురు (సంధిలేదు గాన యకారాగమము)

కొన + కొన కొట్టకొన : చివర + చివర - చిట్టచివర.

తుద + తుద - తుట్టతుద ; తెన్ను + తెన్ను - తెట్ట తెన్ను తెరువు + తెరువు - తెట్ట తెరువు ; నడుము + నడుము-నట్టనడుము, పగలు + పగలు - పట్టపగలు; పిడుగు + పిడుగు - పిట్టపిడుగు, బయలు + బయలు - బట్టబయలు, మొదలు + మొదలు - మొట్టమొదలు.

అభ్యాసము

1. ఆక్రమేడిత మనఁగా నర్థమేమి? 2. కిరాదులెవ్వి? 3. ద్విత్వ టకార మెప్పుడు రచ్చును ఏపదములకు? 4. i కారమ్మ. ii మొట్ట మొదలు. iii చదువు చదువుఁడు. iv ఆహాహా - ఈసంధు లెట్టియ్యెనో సనూత్రముగా వ్రాయుఁడు. 5. ఇందుల సంధుల సనూత్రముగా వివరింపుఁడు - ఇంటింట టపాకాయలు మ్రోగుచుండెను. తుట్టతుదకు రాకాయనెను. బొకార పట్టఁగలే దొంగతనమా?

---

13 పాఠము

అజంతములు తత్సమము లగు పెట్లు?

1. సంస్కృత మందలి ప్రాతిపదికమునకు తెలుఁగు ప్రత్యయము చేరఁగా నది తత్సమమగును (ప్రాకృతసమము నట్లుండఁదు)

2. డు - ము. వు - లు - ప్రథమావిభక్తి
నిన్ - నున్ - లన్ - ద్వితీయావిభక్తి
చేత - చేన్ - తోడ - తో - తృతీయావిభక్తి
కొఱకున్ - కై - చతుర్థీవిభక్తి
వలనన్ - కంటెన్ - పట్టి - పంచమీవిభక్తి
కి - కు - యొక్క - లో - లోవల - షష్ఠీవిభక్తి
అందు - న - సప్తమీవిభక్తి

3. విభక్తిని ప్రత్యయ మందురు.
ప్రథమావిభక్తి అనినను, ప్రథమాప్రత్యయమునిననుఒక్కటే.

4. అచ్చుతోఁ గూడని ద్రుతము ద్వితీయార్థమున వచ్చును.
ని - ఇది అచ్చుతోఁ గూడని ద్రుతము.
గోడ చూచితి - కాకి కొట్టితి.

'ని-ను-ఁ' ఈమూఁడు రకములు ద్వితీయార్థమున వచ్చు నని సారము.

ని-ను-ఇవి ద్రుతసూపము లే. అనఁగా "ఁ" ఈ నకార ము, ఇ-ఉ, లను అచ్చులోఁగూడి "నిఁ, నుఁ" అయినది ఇవి ద్రుతములని స్పష్టముగాఁ దెలియుటకై "నిఁ-నుఁ"అని చెప్పు చుంటిమి. ' రామునిఁ గంటిని, కలమునుఁ గొంటిని నొ॥

5. అంతఁ మున్నగు నవ్యయముల మీఁదను, చేతఁ-తోడఁ-గొఱకుఁ-చుఁ మున్నగు ప్రత్యయముల మీఁదను కలదియు, చేయు నతఁడు, సరసపుఁ బలుకు మున్నగు స్థల ముల సూత్రముల వలన నాగమముగా వచ్చినదియు, ద్రుతము తక్కిన స్థలముల కేవలము శబ్దముపై మాత్రముండు నకా రము ద్వితీయా ప్రత్యయము.

ఁ-ఈ ద్వితీయా ప్రత్యయము గూడ ద్రుతమే సుమీ!

6. ఇ ఈ ఐ అంతముల మీఁద 'నిఁ కిఁ' చేరును. తక్కిన అజంతములమీఁద 'నుఁ కుఁ' చేరును. డుమంతములకు 'నిఁ' చేరును. . ఇందువలన 'నిఁ' చేరు నామములకు, 'నుఁ' చేరదనియు, 'కిఁ' చేరు నామములకు 'కుఁ' చేరదనియు, తెలిసికొంటిరి గదా.

'ఁడు' చేరఁ దగిన దానిని డుమంతము అందురు. 'రాము' ఇది డుమంతము కాన 'రామునిఁ' అగును. 'రామునుఁ' అనరాదు.

'నీ మీ' లకు మాత్రము 'కుఁ' చేరును.

నికు—మీకు. నికి—మీకి అనరాదు.

7. 'ఁడు, ము, వు, నిఁ, నుఁ, కిఁ, నఁ, ఇవి యేక వచ

నములు. ఈ ప్రత్యయము లున్న పదము లేక వచనాంతములే కాని బహువచనాంతములుకావు.

వారిన్, వారికిన్, వీరికిన్ మున్నగునవి బహువచనాంతములు. సర్వనామములు వీనిపై మాత్ర మాప్రత్యయములు చేరియున్నవి.

ఇకారమునకు పరమగుటచే 6 సూత్రప్రకారము 'నిన్ – కిన్' చేరును.

8. లు-లన్ ఇవి బహువచనములు.

9. తక్కిన తృతీయాది ప్రత్యయములు ఏకవచనమందును, బహువచనమందును వాడంబడును

తక్కిన అనుటచే 7, 8 సూత్రములలోనివి గాక తక్కిన విభక్తులు

10. బహువచనమున తృతీయాది ప్రత్యయములకు పూర్వము "ల" ఆగమము నిత్యముగా నగును. ఈ "ల" బహుత్వమును సూచించును, గోడలచే-గోడలకు-గోడలవలన

11. కు వర్ణకము పరమగునపుడు పూర్వమందున్న ఉత్వ బుత్వములకు "న" ఆగమమగును.

కలము – కు (కు – అను ప్రత్యయమునకు పూర్వము "ము" లోని ఉత్వమున్నది) కలమునకు.

విధాతృ—కు (కు వర్ణమునకు పూర్వము బుత్వమున్నది) విధాతృనకు.

బహువచనమున తప్పక "ల" ఆగమ మగుంగాన 'కు' వర్ణకమున కెప్పుడును "ల" లోని అకారమును పూర్వమందుండుటచే "న" ఆగమ ముండదు.

12 అందు వర్ణకము పరంబగునపుడు పూర్వమందున్న ఉత్వ బుత్వములకు ను ఆగమంబు నిత్యముగా నగును

విష్ణు-అందు-విష్ణు - ను - అందు = విష్ణునందు విధాతృ - అందు విధాతృ-ను-అందు-విధాతృనందు మొ

13 అందు వర్ణకము పరంబగునపుడు 'ము-వు లకు 'ను వర్ణము విభాష నాగమం బగును

వనము+అందు — వనము + ను + అందు వనము నందు ను రానిచో వనమందు అనియు ననవచ్చును

చెఱువు+అందు చెఱువు+ను+అందు = 1 చెఱువు నందు ను రానిచో 11 చెఱువందు అనియు నగును

14 ఉకారాంత జడమునకు 'న' చేరును వనము-న- వనమున కలమునన్ మొ

15 డుమంతమునకు ద్వితీయాద్యేకవచనము పరమగునపుడు 'ని' ఆగమము బహుళముగా నగును

డు చేరదగిన రూపము డుమంతము రాము - సోము మొ రాము + చేత- రాముచేత ని చేరనిచో -రాము చేత అనియేయుండును బహుళమనుటచే కి చేరునపుడు నిత్యముగా ని రావలెను రాము-కి-రామునికి -సోమునికి- మొ

కు చేరుచో 'ని రాదు 11 సూత్ర ప్రకారము నవచ్చును

రామునకు కృష్ణునకు మొ

16 పదాంతమందలి ప్రత్యయముంబట్టి విభక్తిం తెలిసికొనుము విభక్తి యెప్పుడును పదాంతమందేయుండును కాన

తుది నున్న ప్రత్యయముంబట్టి ఫలానా విభక్తి అని తెలిసి కొనుడు

రామునికి—కి షష్ఠి కాన ఇది షష్ఠ్యంతము

17 తత్సమమూలమునకు విభక్తులం జేర్చిన తత్సమపద మగును

లెలుఁగు విభక్తులు చేరిన పిదప నది తత్సమము లేక తత్సమ శబ్దము అనంబడును ప్రత్యయము చేరుటకు సంసిద్ధ మైన రూపమును తత్సమ మూల మంటిమి ప్రాతిపదికము తత్సము మూలముగా నేర్పడును

ప్రాతిపదిక	తత్సమమూలము	తత్సమము
రామ	రాము	రాముఁడు మొ

తత్సమమూలముం జేసెదను దానిపై ప్రత్యయములఁ జేర్చుఁడు

18 ప్రథమైక వచనము లోపించినను వానిని ప్రథమైక వచనాంతము లనియే గ్రహింపుఁడు

కొన్నింటికి ప్రథమైక వచనము లోపించును లోపించినను అట్టివి ప్రథమా విభక్తులనియే గ్రహింపుఁడు

ఋషి – హరి – మొ

పుంలిం గములు అకారాంత ప్రాతిపదికములు

19 పుంలింగమై మహదర్థకమగు ప్రాతిపదికము తుది అకారమునకు ఉకారము వచ్చిన నది తత్సమమూలమగును

రామ – ఇది సంస్కృతమున అకారాంత పుంలింగము ప్రాతిపదికము తెలుఁగున మహదర్థకము

రామ+ఁడు=రాము ఇది తత్సమమూలము

20 పుంలింగమై మహదర్థకమైన తత్సమమూలమునకు ప్రథమైక వచనము డు చేరును

డు ఇది మహదర్థక ప్రథమైక వచన ప్రత్యయము రాముడు కృష్ణు డు మొ

తత్సమ మూలమునకు విభక్తుల నాయా నియమముల ప్రకారము చేర్చికొనుడు

రాము తత్సమమూలము రాములు ప్రథమా బహు వచనము

రామున్ (4 సూ) రామునిన్ (6 సూ) రాములన్ రాములచేత (15 సూ) రాములచేత (10సూ) రామునికిన్ (5 సూ) రామునకున్ 11 సూ)

'ని ఆగమ ముంటచే ఇకారముమీద కిన్ చేరును (6 సూ) కాన రామునిన్ ని ఆగమము బహుళము గాన ని రానపుడు రాము-కున్ అనియుండ 11 వ సూత్రము వచ్చి రామునకున్ అగును

రాము అందు-రామునందు (2 సూ)

అకారాంత పుంలింగ మహదర్థకముల కిట్లే రూపములం జేసికొనుడు

21 వృద్ధాదుల తత్సమ మూలమునకు డు వైకల్పికము గాఁ జేయను

వృద్ధ-ప్రాతిపదికము వృద్ధు (19సూ) తత్సమమూలము

వృద్ధుఁడు-వృద్ధు (డు వైకల్పికముగాఁ జేయుంగాన రెండు రూపాలు)

వృద్ధ-మూర్ఖ-నీచ-గృహస్థ-చాణ్డాల-ధూర్త ఇవి వృద్ధా

దులు వీనికి ప్రథమైక వచనమున రెండువిధముల రూపము లుండును

మా యింటి కొక వృద్ధువచ్చెను దుర్యోధనుఁడు నీచు
వా డు మూఁ వీ డు గృహస్థు వాఁడు గృహస్థు డు

ఇకారాంత ప్రాతిపదికములు

22 ఇకారాంత ప్రాతిపదికములు తత్సమమూలములగును

ఇకారాంతము లనుటచే మూఁడు లింగముల గ్రహిం పుఁడు యువతి-మతి-హరి—ప్రాతిపదికములు

యువతి-మతి-హరి—తత్సమమూలములు నగును

23 ఇకారాంతములకును స్త్రీలింగములకును ఋకా రాంతములకత్వ మాదేశమైన పిదప వానికిని ప్రథమైకవచ నము లోపించును (ఇది సామాన్యసూత్రము విశేషము లున్న వ్రాసెద)

* హరి-ఁడు-హరి-ఇది ప్రథమైక వచనాంతము (8 సూ)

ఇకారాంతము లనుటచే హ్రస్వములుగాఁ జేయఁబడిన ఇకారాంతములును గ్రాహ్యములు (చూడు 3 సూ)

24 ఇత్వమునకు బహువచనము పరమగునపు డత్వము వచ్చును

హరి + లు=హరులు - మతి + లక్ మతులక్ ద్రౌపదుల కొఱకు మొ

తత్సమ మూలముపై ప్రత్యయములఁ జేర్చికొనుఁడు

ఉకారాంత ప్రాతిపదికములు

25 ఉకారాంతములు 'పు బహుళముగా నాగమంబగుడు తత్సమూలము లగును లు వర్ణాదులు వానిపైఁ జేరును

లు వర్ణకాదు లన ప్రథమా బహువచనము మొదలుకొని యన్ని విభక్తులనుట లింగనిర్దేశము లేనపుడు మూఁడు లింగ ముల గ్రహింపుఁడు

గురువులు - గురువు(లకు - గురువునకు మొ

26 ఉకారాంతములకుఁ ప్రథమైకత్వము పు వర్ణక మాగమం బగు

పుం విష్ణు—విష్ణువు - గురువు మొ

స్త్రీ ధేను—ధేనువు - వధువు మొ

న మృదు—మృదువు - మధువు మొ

ధేనువు స్త్రీలింగముగాన 23 సూత్రముచే ప్రథమైక వచనము లోపించునుగాన ఈ విశేష సూత్రము చెప్పవలసి వచ్చెను

27 ఉకారాంత మహదర్థకములకు ఁడు బహుళముగా నాగమంబగు

గురుఁడు శంభు డు మొ

ఁడు చేర దగినది డుమంత మగునుగాన డుమంతములకు వలె ప్రత్యయాదులం జేర్చికొనుఁడు ఈ పఱుమున ఉకా రాంత ప్రాతిపదికములే తత్సమ మూలము లగును

గురులు - గురుణ - గురుల్ గురులకున్ మొ

ఈ మహదర్థములకు రెండువిధముల రూపము లుండునని తేలినది

గురుఁడు-గురువు గురులు - గురువులు గురునితో - గురువుతో మొ

ఋకారాంత ప్రాతిపదికములు

2౫ ప్రాతిపదికాంత మందలి ఋత్వమున కర్వ మాదేశ మగుడు తత్సమమూల మగును

	ప్రాతిపదికము	తత్సమమూలము	అర్థము
పుంలింగము	పితృ	పిత	తండ్రి
	భర్తృ	భర్తృ	పెనిమిటి
	భ్రాతృ	భ్రాతృ	తోఁబుట్టువు
	కర్తృ	కర్తృ	చేయువాఁడు
	జామాతృ	జామాతృ	అల్లుఁడు
	గంతృ	గంతృ	వెళ్లువాఁడు
స్త్రీలింగము	మాతృ	మాతృ	తల్లి
	దుహితృ	దుహితృ	కూఁతురు
	స్వసృ	స్వసృ	తోఁబుట్టినది
నపుంసకము	కర్తృ	కర్తృ	చేయునది

23 సూత్ర ప్రకారము ప్రథమైక వచనము లోపించినను 18 సూత్రప్రకారము పిత మొదలైనవి ప్రథమా విభక్తు లగును పితలు పితలను పితతో పితలకు మొ

పిత ఇది ప్రాతిపదికముగాదు కాన 19 సూత్రప్రకారము పితుఁడు కాదు

పిత - దీనికి 20 సూత్రమువచ్చి పితడు అగచుండ 23 సూత్రమువచ్చి ఁడు వర్ణమును లోపింపఁజేసెను అపుడు "పిత' అనియే మిగులును

29 మహదర్థకములకు విధాత్రాదులకర్వము వికల్పముగా నాదేశమగుడు తత్సమ మూలము లగును

విధాత - విధాతృ ఈ రెండును తర్వను మూలము లగు ననుట

30 అత్వము రానిచో విధాత్రాదులకు ప్రథమైక వచనము చేరను (అనగా 20 సూత్రము పట్టుననుట) డు మహా దర్థకములకు ప్రథమైక వచనము గదా

అత్వము రానపుడు విధాత్రాదులకు 23 సూత్రము పట్టక ఈసూత్రము పట్టును

అత్వము వచ్చినచో విధాత్రాదులకు 23 సూత్రము పట్టి డు లోపించును కనుక విధాత్రాదులకు రెండువిధముల రూపాలు

ప్రాతిపదికము	ప్రథమైక వచనము	అర్థము
విధాతృ — విధాత - విధాతృడు		బ్రహ్మ
సవితృ — సవిత - సవితృడు		సూర్యుడు
దాతృ — దాత - దాతృడు		ఇచ్చువాడు
నేతృ — నేత - నేతృడు		ప్రభువు

ఇవి విధాత్రాదులు

విధాత - విధాతలను - విధాతలతో - విధాతకు మొ డుమంత రూపములు — విధాతృడు విధాతృలు విధాతృలను విధాతృనకు విధాతృనందు విధాతృనికి మొ

స్త్రీలింగములు

31 తర్వనుమూల మిగుటకు నామము తుది దీర్ఘము నకు హ్రస్వము వచ్చును

నామమనగా ప్రాతిపదికము లింగ నిర్దేశము లేదు గాన నన్ని లింగములందు నని భావము

ప్రాతిపదికము - తత్సమమూలము

రమా - రమ = లక్ష్మీ } సంస్కృతమున స్త్రీలింగములు
సీతా - సీత
లక్ష్మీ - లక్ష్మీ } తెలుఁగున మహతీవాచకములు
పార్వతీ - పార్వతి

లతా - లత
విద్యా - విద్య
నదీ - నది } సంస్కృతమున స్త్రీలింగములు తెలుఁగులో అమహదర్థకములు
పూజా - పూజ
సేవా - సేవ

సేనానీ-సేనాని=సేనాపతి } సంస్కృతమున పుంలింగములు
గ్రామణీ-గ్రామణి=మంగలి } తెలుఁగులో మహదర్థకములు

తత్సమ మూలములపై ప్రత్యయములం జేర్చుఁడు

23 వ సూత్రమువలన ప్రథమైక వచనము లోపించుఁ గాన 18 సూ వలన రమ సీత మున్నగు రూపములే ప్రథమైక వచనాంతము లని భావింపుఁడు

సీత - సీతలు - సీతను - సీతఁ ను - సీతకు మొ

నది - నదులు - (24 సూ చూడు) నదిని - నదులను - నదులకు మొ

కిటికీ - బాజా మున్నగు కొన్ని దేశ్యములు హ్రస్వముం బొరయవు కిటికీలు - బాజాలు మొ

32 అంత్యోకారము హ్రస్వమైన పిదప ప్రథమైకత్వ మున వు వర్ణకమును లు వర్ణకాదులు చేరుటకు 'వు' వర్ణమును సంకలనఁ జేసిన అంత్య+ఉకారము-అంత్యో కారము శ్వత్రోపు శ్వత్రు (ఉకారము హ్రస్వమైనది)

శ్వశ్రూశబ్దము - ప్రథమైక వచనాంతము శ్వశ్రూశబ్దము- ప్రథమా బహువచనాంతము వధూవు- వధూవులను వధూవులకు మొ

33 ఏకాక్షరముల దీర్ఘమునకు హ్రస్వము రాదు

శ్రీ - శ్రీలు - శ్రీని - శ్రీకి - శ్రీలతో - మొ

స్త్రీ - స్త్రీలు - స్త్రీని - స్త్రీకి - స్త్రీలతో మొ

34 భూ - భువియగు - గో - గోవు అగు - నౌ నావయగు - భువి - గోవు నావ ఇవి - ప్రథమైకవచనాంతములు తత్సమమూలములు నగును

భువులు - గోవులు - నావలతో - మొ

నపుంసకలింగము

35 అకారాంతము లగు అమహత్తులకును అకారాంత నపుంసకములకును 'ము వర్ణకము చేర నవి ప్రథమైక వచనాంతములగు

ప్రాతిపదికము	ప్రథమైక వచనము	
అకారాంత అమహత్తులు పర్వత - పర్వతము వృక్ష-వృక్షము	}	సంస్కృతమున పుంలింగములు తెలుగులో అమహత్తులు
అకారాంత నపుంసకము కళత్ర - కళత్రము	}	సంస్కృతమున నపుంసకము తెలుగులో మహతీవాచకము
అమహత్తు-నపుంసకములు వన - వనము ధన-ధనము	}	సంస్కృతమున నపుంసకములు తెలుగులో అమహత్తులు

36 అకారాంతము లగు అమహత్తులకును అకారాంత నపుంసకములకును ము వర్ణము చేర నవి తత్సమమూలములగు వానిపై లు వర్ణకాదులు చేరును

లు వర్ణకాదు లనగా ప్రథమా బహువచనము మొదలు గొని తక్కిన విభక్తులన్నియు నని భావము

వనములు ప్రథమా బహువచనము వనమునన్ - వనములన్ - ద్వితీయ వనముచేత - వనములచేత - తృతీయ మొ

వనముచేత-ఏవిభక్తియని యడుగ ము ఉంటచే ప్రథమా విభక్తియు చేత ఉంటచే తృతీయావిభక్తియనియు చెప్పకఁడు 16 నూ ప్రకారము తృతీయావిభక్తియని చెప్పుడు దానికి వెనుకనున్న ము 36 నూ ప్రకారమొక యక్షరమువూత్రమే అది ప్రథమా ప్రత్యయముకాదు ఒక విభక్తిపై మఱొకవిభక్తి చేరదు

37 లు-ల న లు పరంబగుచో ము వర్ణమునకు లోపము తత్పూర్వస్వరమునకు దీర్ఘము విభాషయగును

వనము - లు

వన - లు } లు ప్రత్యయమునకు వెనుకనున్న ము
వ నా లు } లోపించెను అది లోపించిన పిదప నున్న
న వర్ణమునకు దీర్ఘమువచ్చినది

వనాలన్ - వనానన్ మొ

విభాషగాన రెండురూపాలుండును వనములు వనాలుమొ

38 మూలకు మావత్తుగాని పూర్ణబిందు పూర్వక బు ర్ణంబు గాని విభాషనగును

మూలు అనఁగా 35-ఏ సూత్రాలవలన వచ్చిన రెండు కాల ము వర్ణక ము వర్ణము లని భావము

వనము-వనమ్ము-వనంబు } ఇట్లు మూఁడు విధాల
వనముచే-వనమ్ముచే-వనంబుచే } వ్రాయ వచ్చును

39 మూలు చరిత్రాదులకు వికల్పముగా లోపించును
లోపము రాని షష్ఠమున వనమునకువలె రూపము లుండును
చరిత్రము-చరిత్రములు-చరిత్రములచే మొ
లోపము వచ్చిన షష్ఠమున నారూపము ప్రథమైక వచ
నాంతము తత్సమమూలము నగును గదా
చరిత్ర ప్రథమైక వచనము చరిత్రలు-చరిత్రన-చరిత్ర
లకు చరిత్రమున మొ
చరిత్ర-చరిత్రము-చరిత-చరితము=నడవడి
అలక-అలకము=ముంగురులు
అభిలాష-అభిలాషము=కోరిక
ఘోష-ఘోషము=గొల్లపల్లె-ఉఱుము
తరంగ-తరంగము=అల
భ్రమ-భ్రమము=భ్రాంతి-తిరుగుట
వధ-వధము=చంపుట
వేగ-వేగము
మాంస-మాంసము మొదలైనవి చరిత్రాదులు

14 పా ర ము

హలంతములు తత్సమము లగుఁ బెట్లు?

1 సంస్కృతమున హలంతపదములు గలవు
హల్+అంత=హలంత-హల్ అనఁగా వ్యంజనములు
తెలుఁగున హలంత పదములు లేవు
2 సంస్కృత ప్రథమ ద్వితీయైక వచనాంతములు తత్స
మములగుటకుఁ బ్రాతిపదికము లగును

సంస్కృతపదములకు సంస్కృతభాషలో ప్రథమా ద్వితీయాది విభక్తులు కలవు ఆ విభక్తులు ప్రాతిపదికమునకుఁ జేరి యా యా యర్థముల నిచ్చును ఇపుడు హలంతములు తత్సమము లగుట అజంతము లందుం బోలెఁ ప్రాతిపదికముల నుండి కాక ప్రథమ ద్వితీయైక వచనాంతములనుండి సుమీ ? అనఁగా సంస్కృత ప్రథమైకవచనాంతములనుండి కొన్నియుఁ ద్వితీయైక వచనాంతములనుండి కొన్నియుఁ బదములు తత్సమము లగుటకు వచ్చుననుట

సంస్కృత ప్రథమైక వచనాంతములు

3 దిగాదులు సంస్కృత ప్రథమైక వచనాంతములు తత్సమము లగుటకుఁ ప్రాతిపదికములు

దిక్ - రుక్ - దృక్ కకుప్ - వాక్ - సమ్రాట్ - స్వరాట్ - మొదలైనవి దిగాదులు ఇవి సంస్కృతమున ప్రథమైక వచనాంతములు తత్సమములం జేసికొనుటకు వీనిని ప్రాతిపదికములుగాఁ గైకొనవలయును

4 హ్రస్వముమీఁ ది హల్లునకు ద్విత్వోత్వములురాఁగా తత్సమమూల మగును

ద్విత్వ + ఉత్వములు = ద్వితోత్వములు

దిక్-ది హ్రస్వము ది మీఁది హల్లుక్ దీనికి ద్విత్వము వచ్చిన క్క్ అగును దానికి ఉత్వము వచ్చిన క్కు అగును ఇప్పుడు దిక్కు అయినది దిక్కు-తత్సమ మూలము (హ్రస్వ ముమీఁద ద్విత్వము-ఉత్వము రెండును రావలయుంజుమా)

తత్సమమూలము పైవిభక్తులం జేర్చికొనుఁడు దిక్కులు రుక్కులను దృక్కులకు కకుప్పనందు వాక్కుకై మొ

హలంతములకుఁ జేరు ఉత్వముపై ప్రథమైక వచనము లోపించుచు హలంతములపై ఉత్వము చేరిన పిదప ఁడు - ము వు అను ప్రత్యయములు చేరవని భావము

దిక్ - దిక్కు - కకుప్ - కకుప్పు } దిశ

రుక్ - రుక్కు = కాంతి

దృక్ - దృక్కు = కన్ను చూపు

వీనికి ప్రథమైక వచనము లోపించినను ఇవి ప్రథమైక వచనాంతములే

6 తత్సమ మూలమగుటకు దీర్ఘముమీఁది హల్లునకు ద్విత్వము బహుళముగా ఉత్వము నిత్యముగా నాగమంబగు

ఉత్వము నిత్యముగాన ద్విత్వము వచ్చినప్పుడును రాని యప్పుడును కూడ ఉత్వముమాత్రము తప్పక వచ్చును

వాక్ వాకు (వాదీర్ఘము పై హల్లునకు ద్విత్వము రాక ఉత్వమేవచ్చె)

వాక్క (ఇచ్చట ద్విత్వోత్వములు రెండును వచ్చెను)

వాకులు-వాక్కులు వాకులచే వాక్కులచే వాకునకు - వాక్కునకు - ఇట్లు రెండువిధములు రూపములుండును

సమ్రాట్ - సమ్రాటు సమ్రాట్టు = సామంతరాజులు గల గొప్పరాజు

స్వరాట్ స్వరాటు - స్వరాట్టు = ఇంద్రుఁడు

స్వరాటునకు స్వరాట్టునందు మొ

నకారాంత ప్రాతిపదికములు

7 నకారాంతములును సంస్కృత ప్రథమైక వచనాంతములే కృత్రమాస్వాంతములై తత్సమమే లగుటకుం బ్రాతిపదికములగును

కృతహ్రస్వాంతములై యనఁగా నదిదీర్ఘమునకు హ్రస్వము వచ్చినపిదప నని యర్థము

8 పూష మున్నగునవి అకారాంత ప్రాతిపదికముల వంటి వగును

పూషన్ – నకారాంతము పూషా (సంస్కృతమున ప్రథమైక వచనాంతము) పూషా (7 వ సూ వలన తుది దీర్ఘముం బాసి ప్రాతిపదిక మయ్యె)

పూష – ఇది అకారాంత – ప్రాతిపదికము వంటిదగును అనఁగా 13 వ 19–20 సూత్రములు పట్టుననుట అపుఁడు పూషుఁడు అగును పూష – అర్యమ – మఘవ – వృత్రహ – సుత్రామ మొదలైనవి పూషాదులు

పూషుడు
అర్యముఁడు } సూర్యుఁడు
మఘవుఁడు

వృత్రహాఁడు
సుత్రాముఁడు } ఇంద్రుఁడు

డుమంత మగు రాముఁడు పదమునకువలె వీనికి రూపములుండును

9 యువాదులు కృతహ్రస్వాంతములై తత్సమమూలము లగును వీనికి ప్రథమైక వచనమగు ఁడు వర్ణకములోపించును

యువన్ – నకారాంతము – యువా – సంస్కృతమున ప్రథమైక వచనాంతము యువ – 9 వ సూ)

యువ – ప్రథమైక వచనాంతము (ఁడు లోపించెను)

యువ - ఇది తత్సమ మూలముగాన లు వర్ణకాదులు చేరును యువలు - యువల్ - యువకు - యువలచే మొ

యువ-యజ్వ-అశ్వత్థామ-కృష్ణవర్త్మ - ఇవి యువాదులు

యువ=ప్రాయపువాఁడు-యజ్వ=యజ్ఞముచేసినవాడు కృష్ణ వర్త్మ=అగ్ని

10 విశ్వకర్మ మున్నగునవి ప్రాతిపదికము లేకాక తత్సమ మూలములు నగును వీనికి వికల్పముగా ఉత్వ ఁడు వర్ణక ములుచేరును

విశ్వకర్మ కృతవర్మ విష్ణుశర్మ - ఆత్మ

ఇవి విశ్వకర్మాదులు

విశ్వకర్మన్ - విశ్వకర్మా - సంస్కృత ప్రథమైకవచనాం తము విశ్వకర్మ (7 సూ)

రెండురూపాలు - { విశ్వకర్ముడు (13 పా 19 20 సూ ప్రాతిపదికముగాన) విశ్వకర్మ-(అనియుననవచ్చు ఉత్వము ఁడు వికల్పముగాన)

విశ్వకర్మ-విశ్వకర్మలు-విశ్వకర్మలచే - విశ్వకర్మకు మొ (విశ్వకర్మతత్సమమూలము (0) కాన విభక్తులంజేర్చితిమి)

విశ్వకర్ముఁడు విశ్వకర్మలు-విశ్వకర్ములచే-విశ్వకర్మునిచే మొ డుమంతముగాన, కృతవర్మ - కృతవర్ముఁడు -ఆత్మ- ఆత్ముఁడు ఇట్లు రెండువిధములు రూపములుండును

11 పుంలింగ మహాద్వాచకములగుచో బ్రహ్మన్ శబ్దము బ్రహ్మయగు రాజన్ శబ్దము రాజు అగు ఇవి ప్రథమైక వచనాంతములు తత్సమ మూలములును నగు

తత్సము మూలముల గాన - రాజులు - రాజులకు-బ్రహ్మలు మొ

అమహద్భ్యకమున బ్రహ్మకు అగు అపుడువేదమనియర్థము

12 కర్మ మున్నగునవి సంస్కృత ప్రథమైక వచనాంతములు తత్సమము లగుట కు బ్రాతిపదికములు

కర్మ - వర్మ - నామ - దామ - ప్రేమ - జన్మ మొదలైనవి కర్మాదులు

కర్మన్ - నకారాంతము

కర్మ (ఇది సంస్కృతమున ప్రథమైక వచనము)

కర్మము (కర్మ-ఈ రూపమే 12 సూ ప్రకారము ప్రాతిపదికమాయెఁగాన 13-వ పా 35 సూత్రము వచ్చినది)

కర్మములు (13 పా 36 సూత్రము వచ్చినది)

వర్మము - వర్మములు = కవచములు నామము - నామములు-దామము-దామములు=వండలు-ప్రేమము - జన్మము

3 అణిమాదులు ప్రథమావిభక్తి లగుటకు "లు వర్ణకము వికల్పముగాఁ జేసును అట్టిరెండు రూపములు తత్సమ మూలములు నగున

అణిమా - మహిమా - గరిమా - లఘిమా - ప్రాప్తిమా - ప్రాకామ్యమా - ఈశిత్వమా - వశిత్వమా ఇవి అణిమాదులు

అణిమన్ నకారాంతము - అణిమా - సంస్కృత ప్రథమైక వచనము అణిమ (7 సూ)

అణిమ } 13 సూ రెండురూపములు ప్రథమైక వచనాంతములే
అణిమము }

అణిమ-అణిములు-అణిమచే-అణిమవలన అణిమము-అణి

ములు అశిముముచే- అశిముము వలన (అశిను - అశిముము రెండుం దన్నుమూలములు గావున)

సంస్కృత ద్వితీయైక వచనాంతములు

13 సంస్కృతద్వితీయైక వచనాంత మందలి మకారము లోపించును శేషించినది తన్ను మగుటకు ప్రాతిపదిక మగును

14 గుణవంతమ్ మున్నగు పదములు సంస్కృతమున ద్వితీయైక వచనాంతము

గుణవంతమ్ - గుణవంత (14 సూ) ప్రాతిపదికము మకార లోపము వలన అకారాంతమును నయ్యె గుణవంతుడు (3 పా 19-20 సూ)

గుణవంత 4 సూ ప్రకారము ప్రాతిపదికముగా 13 పా 19 సూత్రప్రకారము ఉకారమును 20 సూత్రప్రకారము డు చేరెను

సంస్కృత	తెన్నుడు	
ద్వితీయైకవచనము—	ప్రథమైకవచనము—	అర్థము
సుహృదమ్	సుహృదు డు	స్నేహితుడు
వేదవిదమ్	వేదవిదు డు వేదము చదివినవాడు	
విద్వాంసమ్	విద్వాంసుడు	పండితుడు
శ్వానమ్	శ్వానము-కుక్క	అమహత్తులు గాన ము చేరెను
అనడ్వాహమ్	అనడ్వాహము-ఎద్దు	
ధీమంతమ్	ధీమంతుడ	బుద్ధికలవాడు
బుద్ధిమంతమ్	బుద్ధిమంతు డు	

శ్రీమంతమ్	శ్రీమంతుఁడు	ధనముకలవాఁడు
ధనవంతమ్	ధనవంతుఁడు	
హనుమంతమ్	హనుమంతుఁడ	
బలవంతమ్	బలవంతుఁడు	
గుణవంతమ్	గుణవంతుఁడు	
విద్యావంతమ్	విద్యావంతుఁడు	

16 అకారాకారాంత సంస్కృత ప్రాతిపదికముల మీఁదను మి – మూల మీఁదను కలవాఁడను నర్థమున 'వంతుఁడు ఉండును తదితరముల మీఁద 'మంతుఁడు ఉండును

అకారాంతముల మీఁద-బలవంతుఁడు-ధైర్యవంతుఁడు మొ।

ఆకారాంతముమీఁద –దయావంతుఁడు కృపావంతుఁడు మొ

మి-క్రిమివంతము రశ్మివంతము మొ

మీ-లక్ష్మీవంతుఁడు మొ

మూ-చమూవంతుఁడు మొ

భూమి శబ్దమునకు మాత్రము భూమిమంతుఁడు అని యుండును పైవిగాక తదితరముల కుదాహరణము మతిమంతుఁడు – ధృతిమంతుఁడు మొ

17 ఋత్విక్ ప్రభృతులు ప్రథమైక వచనాంతముల నుండియు ద్వితీయైక వచనాంతములనుండియుఁ గూడ తత్సమములకు దిగును

సంస్కృత ప్రథమైక	తత్సమమున ప్రథమైక	సంస్కృత ద్వితీయైక	తత్సమ ప్రథమైక

[వచనము

వచనము	వచనము	వచనము
ఋత్విక్	ఋత్విక్కు-	ఋత్విజమ్ ఋత్విజుఁడు= యజ్ఞము చేయించువాఁడు
వణిక్	వణిక్కు-	వణిజమ్ వణిజుఁడు=వర్తకుఁడు
ఇంద్రజిత్	ఇంద్రజిత్తు	ఇంద్రజితమ్ ఇంద్రజితుఁడు
సమ్రాజిత్	సమ్రాజిత్తు	సమ్రాజితమ్ సమ్రాజితుఁడు
పరిక్షిత్	పరిక్షిత్తు	పరిక్షితమ్ పరిక్షితుఁడు
మరుత్	మరుత్తు	మరుతమ్ మరుతుఁడు
భూభుక్	భూభుక్కు-	భూభుజమ్ భూభుజుఁడు=రాజు

ఋత్విక్కు-ఋత్విజుఁడు—రెండు రూపములు

పకారాంతములు

19 పయశ్శబ్ద ప్రభృతుల పకారమునకు ద్విత్వోత్వములు నిత్యముగావచ్చును ఆగమము తత్సమమూలము

ఉకారాంతము గాన ప్రథమైకవచన ప్రత్యయలోపము

పయస్-పయస్సు=పాయి పయస్సులు పయస్సులచే మొ

వయస్-వయస్సు-వయస్సువలన వయస్సులతో మొ

సరస్-సరస్సు సరస్సునకు సరస్సులయందు మొ

మేదస్-మేదస్సు=మెదడు

వర్చస్-వర్చస్సు=తేజము-మొ ఇవి పయ ప్రభృతులు

19 యశశ్శబ్ద ప్రభృతుల అంత్యసకారము వైకల్పికముగా లోపించును ఆ రూపములు తత్సమము లగుటకుఁ ప్రాతిపదికములు

యశస్ —సకారము లోపించినచో యశ

యశము (యశ అకారాంత ప్రాతిపదిక మైనదిగాన 13 వ పా-25 సూత్రము వచ్చును)

యశములు-యశములను- (13 పా 36 సూ)

సకారము లోపింతనపుడు—యశస్-యశస్సు (3సూ) యశస్సులు-యశస్సుల-ను- మొ

తేజస్ —తేజస్సు—తేజము

ఉరస్ —ఉరస్సు—ఉరము

వక్షస్ —వక్షస్సు— వక్షము

మనస్ —మనస్సు—మనము

శిరస్ —శిరస్సు—శిరము మొ యశ ప్రభృతులు

20 మహాద్వాచకముల అంత్యసకారము లోపించినపుడును లోపింపనపుడును అంతమున ఉత్వముచేర తత్సమ మూలములగును వానిపై డు వర్ణకాదులు చేరును

సకారాంత	సకారము లోపించినపుడు	సకారములోపింపనపుడు
మహద్వాచకము	తత్సమప్రథమైకవచనము	తత్సమప్రథమైకవచనము
భూరిశ్రవస్	భూరిశ్రవుడు	భూరిశ్రవసుడు
ఉగ్రశ్రవస్	ఉగ్రశ్రవుడు	ఉగ్రశ్రవసుడు
ప్రచేతస్	ప్రచేతుడు	ప్రచేతసుడు
అంగిరస్	అంగిరుడు	అంగిరసుడు
విశ్రవస్	విశ్రవుడు	విశ్రవసుడు మొ

డు మంతములు గాన రాముడు శబ్దమునకు వలె రూపములుండును

అభ్యాసము

(3 14 పాఠములకు)

1 ప్రథమాది విభక్తుల వ్రాయుము 2 ప్రాతిపదికము-తిత్సమములు తత్సమము దీనిని గురించి సోదాహరణముగా వివరించుము 3 ప్రథమైకవచన మే పదములకు లోనించును అన్నిలింగములలో) 4 వంతు షు-వీరకపు పదములకు జేయుము 5 ము-వర్ణకము ము-వర్ణము వీని భేదమేమి? ఇవి యెప్పుడెప్పుడు వచ్చును 6 ము వర్ణ మెన్నివిభక్తుల మాత్రను 7 గుణవంతు షు-దిక్కులకు పుస్తకాలకు-విధాత్రనిక్-ఈ రూపములంజేయుము 8 సంస్కృత ప్రథమై పదనముల నుండియు ద్వితీయైకవచనములనుండియు తత్సమములకు వచ్చు రెండు రెండు పగముల వివరించి విభక్తులం జేయుడు

---

15 పాఠము

అటసున్న యెచ్చట?

1 అటసున్నకు అర్ధబిందువు ఖండబిందువు అర్ధానుస్వారము అని పేరులు

2 స్వరము ననుసరించి యుండుంగాన అర్ధానుస్వారమందును స్వర మనఁగా అచ్చు అచ్చుపై బిందువుండు ననిభావము రామాఁడు

ము లోని ఉకార స్వరముపై అరసున్న కలదు

3 బంతి మొదటికి బిందువు వచ్చినట్లు వ్రాయరాదు బిందు వన్నపు డటసున్నను నిండుసున్ననుగూడ గ్రహింపుఁడు

4 పదాన్తముల బిందువుండదు పదాదినుండనే యుండదు అంతమునఁగూడ నుండదు ఉండునట్లు వ్రాయరాదు

వనమం-చూచితిం-వచ్చితిఁ ఇట్లువ్రాయరాదు (బిందువు వచ్చిన దెప్పుడో ద్రుత సంధిపాఠము 6-వది చూడుఁడు)

5 ము అను నక్షరమునకు బదులు పూర్ణబిందువువుంచి వ్రాయరాదు వనం-ధనం-పుస్తకం మొదలైన రూపములు తప్పులు వనము-ధనము-పుస్తకము అనియే యుండును

6 బిందువునకు పరమై అనునాసికము లుండవు
అంమ-ఆంన-అంణము అని వ్రాయరాదు
అమ్మ-అన్న-అన్నము అని వ్రాయవలయును

7 బిందువునకు పరమై ద్విత్వాక్షర ముండదు
చిన్నది-అండ్డము-వెంకన్న ఇట్లు వ్రాయరాదు
చిన్నది-అందము-వెంకన్న ఇట్లు వ్రాయవలయును

8 తెలుఁగులో బిందువునకు పరమై పరుష సఁళము లే ఉండునది తదితరాక్షరము లుండవు (ఉక్తము)

మేక - వంక మేత-మెంతి చుఁప - చెంప వాఁడు-లొండ మొ

9 బిందువు సిద్ధ సాధ్య భేదములం బొరయును

బిందువు

పూర్ణబిందువు ఖండబిందువు

సిద్ధము సాధ్యము సిద్ధము సాధ్యము

10 పుట్టుమచ్చలవలె శబ్దము పుట్టుకలోనే ఉన్నవి సిద్ధ బిందువులు

సిద్ధఖండబిందువు కోఁతి-తోఁట అర టి-అడఁగును సిద్ధ పూర్ణబిందువు బంతి-ఇంతి-చెండు మొ

11 వ్యాకరణ సూత్రములవలన వచ్చునవి సాధ్య బిందు వులు ఇవి ద్రుతమునకు పరుషములు పరమైనపుడువచ్చును ఎటియు కొన్ని ప్రత్యయములతోఁ గూడియు వచ్చును ఁడు ఁగు ఁకు మొదలైనవి

వానిఁ జూచితి – వానిం జూచితి

ఐదింటికి – ఆటింటిని – ప్రూ కులు మొ

12 హ్రస్వములమీఁది ఖండబిందువు వైకల్పికముగా పూర్ణబిందు వగును ఉ చేఁగును ల కారము హ్రస్వము దానిపై అఱసున్న నిండుసున్న కావచ్చును చెలంగును చెల గును ఇట్లు రెండువిధముల వ్రాయవచ్చును

13 దీర్ఘములమీఁద సాధ్యపూర్ణబిందువులేదు (ఉక్తము) తోఁట

తో–దీర్ఘాక్షరము దీనిపై అఱసున్న నిండుసున్న కాదు కాన తోంటఅనరాదు నాతోంకెపైను అనరాదు అంతట నిట్లే

ఏయే ప్రత్యయములతో నఱసున్న కలదో ఇఁకఁ జెపై దను. అనఁగా సాధ్యఖండబిందువులఁ జెప్పుచుంటిని

14 మహద్వాచక పులింగనామములకుం ప్రథమైక వచన మున చేరు ఁడు వర్ణకమునకు పూర్వమఱసున్న యుండును

రాముఁడు కృష్ణుఁడు గోవిందుఁడు మొ

రాముని–ఈ పదము పుంలింగమైనను-ఁడు ప్రత్యయము లేదుగాన బిందువులేదు కనుకనే ఁడు వర్ణకమునకుపూర్వమఱ సున్న యుండు నన్నది

అపుడు- ఇపుడు-ఎపుడు-అప్పుడు-ఇప్పుడు-ఎప్పుడు-కడు-మున్నగునవి పుంలింగములుకావు కాన వానిచివరనున్న డు ప్రథమావిభక్తియగప్రత్యయముకాదు కానఅఅసున్న లేదు

5 వాఁడు-వీఁడు-అత డు-ఇతఁడు-అతఁడు-ఈతఁడు-ఎవ్వఁడు-మున్నగునవి పులింగ ప్రథమైక వచనాంతములు కాన ఁడు వర్ణమునకు పూర్వ మఅసున్న యుండును

16 మహాదర్థక ప్రథమపురుషైక వచన క్రియలో పురుష ప్రత్యయమగు ఁడు వర్ణకమునకు పూర్వము బిందువుండును

క్రియాంతముననే పురుషబోధక ప్రత్యయమగు డు చేరునది

వాఁడు – వచ్చుచున్నాఁడు వీఁడ్డు చదువగలఁడ్డు అతఁడు చదువఁడ్డు మొ

వచ్చెను – వచ్చును ఇవి ప్రథమ పురుషైక వచన క్రియలైనను డు వర్ణకము లేదుగాన అఅసున్న లేదు

కొట్టెడును – తిట్టెడును – ఇవి పుంలింగ ప్రథమ పురుషైక వచనక్రియలు 'డు' వర్ణమును గలదు ఇం దఅసున్న ఉండునా? ఉండదు ఇందలి డు పురుషబోధక ప్రత్యయము కాదు ధాతువునకు తద్ధర్మార్థముం దెలుప 'ఎడు" చేరెను కాన నిందఅసున్న ఉండదు

అడుగును కడుగును ఇందలి డు పదము నందలిదే కాని ప్రత్యయముకాదు అడుగు కడుగు – అని ధాతువులు కాన ఇందఅసున్న లేదు

17 ప్రార్థనార్థక బహువచనమున ధాతువునకు ఁడువర్ణకము చేరును దానికి పూర్వము బిందువుండును

మీరు వండుఁడు కొట్టుఁడు వ్రాయుఁడు మొ
ప్రార్థనార్థక మెప్పుడును మధ్యము పురుషమందే యుండునది
1ఇ వ్యతిరేక ప్రార్థనార్థక బహువచనమునను డు
వర్ణకమునకు పూర్వము బిందువుండును
వండకుఁడు కొట్టకుఁడు చదువకుఁడు మొ
చూడుడు ఇందెచ్చట అఱసున్న యుండును
డు ప్రత్యయ మెప్పుడును క్రియాంతమునసే చేరునగాన
తుదినున్న ము అక్షరమునకు పూర్వ మఱసున్నయుండును
చూడుఁడు అని వ్రాయవలయును

తద్ధితము — కాఁడు

19 ఆటాదులకు పుంస్త్వమందు చేరు కాడులో అఱ
సున్న కాదు

నిజమునకు కా ఇది తద్ధిత ప్రత్యయము పై డు
ప్రథమావిభక్తి ప్రత్యయము

ఆట – ఎమ్మె – చెలి – తిండి – సీటు – విలు సొగసు –
మొదలైనవి ఆటాదులు –

ఆటకాఁడు = ఆటలాడువాఁడు ఎమ్మెకాఁడు – విలాస
వంతుఁడు

చెలికాఁడు = స్నేహితుఁడు-తిండికా డు – సీటుకాఁడు =
సీటుగలవాఁడు – విల్లుకాఁడు – సొగసుకాఁడు మొ!

పుంస్త్వమందనగా మహాదర్థకమందనిభావము (పుంలింగ
మందు)

కాఁడు కొన్ని పదములలో 'గాఁడు అగును
కొండెగాఁడు = చాడీలు చెప్పువాఁడు

జూదగాఁడు – అందగాఁడు – బేరగాఁడు మొ

ఈఁడు

20 అటమటాదులకు పుంస్త్వమునఁ జేసి 'ఈఁడు' లో నఱసున్న కలదు

ఈ తద్ధిత ప్రత్యయము ఁడు ప్రథమైక వచనము

అటమట + ఈఁడు

అటమటీఁడు (ఈఁడు ప్రత్యయముగాన సంధి) మోస కాఁడని అర్థము

బొనసీఁడు = వంటవాఁడు బూటకీఁడు = మోసగించు వాఁడు కొండీఁడు = చాడీలు చెప్పువాడు కల్లరీఁడు=అసత్య మాడువాఁడు కమ్మరీఁడు=కమ్మరవాఁడు కమ్మటీఁడు=అగ సాలెవాఁడు మొ ఇవి అటమటాదులు

ఎఁడు

21 కొలతను దెల్పు 'ఎఁడు' ప్రత్యయమున నఱసున్న గలదు తూమెఁడు ముంతెఁడు ఎత్తెఁడు పీసెఁడు జేనెఁడు మూరెఁడు కుడుపెఁడు బొనెఁడు గంపెఁడు బుట్టెఁడు పెట్టెఁడు దోసెఁడు పిడికెఁడు గుప్పెఁడు సందెఁడు మొ

కొట్టెఁడును తిట్టెఁడును మొదలగు క్రియలలోని ఎఁడు తద్ధర్మాద్యర్థక ప్రత్యయము అందఱసున్నలేదు

ఱఁడు

22 పగలు మున్నగు బహువచనాంతపదములకు పుంస్త్వ మునఁ జేసి ఱఁడు లో నఱసున్న గలదు

ఱ తద్ధిత ప్రత్యయము ఁడు ప్రథమైక వచనము

వగలు + ఆఁడు = వగలాఁడు
వన్నెలాఁడు చిన్నెలాఁడు – ఎమ్మెలాఁడు } విలాసవంతుఁడు
కులుకులాఁడు — కులుకువాఁడు

ఆ డి

23 వగలు మున్నగు బహువచనాంత పదములకు స్త్రీత్వ మునంచేరు ఆఁడి లో నఱసున్నగలదు

వగలు + ఆఁడి = వగలాఁడి – వన్నెలాఁడి
చిన్నెలాఁడి – ఎమ్మెలాఁడి } విలాసవతి
కులుకులాఁడి = కులుకునట్టి స్త్రీ

ఇఁడి

24 అభావార్థ మిచ్చుటకై ముక్కు మున్నగు కొన్ని పదములకుఁ జేరు ఇ డి లో నరసున్న గలదు

అభావ మనఁగా లేకపోవుట

ముక్కు + ఇఁడి = ముక్కిఁడి = ముక్కులేనివాఁడు

వాలిఁడి = తోఁక లేనిది – వెరవిఁడి = ఉపాయము లేని వాఁడు – సిగ్గిడి = సిగ్గులేనివాఁడు – ఈతద్ధిత భాగమందలి పదములు విశేషములు

కృదంతము

ఁత

25 చేయు మొదలగు ధాతువుల తుదివర్ణమున కాదేశ మగు ఁత వర్ణకమునకుఁ బూర్వ మఱసున్న కలదు

చేయు + ఁత
చేఁత = పని నీచేఁతలు కట్టి పెట్టుము
కూయు – కూఁత మూయు – మూఁత

కోయు-కోఁత	మేయు-మేఁత
గీయు-గీఁత	మ్రోయు-మ్రోఁత
నేయు-నేఁత	రోయు-రోఁత
పూయు-పూఁత	వ్రాయు-వ్రాఁత
పోయు-పోఁత	మొదలైనవి

చేయు మొదలైనవి త చేఁక పూర్వము ధాతువులు ఁత చేరిన పిదప ధాతుజ విశేష్యములు

ప

26 సమాసమున నామ్వాదుల ము న్నగు నా దేశ మగు ఁప వర్ణకమునకు పూర్వ మఱసున్న కలదు

నాము-పాము-మ్రేము వేము మొదలైనవి నామ్వాదులు నాముచేను

నా పచేను (ఇది సమాసము ము వర్ణముం గొట్టి ఁప వచ్చెను)

పాము-ఱేఁడు=పాఁత ఱేఁడు=పాములదొర మ్రేము-బుట్ట-మ్రేఁపబుట్ట వేము-చెట్టు-వే పచెట్టు-

ఁగు

27 నేను గోను శబ్దముల ను వర్ణమున కేకత్వమున వైకల్పికముగాను బహుత్వమున నిత్యముగాను ఆదేశమగు ఁగు వర్ణకమునకుఁ బూర్వ మఱసున్న కలదు

నేను నేఁగు (ను వర్ణమునుగొట్టి ఁగు వచ్చెను)

నేను-నేఁగు రెండు రూపములు (ఏకవచనాంతములు)

నేఁగలు బహువచనము (నేనులు అనరాదు)

గోను గోఁగు గోఁగులు

ఁకు

28 కలన్వాదుల ను వర్ణమున కేకత్వమున నైకల్పికము గాను బహుత్వమున నిత్యముగాను ఆదేశమగు ఁకు వర్ణ కమునకుఁ బూర్వ మజుసున్న కలదు

	ఏకవచనము	బహువచనము
కలను –	కలఁకు –	కలఁకులు = కళ్ళములు యుద్ధములు
కొఱను –	కొఱఁకు –	కొఱ కులు=పక్షులెఱ యేరి తినుచోట్లు
కొలను –	కొలఁకు –	కొల కులు = సరస్సులు
గవను –	గవఁకు –	గవఁకులు = దుర్గపు ద్వారములు
నెఱను –	నెఱఁకు –	నెఱ కులు = ఆయువుపట్లు
ప్రమాను –	ప్రమాఁకు	ప్రమాఁకులు=చెట్లు
వరను –	వరఁకు	వర కులు=చిక్కులు
వలను –	వలఁకు	వల కులు=దిక్కులు
కెలను –	కెలఁకు	కెలఁకులు=దిక్కులు – ప్రక్కలు

అబడు

29 ధాతువునకు అబ డు చేరిన కర్మార్థక ధాతువగును కర్మార్థక రూపము లన్నింటఁబడునకు పూర్వ మజుసున్న యుండును

కర్మార్థక ధాతువునుండియు విశేష్య విశేషణ సమాపక అసమాపకము లేర్పడును

కొట్టు—అఁబడు కొట్టుఁబడు
కొట్టఁబడుట (విశేష్యము)
కొట్టఁబడు బాలుఁడు (విశేషణము)
కొట్టఁబడును (సమాపకము)

కొట్టఁబడును (అసమాపకము) మొ

అఁగల

30 భవిష్యదర్థమున ధాతువునకు అఁగల చేరును

భవిష్యద్రూపము లన్నింట ఁగల కు పూర్వ మజసున్న యుండును

వండఁగలను (సమాపకము)

వండఁగల బాలుఁడు (విశేషము)

అఁగఁ

31 ధాతువునకు అఁగఁ కాని అ గాఁ గాని చేరిన అన్నంత అసమాపక క్రియ యగును గఁ - గాఁ లకు పూర్వ మజసున్న యుండును

వండు - అఁగఁ - వండ గఁ

వండు - అఁగాఁ - వండఁగాఁ

ఆదేశ సరళములకుఁ బూర్వ మజసున్న

32 ద్రుత ప్రకృతికమునకు పరుషము పరమైనపుడు పరుషము సరళమగుటయు ద్రుత మజసున్న యగుటయుఁ గలదు గదా ఈ యజసున్నయే యెక్కువగా వచ్చుచుండును

వానిఁ జూచితి నాకుఁ బుట్టెను

ఆభ్యాసము

(1) అజసున్నకు పర్యాయపదముల రెంటిని వ్రాయుము (2) ప్రథమైక వచనమును దెల్పు నే వర్ణకమునకు పూర్వ మజసున్న యుండును? (3) ధాతుజ విశేష్యములలో నెచ్చట అజసున్న యుండును? (4) అజసున్నలతోఁ గూడిన ప్రత్యయముల 4 వ్రాసి దానికి నుదాహరణములం దుడ వ్రాయుఁడు (5) ఇందెచ్చట అజసున్న యుండవలయునో దెల్పుడు! చెలికాడు నిన్న చూడవచ్చెను 11 నీవు వ్రాతపనిలో నుంటివి

కాబోలు ఆ వేపచ్చు క్రింద రేగుమొక్క మొలిచెను v నీవు రాగా అన్నము కుండబడును v రాముఁడు దేవుని గొల్వ గలడు 6 ప్రత్యయాక్షరములోఁ గాక అఱుసున్న యెచ్చునుండినో ఉదాహరణ సహితముగా వ్రాయుము

---

16 పా ఠ ము

భాషాభాగములు

1 విశేష్యములు – విశేషణములు సర్వనామములు – అవ్యయములు క్రియలు అని 5 రకముల పదములు ఆంధ్ర భాషం గలవు

విశేష్యములు

2 మన మనస్సునకు గాని పంచేంద్రియములకుఁ గాని గోచరించు వస్తువుల నామములు విశేష్యము లనంబడును

విశేష్యములే నామవాచకములు

రాముఁడు– పుస్తకము–గాలి– వర్షము– వేడి– కన్ను మొ

3 విశేష్యములకు మహదాద్యర్థకములు విభక్తులు-వచనములుం గలవు

మహదాద్యర్థకము లన గా మహదర్థము–మహత్యర్థకము అమహదర్థకము

4 జాతి వాచకములు – సంజ్ఞావాచకములు – గుణవాచకములు క్రియావాచకములు అని విశేష్యములలో నాలు గంతభేదములు గలవు

5 జాతివాచక విశేష్యములు మనుజులు పశువులు పక్షులు వృక్షములు మున్నగు జాతులం దెల్లను

బ్రాహ్మణులు-గోవ్రలు-పక్షులు-నదులు-కొండలు మొ

6 సంజ్ఞావాచక విశేష్యములు జాతిలోని యొక్కొక్క వ్యక్తిం దెల్పును

సంజ్ఞ = పేరు కృష్ణుఁడు మర్త్యుఁ - తులసి - కోకిలము - గోదావరి మొ

7 గుణవాచక విశేష్యములు ఒకానొక గుణముం గల్గి యుండి విశేష్యత్వము నంది యుండును

విశేష్యత్వము నందుట యనఁగా 2-3 సూత్రార్థము పట్టుట

దొంగతనము - వేటకాడు - ఎఱుపు నలుపు-కారము మొదలైనవి

8 క్రియావాచక విశేష్యములు ధాతువులకుఁ గొన్ని ప్రత్యయములు చేరుటవలన నేర్పడి విశేష్యత్వము నంది యుండును

ట—వచ్చుట చదువుట మొదలైన భావార్థకములు

మి—చదువుమి చూడమి మొ వ్యతిరేక భావార్థకములు

ఁత—వ్రాఁత కోఁత మొదలైన కృదంతములు

చూచుటవలన— చూచుటచే - చదువమివలన - ఇవ్వి ఏకవచనమందే ఇవి యుంట తటస్థముగాఁ గానంబడెడిని

విశేషణములు

9 విశేషణములు విశేష్యముల స్వభావాది గుణములం దెల్పును

గుణవాచక విశేషణములు - సంఖ్యావాచక విశేషణములు ధాతుజవిశేషణములు అని యివి మూఁడు విధములు

10 పెద్ద-చిన్న మంచి-చెడ్డ నల్లని-తెల్లని మొదలైనవి గుణవాచక విశేషణములు

తియ్యనిపండు తియ్యని అనుసరించి పండు యొక్క- గుణము తెల్పుచున్నది

11 అంకెలను తెల్పుచు విశేష్యమునకుఁ బూర్వమందున్నవి సంఖ్యావాచక విశేషణములు

ఇద్దరు మనుష్యులు — రెండు కలములు మొ

12 ధాతువులవలన నేర్పడినవి ధాతుజ విశేషణములు

వచ్చుచున్న బాలుడు - వచ్చు బాలుఁడు

వండుచున్న-వండిన-వండ గల-వండెడి-వండెడు వండని మొ

13 భాషంబట్టి తెలుఁగు విశేషణములు-తత్సమవిశేషణములు అని వీనిని రెండుగా విభజింపవచ్చు

సంస్కృతమునుండి వచ్చినవి తత్సమవిశేషణములు

14 తెలుఁగు విశేషణములకు మహాదాద్యర్థకములు విభక్తి వచనములు స్వతస్సిద్ధముగాలవు పెద్ద-చిన్న మొ

(స్వతస్సిద్ధముగా లేవనుటచే 19 సూత్రము వలన రావచ్చునని యెఱుఁగుఁడు)

15 ఇట్టి తెలుగు విశేషణములు విశేష్యమునకుఁ బూర్వమందే ప్రయోగింపఁబడును

పెద్దకలము మంచిబాలుఁడు మొ

16 తత్సమ విశేషణములకు లింగవిభక్తి వచనములుండును సుందరుడు రాముఁడు

17 తత్సమ విశేషణము విశేష్యమునకుఁ బూర్వమందుఁగాని పరమందుఁగాని యుండవచ్చును

సుందరుఁడు రాము డు రాముఁడు సుందరుఁడు

18 విశేష్య మే లింగములో నుండునో విశేషణము గూడ ఆ లింగములోనే యుండవలయు

రమ్యుఁడగు రాము డు (పుం)
రమ్యయగు సీత (స్త్రీ)
రమ్యమగు మార్గము (న)

తత్సము విశేషణములకు ఁడు ప్రత్యయమున్న నవి పుంలింగములనియు ము ప్రత్యయమున్న నవి నపుంసకలింగములనియు నీరెండును లేనివి స్త్రీలింగములనియు నొక గుర్తుంచుకొను డు

19 గుణవాచక-ధాతుజ విశేషణములకు లింగవిభక్తి వచనములఁ జెప్పందలంచినచో పైని ఆ శబ్దరూపములం జేర్పవలయు

ఆశబ్దరూపము లన వా డు - వానిని - దానికి - మొద లైన విభక్తియుత సర్వనామ రూపము లనుట

తెల్లనివాఁడు తెల్లనిదానిని చిన్నవానికి మొ గుణవాచకములు

చూచుచున్నదానికి-చదివిన వానిని మొ (ధాతుజములు)

సర్వనామములతో నివి నమసించినవని యెఱుంగుఁడు

20 లింగబోధక విశేషణములకును బహుమైన విశేష్యములకును నడుమ అగు గాని అయిన గాని ఔ గాని వచ్చును అప్పుడు విశేష్య మే విభక్తిలో నున్నను విశేషణము మాత్రము ప్రథమావిభక్తిలోనే ఉండును

అగు - అయిన - ఔ - అవు - ఇవియు ధాతుజ విశేష

ణముచే కాన ధాతుజ విశేషణముపై నివి మరలఁ జేరవని యెఱుంగుఁడు

సుందరుఁడగు రాముని - సుందరుఁ డయిన రామునికి - సుందరుఁ డౌ రాముని వలన మొ

చక్కనివాఁడగు మన్మథుని రతి పెండ్లాడెను

విభక్తి మాఱినను లింగవచనములు మాఱవు

సర్వనామములు

21 విశేష్యము పునరుక్తినిరసింపుటకు సర్వనామముల వాడుదురు ఆ - ఈ - ఏ నీ నా - తన ఒకటి - మొదలైనవి సర్వనామములు

22 సర్వనామములకు లింగవిభక్తి వచనములు గలవు విశేషణము చేరనపుడు సంబోధనము లేదు

ఓ చిన్నవాఁడా ఓ పెద్దదానా

చిన్న - పెద్ద అను విశేషణములతోఁ జేరుటచే సంబుద్ధి వచ్చెను ఉత్తమ మధ్యమ పురుషములలో లింగభేదము లేదు ప్రథమ పురుషమునఁదే పుం స్త్రీ నపుంసకలింగ భేదములకలదు

23 పురుషబోధక సర్వనామములు ప్రథమ మధ్యమ ఉత్తమ పురుషములం దెన్నును

ప్రథమ ఆ ఈ ఏ శబ్దములవలన నేర్పడును వాఁడు వీఁడు ఎవఁడు మొ

మధ్యమ నీ-శబ్దమువలన నేర్పడును నీవు-మీరు- మొ

ఉత్తమ నా-శబ్దమువలన నేర్పడును నేను-మేము-మొ

24 ప్రశ్నవాచక సర్వనామములు ప్రశ్నించుట కుపయుక్తము ఎ - ఎవఁడు - ఏది - ఏవి మొ

25 సంఖ్యావాచక సర్వనామము లంకెలను దెల్పును ఇద్దరు – మూఁడు – నాలుగు మొ

వీనికి విశేష్యములు పరమైనచో నివి విశేషణములగును విశేష్యములకుబదులుగావచ్చినచో సర్వనామధర్మముపట్టునది

అవ్యయములు

26 లింగభక్తి వచనములు లేనివి అవ్యయములు

27 శబ్దము పుట్టుకలోనే అవ్యయములుగా నున్నవి ప్రతిపదోక్తావ్యయములు

అంతన్ – మొదలైనవి (2 పా 5 సూత్రము క్రిందివి) మఱియు 3 పా 3 సూత్రమునండలి–అక్కటాదులు

28 వ్యాకరణ సూత్రము వలన నేర్పడి యవ్యయత్వము నందినవి లాక్షణికములు

అవ్యయత్వము నందుట అన గా 26 సూత్రము పట్టుట

అసమాపక క్రియ లన్నియు లాక్షణికావ్యయములే

వండి–వండక–వండుచున్–వండక్–వండఁడుని–వండినన్ మొ

క్రియలు

29 పనిని తెలియఁ జేయునది క్రియ

30 సమాపకాది క్రియల మొట్టమొదటి రూపము ధాతువు ధాతువు లన్నియు ఉకారాంతములు

అనఁగా ధాతువు పైఁ గొన్ని ప్రత్యయములు చేరఁగా సమాపకాది క్రియ లగును ధాతుబీజమునుండి సమాపకాది క్రియావృక్షముద్భవిల్లును

31 సకర్మకములు అకర్మకములు అని ధాతువులు రెండు రకములు

32 కర్మతోఁ గూడినవి సకర్మకములు

వాఁడు తినుచున్నాఁడు వాక్యములో కర్మపదము లేకున్నను ఎవనిని-ఎవరిని దేనిని మున్నగు ద్వితీయాంతముల తో ప్రశ్నింప వీలున్నంజాలు సకర్మకమే

33 కర్మపదము ద్వితీయా విభక్తి తో నుండుంగాన ద్వితీయాంతముగా ప్రశ్నించితిమి

ఎవనిని ఎవరిని— ఇవి ద్వితీయా విభక్త్యంతములు

34 అచేతనము ద్వితీయకుం ప్రథమ బహుళముగా నగును అచేతనము లనఁగా ప్రాణము లేనివి

వా డు పూలు దెచ్చెను వా డు పూలను దెచ్చెను

తెచ్చెను అను క్రియను మాత్రమే విన్నవాఁడు దేనిని తెచ్చెనని ప్రశ్నించును జవాబు పూలు తెచ్చెను అని వచ్చును ఇట్లు కర్మపదము ప్రథమలోనున్నను ద్వితీయాంతముగానే ప్రశ్నింపవలయును

35 కర్మము లేనివి అకర్మకములు

వా డు నవ్వుచున్నాఁడు

దేనిని నవ్వుచున్నాఁడని ప్రశ్నింతుమా ? ప్రశ్నింపము అసలు ప్రశ్నమే పుట్టదు ఇట్టివి అకర్మకములు

ఏడ్చు-సిగ్గుపడు నవ్వు - ఉండు-నిలుచు - మేల్కాంచు - బ్రతుకు-నిద్రించు-చచ్చు మొదలైనవి అకర్మక ధాతువులు

36 కర్త్రర్థక ధాతువుపై 'ఇంచు' చేరిన ప్రేరణ ధాతువు అగును

కొట్టు-తిట్టు-చదువు బ్రతుకు-వ్రాయు - చేయు మొదలైనవి కర్త్రర్థక ధాతువులు కర్తను చెప్పునవి కర్త్రర్థకములు

కర్తృార్థకమున పనిని తానే చేయును వాఁడు చదువు చున్నాడు ప్రేరణార్థకమున పనిని ఒదిరులచే చేయించుచు వాఁడు చదివించుచున్నాడు

కర్తృార్థక ధాతువు — కొట్టు

ప్రేరణార్థక ధాతువు - కొట్టించు

37 ఇత్వముగాని ఎత్వముగాని పరమగుచో ధాతువు నడిమి ఉకార మికార మగును

చదువు+ఇంచు - చదు - వించు చదివించు (చదువు అను దానిలోని దు వర్ణము ది వర్ణమైనది) చదువు+ ఎను = చదివెను మొ

38 సకర్మక ధాతువుపై కొను చేరిన ఆత్మ నేపద ధాతు వగును అకర్మక ధాతువుపై కొను చేరదు

వండు—కొను=వండుకొను

ఫలము తనకైనచో ఆత్మనేపదము పరునికిఁ గూడ నైనచో పరస్మైపదము

39 కొను చేరునపుడు దానికి పూర్వమందలి ఉత్వము నకు వైకల్పికముగా ఇత్వము వచ్చును యాంతధాతువులపై నిత్యముగా ఇ త్వము వచ్చును

వండు-కొను వండికొను వండుకొను - రెండు రూపము లుండును చేయి+కొను చేయు+ఇ - కొను - చేసికొను (40 సూ) చేసుకొను వ్రాసుకొను ఇట్లు వ్రాయరాదు

40 ఇంచు గాక తక్కిన ఇకార ఎకారము లాదియందు గల ప్రత్యయములు పరమగుచో ధాత్వంత మందలి యకా రము సకార మగును

చేయు ఇ-కొను (39) చేసు + ఇ-కొను (యు - అనినది సు అయినది 40 సూ) చేసికొను

వ్రాయు - వ్రాసి - వ్రాసిరి - వ్రాసితిని - వ్రాసితిరి - వ్రాసితివి మొ

వ్రాసెను - వ్రాసెదను - వ్రాసెమును - వ్రాసెడిని - వ్రాసెడివాఁడు మొ

41 ప్రేరణ ధాతువుపై కొను 'చేరిన ప్రేరణాత్మనే పద ధాతు వగును

ప్రేరణధాతువు-కొట్టించు ప్రేరణాత్మ నేపదధాతువు-కొట్టించుకొను-కొట్టించికొను

✓42 సకర్మకధాతువుపై 'అఁబడు చేరిన కర్మార్థకధాతు వగును వ్రాయు+అఁబడు-వ్రాయఁబడు

అకర్మకధాతువుపై అఁబడు చేరదు

43 ఈ ఐదురకములధాతువులు అసమాపక సమాపకము లుగను విశేష్య విశేషణములుగను ఆ యా ప్రత్యయములు చేరుటచే నగును

1 కొట్టు - కర్తృార్థక ధాతువు

2 కొట్ట బడు - కర్మార్థకధాతువు

3 కొట్టుకొను - ఆత్మనేపదధాతువు

4 కొట్టించు - ప్రేరణార్థక ధాతువు

5 కొట్టించుకొను - ప్రేరణాత్మనే పదధాతువు

44 ధాతువులకు చివర ట చేరుటచే భావార్థకము అమి చేరటచే వ్యతిరేక భావార్థకము అగును ఇవి విశేష్యములు ధాతువులనినపుడు 5 రకముల ధాతువు లగును

కొట్టుట కొట్టించుట-కొట్టుకొనుట మొ

కొట్టమి-కొట్టఁబడమి కొట్టుకొనమి మొ

45 ధాతువు లా యూ ప్రత్యయములు చేరుటచే ఆరు విధముల అసమాపక క్రియలగును

I ఇ ఇగంతము-కొట్టు+ఇ=కొట్టి కొట్టించి మొ॥

I అక అకాంతము-కొట్టు+అక=కొట్టక కొట్టింపక మొ

III చున్ చున్నంతము-కొట్టు+చున్=కొట్టుచున్ కొట్టఁబడుచున్ మొ

IV అన్ అన్నంతము కొట్టు+అన్=కొట్టన్ కొట్టఁగన్ కొట్టింపన్ మొ

V డున్ డున్నంతము-కొట్టుడున్ కొట్టించుచున్ కొట్టుకొనుడున్ మొ

VI ఇనన్-ఇనన్నంతము-కొట్టు+ఇనన్=కొట్టినన్ కొట్టించినన్ మొ

✓46 ధాతున్నుు భూతార్థక వర్తమానార్థక భవిష్యదర్థక తద్ధర్మార్థక వ్యతిరేకార్థకము లను నైదు రకముల విశేషణములుగా మారుట

వండిన బాలుఁడు వండుచున్న బాలుఁడు మొ

(3 పా 7-సూ చూఁడుఁడు)

47 ధాతువులకు కాలార్థక ప్రత్యయములు చేరినపిదప వానిపై పురుష బోధక ప్రత్యయములు చేరఁగా సమాపక క్రియ లగును వండు-అఁగల-ఁడు=వండఁగలఁడు

✓48 సమాపక క్రియలకు భూత వర్తమాన భవిష్యత్తా లములును తద్ధర్మ వ్యతిరేక ప్రార్థనాద్యర్థకములను లింగ పురుష వచనములం గలవు

49 దురు వుము నుము ఇవి పురుషబోధక ప్రత్యయములు మొదటి జంట ప్రథమ పురుషైక వచన బహువచనములను రెండవ జంట మధ్య పురుషైకవచన బహువచనములను మూఁడవజంట ఉత్తమ పురుషైక వచన బహువచనములం గ్రమముగాఁ దెల్పును

ధాతువు	కాలబోధకము	పురుషబోధకము	
వండు	చున్నా	ఁడు	ప్రథమ
వండు	చున్నా	రు	
వండు	చున్నా	వు	మధ్యమ
వండు	చున్నా	రు	
వండు	చున్నా	ను	ఉత్తమ
వండు	చున్నా	ము	

వివరముగా (lll for n) లోఁ జదివితిరిగదా

చకార మెప్పు డెట్లు మాఱును ?

50 ప్రార్థనార్థక ప్రత్యయములును అకారాది ప్రత్యయములును పరమగునపుడు ప్రేరణధాతువుయొక్క చకారము పకారముగాను అసలు ధాతువులోనే ఉన్న చకారము వకారముగాను మాఱును

1 ము-ఁడు ఇవి ప్రార్థనార్థక ప్రత్యయములు ధాతువునకు చేర ప్రార్థనార్థక సమాపక క్రియ యగును

అకారాది ప్రత్యయములు

11 అఁగల – భవిష్యదర్థము నిచ్చు ప్రత్యయము ఇది

ధాతువునకు చేరును విడప నా ధాతువు సమాపక క్రియగాను విశేషణముగాను కా గలదు

✓ 11 అబఁడు ఇది కర్తృార్థక ధాతువునకు చేర కర్మార్థక ధాతు వగును కర్మార్థకధాతువునుండి సమాపక అసమాపక విశేష్య విశేషణము లుదయించును

✓ 1V అ – ఇది వ్యతిరేకార్థక ప్రత్యయము – ధాతువునకఁ జేరును దానిపై పురుషబోధక ప్రత్యయములు చేర సమాపకక్రియ యగును దానిని వ్యతిరేకార్థక క్రియ యందురు

V అకు-వ్యతిరేక ప్రార్థనార్థక ప్రత్యయము ఇది ధాతువునకుఁ జేరినపిదప దానిపై ఏకత్వమున 'ము ఒహుత్వమున 'ఁడు చేర వ్యతిరేక ప్రార్థనార్థకక్రియ యగును

V అని ఇది ధాతువునకుఁ జేరిన వ్యతిరేకార్థక విశేషణమగును

VI అమి – ధాతువునకుఁ జేర వ్యతిరేక భావార్థక మగును

VI అక – ధాతువునకుఁజేర అన్నంతాసమాపక క్రియ అగును

1X అక – ధాతువునకుఁ జేర అకాంతాసమాపక క్రియ యగును ప్రేరణ ధాతువుయొక్క చకార మిూ 9 ప్రత్యయములు చేరినపుడు పకార మగును

వండించు + ము = వండింపుము (ఏకవచనము) } ప్రార్థనార్థకము
వండించు + ఁడు = వండింపుఁడు (బహువచనము) }

వండించు + ఆఁగల – వండింపఁగలఁడు (భవిష్యత్కాలము) వండింపఁగలబాలుఁడు (భవిష్యద్విశేషణము)

వండించు + ఆఁబడు - వండింపఁబడు - కర్మార్థక ధాతువు వండింప బడుచున్నాఁడు మొ

IV వండించు + అఁడు-వండింపఁడు వండింపము మొ వ్యతిరేకార్థక క్రియ

V వండించు + ఆకుము వండింపకుము వండింపకుఁడు వ్యతిరేక ప్రార్థనార్థక క్రియ

V వండించు + అని వండింపనివాఁడు - వ్యతిరేకార్థక విశేషణము

VI వండించు + అమి-వండింపమి వ్యతిరేక భావార్థకము

V వండించు + అఁ-వండింపఁ- అన్నంతాసమాపకము

X వండించు + అక- వండింపక- అకాంతా సమాపకము

నిలుచు-పిలుచు మొదలైన ధాతువులలోని చకారములు శబ్దము పుట్టుకలోనే యున్నవి సూత్రముల వలన వచ్చినవి కావు అట్టి చకారములపై 9 రకముల ప్రత్యయములు పరమైనపుడు వ కారములుగా మాఱును

I పిలుచు-ము=పిలువుము పిలువు డు ప్రార్థనార్థక క్రియ

I పిలుచు+అఁగల=పిలువఁగలఁడు పిలువఁగలవాఁడు భవిష్యదర్థకము

III పిలుచు+అఁబడు - పిలువఁబడు—కర్మార్థకధాతువు

IV పిలుచు+అ - పిలువఁడు పిలువము పిలువవు వ్యతిరేక క్రియ

V పిలుచు+అకు = పిలువకుము పిలువఁడు - వ్యతిరేక ప్రార్థనార్థక క్రియ

V పిలుచు+అని=పిలువనివాఁడు-వ్యతిరేకార్థకవిశేషణము

V పిుచు + అమి పిలువమి - వ్యతిరేక భావార్థకము

V 1 పిలుచు+అక్ పిువక్ పిలువఁగక్ - అన్నంతాస మాపకము

1X పిలుచు + అక = పిలువక అకాంతాసమాపక క్రియ

51 తద్ధర్మార్థమున ప్రథమ పురుష పుం స్త్రీ లింగబహు వచనములందును మధ్య మోత్తమ పురుషము లందును ధాతువునకు దు చేరును పిద్ధ పురుషబోధక ప్రత్యయ ములు చేరును వ్రాయించు దు-రు అని యుండఁగా

52 ధాతువుయొక్క ను వర్ణమునకు దకారము పర మగుచో నారెంటికి తకారము నిత్యముగా నా దేశమగు

వర్ణమంటిమిగాన ఇంచు లోని చకారమును గూడ గ్రహింపుఁడు

వ్రాయించు+దురు వ్రాయింత్ +ఉరు (చు అనుదానికి దు లోని ద్ అనుదానికి అనఁగా చుద్ అనుదానికి త్ ఆదేశమయ్యె)

వ్రాయింతురు (దు లోని ద్ అనునదే పోయినది కాని దు లోని ఉ పోలేదు-అది ఇపుడు త్ తో కలిసినది)

చేయింతును - కోయింతువు మొ

పిలుచు - దుము పిలుచు-ద్ +ఉము (దు అక్షరమును విడఁదీసితిమి) పిలు త్ + ఉము చుద్ - నకు త్ వచ్చెను) పిలుతుము (త + ఉ = తు) గెలుతువు నిలుతురు-తలఁతురు మొదలైనవి

(a) దకారమునకు పూర్వాక్షరము చకారమైననే తకా రాదేశము లేనియెడల తకారము రాదు

వ్రాయి + దురు వ్రాతురు కాదు వ్రాయుదురు అనియే యుండును

(b) ఉభయకర్తృక ప్రార్థనాద్యర్థకమునను ధాతువునకు ద చేరును అప్పుడును తకారాదేశము అగు

వ్రాయించు-దము వ్రాయించుద్ అ-ము (ద అక్షర మును విడ దీసితిమి) వ్రాయింత్ - అము (చుద్ - నకు త్ వచ్చెను) వ్రాయింతము మొ

(c) రెండు చకారము లుండుచో తకారములను రెండు వచ్చును అనఁగా ద్విత్వచకారమునకుద్విత్వతకారమువచ్చును

వచ్చు-దురు - వత్తురు మెచ్చుదురు - మెత్తురు

చచ్చుదురు - చత్తురు ఇచ్చుదురు - ఇత్తురు మొ

53 వ్యతిరేకార్థక మధ్యమపురుష క్రియలకు అన్నాదులు పరమైన ప్రార్థనార్థక మగును

అన్న-అయ్య-అమ్మ-ఎ-ఏ-ఒ-ఓ-ఇవి అన్నాదులు

చేయవు-చేయరు-ఇవి రెండు వ్యతిరేక మధ్యమ పురుష క్రియలు చేయవయ్య-చేయవన్న-చేయరయ్య-చేయవన్న - చేయవమ్మ చేయవె-చేయవే-చేయరె-చేయరే - చేయవో-చేయవో మొదలైనవి ప్రార్థనార్థ మిచ్చును

54 తద్ధర్మ భూతక్రియలకు అన్నాదులు పరమైనచో ప్రశ్నార్థక మగును

తద్ధర్మము-సేవింతువన్న? పెద్దిలఁ గొలుతువయ్య?

భూతము-సేవించితివయ్య? పెద్దిలఁ గొలిచితివయ్య

55 భావార్థక ట వర్ణకమునకు యు' పరమైనచో ననంతరమను నర్థమును గొండొకచో సూచించును

రాముఁ డనుటయు లక్ష్మణుం డిట్లనె

అనుటయు - అనిన యనంతర మని అర్థము

56 అన్నంతముల మీఁద వలయ్వాదులు చేరును

వలయును-వలెను-వలదు-కూడును - కూడదు - చెల్లును - చెల్లదు - తగును - తగదు - వచ్చును - రాదు మొదలైనవి వలయ్వాదులు

చూడఁ వలయును - చూడవలయును (ద్రుతలోపము) చూడవలెను-చూడవలదు-చూడఁగూడును- చూడంగూడును చూడఁగూడదు - చూడఁగాఁగూడదు - చెప్పఁగాఁ డెల్లను చెప్ప దగును - వినఁదగదు - వినఁగావచ్చును - విన రాదు అన్నంతముల ద్రుతము వలయ్వాదులు చేరువో స్వతస్వ రూపముం బొందదు

---

17 పా ర ము

త ద్భ వ ము లు

1 ఆంధ్రమున తత్సము తద్భవ దేశ్య గ్రామ్య పదములు కలవు

2 తద్భవ మచ్చ తెనుఁగు తద్భవ పదములు అచ్చ తెలుఁగులోనేకాని సంస్కృతమున నుండవు

3 సంస్కృతభవము తద్భవము

సంస్కృతభాషనుండి పుట్టినది తద్భవము

పుట్టుట అనఁగా వర్ణలోప వర్ణాగమ వర్ణాదేశ వర్ణ వ్యత్యయాది భేదముల వలన రూప మేర్పడుట (ప్రాకృత

నమము - ప్రాకృతభవము బాలురకు వలదు ఒక భాషయే రాక గిజగిజలాడుచుండ ప్రాకృతభాషంగూడ నెల్లు తెచ్చి పెట్టుదు ?)

4 వర్ణలోపాగమాదుల వలన వికారము చెందినది గాన వికృతియనియు తద్భవము నందుచు సంస్కృతము ప్రకృతి తద్భవము వికృతి

5 అన్ని ప్రకృతులకు వికృతు లుండవు

6 తద్భవములు కాని అచ్చ తెలు గుపదములు దేశ్యము లనఁబడును ఆంధ్రదేశమున నాంధ్రులు వాడునవియు నందఱకుం దెలిసినవనియు తద్భవములు కానివియు నగు పదములు దేశ్యములు

దేశమునందు పుట్టినవి దేశ్యములు

దూడ - మేడ - కోఁత - వాఁడు - అతఁడు - చెవి - కన్ను - ఊరు - పేరు - ఇల్లు మొ

7 అచ్చ తెఱఁగున తద్భవ దేశ్యములు మాత్రముండును తత్సమపదము లచ్చ తెఱఁగు బాసలో నుండవు అచ్చ తెలుఁగున పద్యము వ్రాయుట కష్టము కాని సమర్థులగు కొందఱు కవులు కావ్యములు వ్రాసిరి యయాతిచరిత్ర అచ్చ తెలుఁగు రామాయణము నీలాసుందరీ పరిణయము మొ॥

(సంస్కృతము వికారముచెంది తద్భవమగుట అనేక విధములుగానఁ గొన్నింటిని దికూచకముగాఁ దెలిపెదను ఇందువలన ఎది ప్రకృతి ఏది వికృతి అని బాలు రడుగకుంటకే కాని వారు క్రొత్తవానిని సృష్టించుటకుఁగాదు)

8 శిశుభాషణముగా తద్భవ ముండును

చిన్నపిల్లలు మాటలాడుచున్నట్లు తద్భవముండును వారు ళఘు మున్నగు కరినాక్షరములఁగాని సంయుక్తాక్షరములఁ గాని నోట నుచ్చరింపలేక ఏదోయొక విధముగా నుచ్చ రింతురు అట్లే తద్భవమైనగి ఈ భావము మది నిల్పుఁడు

9 సంస్కృతమున నుండి అచ్చు తెనుఁగున లేని వర్ణ ములు 19 ఋ ౠ ఌ ౡ

ళ ఘు ఙ చ ఝ ఞ ర ఢ థ ధ ఫ భ శ ష

10 అచ్చు తెనుఁగుననుండి సంస్కృతమున లేని వర్ణ ములు 6 ఎ ఒ ఁ ఁ చ ఙ ఱ

11 సంస్కృతమునను అచ్చు తెలుఁగునను ఉన్న వర్ణ ములు 3 అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఐ ఓ ఔ ం

కగ చజ టడణ తదన పబమ యరలవ సహళ

12 అచ్చు తెలుఁగున లేని సంస్కృత వర్ణములకు వాని సజాతీయములే తద్భవమున వచ్చును (కొన్ని పదములలో నని యంతట గ్రహింపుఁడు)

13 ఋ వర్ణమునకు రేఫము

ఋషి – రుసి ఋక్ష – రిక్క = నక్షత్రము ఋక్షము = రొక్కము

ఋవర్ణమునకు రేఫము ఉచ్చారణ సామ్యముం బట్టి వచ్చి నట్లు కనఁబడుచున్నది

ఙ ఞ ఌ ౡ ఇవి ప్రత్యేకాక్షరములుగా నున్న పదము లుండవు విసర్గముగూడ (స్ – ర్) ఒక వర్ణము చెడి యైనట్లు కనఁబడుచున్నది

14 ఖ ఛ ర ఢ ఫ లకు కచటతపలు వచ్చును

ఖ — క ముఖము – మొకము సఖి – సకి – సుఖము – సుకము శిఖ – సిక

ఛ—చ అచ్ఛము-అచ్చము ఛవి-చవి ఛాయ-చాయ ఇచ్ఛ - ఇచ్చ స్వచ్ఛము – సొచ్చెము

ర — ట పాఠీనము – పాటీనము = ఒక చేప శుంఠి – సొంటి పీర – పీట రొక్క – టక్కు

ఢ—త కఢ – కత వ్యథ – వెత కంథ – గంత గ్రంథి – కంతి స్థిరము – తిరము స్థూలము – తోరము

ఫ—ప ఫలక (ము) – పలక స్ఫటిక – పటిక స్ఫోటక ము – పోటకము

15 ఘ ఝ ఢ ధ భ లకు గజడదబలు వచ్చును

ఘ—గ ఘంట – గంట ఘోరము – గోరము ఘూరి – గారె ఘటిక-గడియ ఘటికారము-గడియారము ఘుఘ్ఘుర – గురగర

ఝ—జ ఝుకటము – జగడము జంఝూటము – జంజాటము ఝుడితి-జడితి = వేగము ఝుర – జక్కర = సెలయేఱు

ఢ — డ ప్రౌఢ – ప్రౌడ ఢులి – డులి = ఆఁడు తాఁబేలు ఢక్క – డంకా ఢోల – డోలు

ధ — ద ధర్మము – దమ్మము ధాత్రీ – దాది ధూపము – దూపము వృద్ధ-పెద్ద బుద్ధి బుద్ది ధాతి-దోవతి ధూళి-దూళి

భ—బ భక్తుఁడు – బత్తుఁడు భుక్తి—బుత్తి భగ్నము – బన్నము

16 సంశ్లిష్టాక్షరములో నొకటి శేషించును

అనఁగా సంశ్లిష్టాక్షరమునఁ గ్రిందిదిగాని మీఁదిదిగాని ఒకటి లోపించి యొకటి మాత్రమే మిగులును

స్వామి—సామి స్వేద (ము + నేద పంక్తి - బంతి

17 ఆ శేషించినది అనాద్యక్షరము హ్రస్వపూర్వము నగుచో ద్విత్వమొందును

అనాద్యక్షరము = మొదటి యక్షరము కానిది

హ్రస్వపూర్వము = పూర్వమందు హ్రస్వాక్షరముగలది

ఉన్మాదము ఉమ్మాదము (న్మా ఇది సంశ్లిష్టాక్షరము 16 నూ ప్రకారము 'మా శేషించినది మా రెండవ యక్షరము దానికి పూర్వము 'ఉ అను హ్రస్వమున్నది కాన మా ద్విత్వమొంది ఉమ్మాదము అయినది

ముక్తి = ముత్తి భక్తుఁడు - బత్తుఁడు

18 క్షకారమునకు క ప చ లలో నేదేని వచ్చును

క్ష—క లాక్ష - లక్క పక్షి - పక్కి దక్షిణము - దక్కినము యక్షులు - జక్కులు పరీక్షించి - పరికించి క్షారము - కారము ద్రాక్ష - దాక

క్ష—స క్షేమము - సేమము క్షురితము - సురియ=మంగలి కత్తి

క్ష—చ భిక్షు - భించు = చెఱకు భిక్షము - బిచ్చము లక్షణము-లచ్చనము లక్ష్మి-లచ్చి ప్రత్యక్షము పచ్చ్చము

19 జ్ఞ కారమునకు న కారము వచ్చును

ఆజ్ఞ ఆన ఆజ్ఞప్తి-ఆనతి- సంజ్ఞ-సన్న యజ్ఞము-జన్నము విజ్ఞాపనము-విన్నపము ప్రతిజ్ఞ ప్రతిన విజ్ఞానము-విన్నాణము

20 స్వకారమునకు 'సొ' వచ్చును

స్వచ్ఛము-సొచ్చెము=నిర్మలము స్వతంత్రము-సొతంత్రము=హక్కుగలది స్వత్వము - సొత్తు = హక్కు స్వరము - సొరము=ధ్వని స్వర్ణము - సొన్నము = బంగారము

21 కొన్ని పదాలకు కియ్య తొలఁగును

జ్యోతి-జోతి మాణిక్యము-మానికము ఈర్ష్య -ఈరసము

22 కొన్నిపదాలకు కియ్య తొలఁగి ఎత్వ ద్విత్వములు వచ్చును

పద్యము పద్దెము పుణ్యము - పున్నెము కన్య - కన్నె అభ్యాసము- అబ్బెసము సస్యము - సన్నెము వాద్యము - వాద్దెము విద్య - విద్దె సంధ్య - సందె

23 కొన్ని పదాలకుక్రారం తొలఁగును

ప్రసాదము-పసాదము ప్రభువు-పబువు ప్రవాళము - పవడము, ప్రాయము-పాయము

24 కొన్నిపదాలకువలపలగిలకతొలఁగి ద్విత్వమువచ్చును

(సర్పము) సప్పము-సప్పము (కర్పూరము)కప్పూరము-కప్పురము (వర్తి) వత్తి - వత్తి (అర్పణము) అప్పణము-అప్పనము

పూర్వము వలపలగిలకి యిచ్చియే వ్రాయుచుండిరి అది యిపుడు పరిక్షీణమైనది

25 ఎకారాదేశము అకారమునకు

వీణ వీణె ముస్త-ముస్తె (6 సూత్రమిచటపట్టలేదు)పట్ట (ము)-పట్టె జాల (ము)-జాలె దండ (ము) దండె గద-గుదె

26 ఉవాదేశము అకారమునకు అర్ఘ(ము) - అగ్గువ సత్వ (ము) - సత్తువ త్యాగ (ము)-తెగువ కుల్య-కాలువ (16 సూత్రమును మఱువకుఁడు)

27 ఉకారాదేశము అకారమునకు

యామ(ము) - జాము తేజ (ము) - తేజు

వైద్య = వెజ్జు కాచ - (ము) - గాజు

8 ఒకారము ఉకారమునకు వచ్చును

కుంతి - గొంతి కులము-కొలము తుండము-తొండము

23 హయులలో అచ్చుమాత్రము శేషించును (హల్లులు లోపించును)

హంస-అంచ హరణము-అరణము హర్షము-అరుసము హితము-ఇతవు హిమము ఇవము హితము ఇతము హేరాళము-ఏరాళము యశము-అసము

30 ణ కారమునకు నకారము వచ్చును

విష్ణుఁడు=వెన్నుఁడు సాణ (ము) - సాన తూణ(ము)-దొవ వేణి-వేనలి ద్రోణి-దోన ప్రాణము-పానము చణక - సెనగ ప్రయాణము-పయనము

31 శ ష ల కు సకారము వచ్చును

శ - స - శాల-సాల ఆశ-ఆస దిశ-దెస ఆకాశము-ఆకసము ఆపోశనము ఆపోసనము శుల్కము - సుంకము

శలాక – సలాకు శంఖ (ము) – సంకు శయ్యా-సెజ్జ శక్తి-సత్తి శిఖ – సిగ శృంగారము – సింగారము శిశువు-సిసువు

ష – స – రోషము – రోసము దోషము – దోసము వేషము – వేసము భాష – బాస విషము-విసము మషి-మసి నిమిషము-నిమిసము

తెలుఁగులోలేని సంస్కృత వర్ణములు తెలుఁగులోనికి వచ్చునపుడు సజాతీయములైన తెలుగున్నక్షరములుగామారుట సరియేగాని తెలుఁగులోనున్న వర్ణములును సంస్కృతము నుండి వచ్చునపుడు కొన్ని మాఱుచున్నవి చూడుడు

32 యకారమునకు జకారము వచ్చును

యక్షులు-జక్కులు యోగి-జోగి ద్యూతము-జూదము యౌవనము-జవ్వనము యమునుడు-జమునుడు యత్నము-జతనము

33 కకారమునకు గకారము వచ్చును

కుంతి-గొంతి కుడ్యము-గోడ ద్విక-దుగ కంథ-గంత

34 టకారమునకు డకారము వచ్చును

జట-జడ కరండము-కరాటము అటవి-అడవి మంటపము-మండపము ఘాటి-చాడి కర్ణాటము – కన్నడము వటువు- వడుగు

35 తకారమునకు దకారము వచ్చును

మతి-మది ద్యూతము-జూదము హరితాళము అరిదళము

ద్యూతము 16 సూత్రము ప్రకారము యూతము అగును 32 సూత్రప్రకారము జూతము అగును 35 ప్రకారము జూదము అగును అంతట నిట్లే యెఱుంగునది

36 క హ లకు యకారము వచ్చును

క య అగుట దీర్ఘిక - డీ్ఘయ

మల్లిక - మల్లియ

హ-య అగుట స్నేహము - నెయ్యము సందేహము

37 చ స లనోన్యము వచ్చును [సందియము

చ-స అగుట నారాచము-నారసము చిత్రా-సాద చూర్ణము-సున్నము చోద్యము సోద్దెము చంపకము-సంపెగ

స చ అగుట హంస-అంచ సింధురము - చెందిరము

38 త చ వర్గము లనోన్యము వచ్చును

తవర్గమునకు చవర్గము - జాతి జాజి [ప్రాంతము - పజ్జ రథ్య-రచ్చ తిక్త(ము)-చేదు త్యాగము-చాగము-తేగము ద్యూతము-జూదము భూత(ము) - బూచి

చవర్గమునకు తవర్గము చించ-చింత [వ్రజ-[వ్రేత సూచి-సూది గుచ్ఛ(ము)-గుత్తి

39 సంశ్లిష్టాక్షరము చితుకును

లగ్నము-లగనము రత్నము-రతనము విస్మయము-విసుమయము మంత్రము-మంతరము భస్మము-బసుమము మర్యాద-మరియాద మంత్రి మంతిరి శ్రీ-సిరి ద్వారము-దువారము విద్య-విద్దియ [ప్రేమ-పెరిమ విశ్వాసము విసువాసము ముగ్ధ - ముగుద చిత్తకుట యననేమో చెందు పదముల నుచ్చరించి [గ్రహింపుఁడు

40 వర్ణలోపము

అంత్యవర్ణము లోపించుట-పున్నాగ(ము) - పొన్న కాన న(ము)-కాన తామరస(ము) - తామర దేవాలయము-

దేవళము ఖలీనము - కల్లెము ఉపరిగేహ్ము - ఉప్పరిగె అంచ్ము - అంచు సంతాప్ము - సంతు ప్రాచీప్ము - ప్రాఁచి

మధ్యాక్షరము లోపించుట - జీవితము - జీతము త(ము) - సంత కల్పామము - కయ్యము నియ్యమము - నేమము అమావాస్య - అమాస అమవస పాయ్యసము - పాసెము శాశ్వతము - సతము

4 వర్ణాధిక్యము

మఱొకవర్ణ మెక్కువగా వచ్చుట - చంద్రమస్ - చంద మాను లోధ్ర లొద్దుగ దంభ - దబ్బ దేవ - దేవ వేణి - వేనలి పణము - పన్నెము రథము - అరిచము వంశము - వన్సము

ఒక స్వరమునకు మఱొకస్వరము వచ్చుట మున్నగు విష యముల యథోచితముగా సరిపెట్టుకొన వు ఇప్పటికే మీకు విసుగెత్తిన దేమో విరమించెదను

---

18 పా ఠ ము

సంస్కృత సంధులు

1 సంస్కృతసంధులు వేఱు తెలు గునంబలి సంధులువేఱు తెలుఁగు సంధుల నేర్చితిరి ఇఁక సంస్కృత సంధుల కొన్నింటినై నవిడఁదీయుటకు మాత్రము నేర్చియుండవలయును

సవర్ణ దీర్ఘసంధి

2 అ ఇ ఉ ఋ ఌములకు సవర్ణములైన అ ఇ ఉ

ఋత్వములు పరమైనచో పూర్వపర స్వరముల రెంటికి దీర్ఘ మాదేశమగును

అ ఇ ఉ ఋ లన్నపుడు దీర్ఘములంగూడ గ్రహింపవలెను

అ వర్ణమునకు అ ఆ లు సవర్ణములు

ఇ ఇ ఈ సవర్ణములు

ఉ ఉ ఊ సవర్ణములు

ఋ ఋ ౠ సవర్ణములు

సవర్ణమనగా సమానమైన వర్ణమని అర్థము

అకారమునకు ఇకారము ఇకారమునకు ఉకారము ఇట్లు అసవర్ణములు

పూర్వ పరస్వరముల రెంటికి దీర్ఘమాదేశమగు ననఁగా పూర్వమందున్న అచ్చును పరమందున్న అచ్చును బోఁగొట్టి రెంటిస్థానమున ఒక దీర్ఘము మాత్రము వచ్చునని భావము

అకారము 4 విధములు

అ + ఆ = ఆ రామ+అనుజుఁడు

రామ్ + అ-అనుజుడు (మ అను దాని విడదీసితిని)

రామ్-ఆ-నుజుడు (పూర్వపరముల అఅలకు ఆ వచ్చెను

రా మా నుజుఁడు = రాముని తమ్ముఁడు

అ + ఆ = ఆ శివ + ఆలయము

శివాలయము = శివునిగుడి

అ + అ = ఆ విద్యా + అర్థి = విద్యార్థి

ఆ + ఆ = ఆ మహా + ఆనందము - మహానందము

ఇకారము

ఇ + ఇ = ఈ కవి + ఇంద్రుఁడు = కవీంద్రుఁడు
ఇ + ఈ = ఈ కవి + ఈశ్వరుఁడు = కవీశ్వరుఁడు
ఈ + ఈ = ఈ మహీ + ఈశుఁడు = మహీశుఁడు
ఈ + ఇ = ఈ మహీ + ఇంద్రుఁడు = మహీంద్రుఁడు

ఉకారము

ఉ + ఉ = ఊ భాను + ఉదయము
భానూదయము = సూర్యోదయము
ఉ + ఊ = ఊ ధేను + ఊధస్యము
ధేనూధసము = ఆవుపాలు
ఊ + ఉ = ఊ వధూ + ఉపేతుఁడు
వధూపేతుఁడు = భార్యతోఁ గూడిన వాఁడు
ఉ + ఊ = ఊ వధూ + ఊర్మిక
వధూర్మిక = కోడలి యుంగరము

ఋకారము

ఋ + ఋ = ౠ పితృ + ఋణము = పితౄణము మొ
మిగిలిన వాని కుదాహరణము లందుఁ బొటులో నుండవు

గుణసంధి

3 అత్వమునకు ఇ ఉ ఋత్వములు పరమైనచో పూర్వ పర స్వరముల రంటికి వరుసగా ఏ-ఓ-అర్ ఆదేశ మగును

ఏ-ఓ-అర్-వీనికి గుణ మని సంజ్ఞ అందువలన దీనికి గుణసంధి అనిపేరు

ఏకారము

అ + ఇ = ఏ మద + ఇభము

మద్ (అ + ఇ) భము

మద్ ఏ భము=మదేభము=మదపుటేనుఁగు

అ + ఈ = ఏ సుర + ఈశ్వరుఁడు

సురేశ్వరుఁడు = ఇంద్రుఁడు

అ + ఇ = ఏ భార్యా + ఇషణము

భార్యేషణము = భార్యయందలి కోరిక

ఆ + ఈ = ఏ మహా + ఈశుఁడు = మహేశుఁడు

ఓకారము

ఆ + ఉ = ఓ సూర్య + ఉదయము = సూర్యోదయము

అ + ఊ = ఓ నవ + ఊఢ=నవోఢ=క్రొత్తపెండ్లామ

ఆ + ఉ = ఓ మహా + ఉగ్రము = మహోగ్రము

ఆ + ఊ = ఓ మహా+ఊర్మ్మలు=మహోర్మ్మలు=పెద్దఅలలు

అర్

అ +ఋ = అర్ వసంత + ఋతువు - వసంతర్తువు

ఆ + ఋ = ఆర్ మహా + ఋషి - మహర్షి మొ

ఋూ మొదటఁగల పదము చిక్కదు

వృద్ధిసంధి

4 అవర్ణకమునకు ఎ ఐలు పరమైన పూర్వ పరములకు ఐ ఆదేశమగు ఓ ఔలు పరమైన ఔ ఆదేశ మగును

అ+ఏ=ఐ ఐకారము వైకుంఠ + ఏకాదశీ=వైకుంఠైకాదశి

ఆ + ఏ = ఐ దయా + ఏధితము- దయైధితము - దయచే వృద్ధిపొందినది

అ + ఐ = ఐ క్రుద్ధ+ఐరావతము క్రుద్ధైరావతము=కోపిం చిన ఐరావతము

ఆ + ఐ = ఐ మహా + ఐశ్వర్యము = మహైశ్వర్యము

ఔకారము

అ + ఓ = ఔ సుగుణ + ఓఘము- సుగుణౌఘము = సుగుణముల సమూహము

ఆ + ఒ = ఔ మహా + ఓఘము-మహౌఘము=పెద్ద ప్రవాహము

అ + ఔ = ఔ గంధక + ఔషధము = గంధకౌషధము

ఆ + ఔ = ఔ మహా + ఔదార్యము = మహౌదార్యము

యణాదేశసంధి

5 అసవర్ణము పరమైనచో ఇ ఉ ఋ ఌలకు క్రమముగా (య్-వ్ ర్ ల వరి లాదేశమగును

ఇ-దీనికి ఇఈ లుగాక తక్కిన అచ్చులు అసవర్ణములు
ఉ-దీనికి ఉఊ లుగాక తక్కిన అచ్చులు అసవర్ణములు
ఋ దీనికి ఋ ౠ లు గాక తక్కిన అచ్చులు అసవర్ణములు

ఇకారమునకు ఇ ఈ లు సవర్ణములు అవి పరమైనచో 2 వ సూత్రము వచ్చును మిగిలిన వాని కిట్లే యెఱుగు డు

ఇ కారమును గొట్టి య్ వచ్చును-ఇదియే 'క్యావడి'యగును
ఉ వ్ వచ్చును-ఇదియే వావత్తు అగు
ఋ ర్ వచ్చును - ఇదియే క్రావడి అగును

ఇకారమునకు క్యావడి

ఇ + అ = య్-కవి + అగ్రణి

కవ్ - ఇ + అగ్రణి (వి అక్షరమును విడదీసితిమి)

కవ్ - య్ + అగ్రణి (ఇకారమునకు 'య్' వచ్చెను)

క వ్ య + అగ్రణి (వకారయకారములు వ్ య అగును
రవ్వగ్రణి
ఇ + అ = య్ అతి + ఆనందము
అత్ -య్ + ఆనందము (ఇకారమునకు య్ వచ్చెను)
అత్ య + ఆనందము (తకారయకారములు కలిసినవి)
అత్యానందము
ఇ + ఉ = య్-అతి + ఉత్సాహము
అ త్ య + ఉత్సాహము = అత్యుత్సాహము
ఇ + ఊ = య్-అతి + ఊనము
అ త్ య + ఊనము- అత్యూనము = మిక్కిలి తక్కువైనది
ఇ + ఋ = య్ - కవి + ఋషి
క వ్ - య్ - ఋషి
క వ్ య - ఋషి - కవ్యృషి = కవి యనెడి ఋషి
ఇ + ఏ = య్-గిరి + ఏకపది
గిర్ - య్ ఏక పది-గిర్యేక పది = కొండత్రోవ
ఇ + ఐ = య్ నృపతి + ఐశ్వర్యము-నృపత్యైశ్వర్యము
ఇ + ఓ = య్ దధి + ఓధనము - దధ్యోదనము
ఇ + ఔ = య్ కవి + ఔత్కర్యము - కవ్యౌత్కర్యము
ఈ + అ = య్ గౌరీ + అధిపతి
గౌర్ -య్ + అధిపతి - గౌర్యధిపతి - శివుడు
ఈ + ఆ = య్ సతీ + ఆగ్రహము సత్యాగ్రహము
ఈ + ఉ = య్ గౌరీ + ఉత్సాహము-గౌర్యుత్సాహము
ఈ + ఊ = య్ మాండవీ+ఊర్మిళలు-మాండవ్యూర్మిళలు

ఈ + ఋు=య్ దేవీ + ఋుతము = దేవ్యృతము - దేవిచే పూజింపఁబడినది

ఈ + ఏ = య్ సతీ + ఏధితము - సత్యేధితము - సతిచే వృద్ధిపొందినది

ఈ + ఐ భారతీ + ఐకమత్యము-భారత్యైకమత్యము

ఈ + ఓ సతీ + ఓజస్సు-సత్యోజస్సు-సతియొక్క-బలము

ఈ + ఔ జననీ + ఔత్సుక్యము-జనన్యౌత్సుక్యము

ఉకారమునకు వా వచ్చు

ఉ + అ-వ్ మృదు + అన్నము
మృద్- వ్ +అన్నము - మృద్వ్ - అన్నము
మృద్వన్నము

ఉ + ఆ-వ్ లఘు + ఆహారము లఘ్వ్-ఆహారము=లఘ్వాహారము

ఉ + ఇ=వ్ శంభు + ఇష్వాసము - శంభ్విష్వాసము-శివుని విల్లు

ఉ + ఈ=వ్ గురు + ఈప్సితము= గుర్వీప్సితము -గురువుచే కోరఁబడినది

ఉ + ఋు=వ్ ధేను+ఋుషభములు ధేన్వ్-ఋుషభములు-ధేన్వృషభములు-ఆవును-ఎద్దును

ఉ + ఏ=వ్ మృదు + ఏలాలత = మృద్వేలాలత-మెత్తని యేలకి తీఁగ

ఉ + ఐ=వ్ గురు + ఐశ్వర్యము=గుర్వైశ్వర్యము

ఉ + ఓ=వ్ మృదు + ఓదనము-మృదోదనము - మెత్తని కూడు

ఉ + ఔ-వ్ విష్ణ+ఔదార్యము=విష్ణ్వౌదార్యము
ఊ + అ-వ్ వధూ+అభీష్టము=వధ్వభిష్టము = కోడలికోరిక
ఊ + ఆ-వ్ వధూ+ఆరోగ్యము=వధ్వారోగ్యము = భార్య యొక్క ఆరోగ్యము
ఉ + ఇ-వ్ వధూ+ఇష్టము=వధ్విష్టము=స్త్రీకి ప్రియమైనది
ఊ + ఈ-వ్ వధూ + ఈప్స = వధ్వీప్స = పెండ్లికూఁతురు యొక్క కోరిక
ఊ+ఋ-వ్ వధూ + ఋణము=వధ్వృణము
ఊ+ఏ - వ్ వధూ+ఏనస్సు-వధ్వేనస్సు=భార్యాపరాధము
ఊ+ఐ - వ్ వధూ+ఐక్యము=వధ్వైక్యము
ఊ+ఓ వ్ వధూ+ఓఢ్యాణము=వధ్వోఢ్యాణము = స్త్రీ వడ్డాణము
ఊ+ఔ-వ్ వధూ+ఔత్సుక్యము=వధ్వౌత్సుక్యము

ఋత్వమునకు క్రావడి

ఋకారము హల్లుతోఁ గూడినపుడు ఴ వక్రువసుడి గాను రేఫము హల్లుతోఁ గూడినపుడు క్రావడిగాను ఉండును

ఴ + అ - ర్ పితృ+అనుజ్ఞ - పిత్ - ర్ - అనుజ్ఞ పిత్ర్ - అనుజ్ఞ = పిత్రనుజ్ఞ
ఴ + ఆ - ర్ పితృ + ఆజ్ఞ - పిత్ - ర్ - అజ్ఞ - పిత్ర్ - ఆజ్ఞ = పిత్రాజ్ఞ
ఴ + ఇ-ర్ పితృ-ఇచ్ఛ-పిత్ర్-ఇచ్ఛ-పిత్రిచ్ఛ=తండ్రికోరిక
ఴ + ఈ-ర్ పితృ+ఈప్స - పిత్ - ర్ - ఈప్స-పిత్రీప్స తండ్రి కోరిక

ృ + ఉ-ర్ మాతృ+ఉత్సంగము-(త్-ర్-=త్ర్)మాత్రు త్సంగము=తల్లియొడి

ృ +ఊ-ర్ మాత్రు + ఊధస్యము - మాత్రూధస్యము = తల్లిపాలు

ృ + ఏ-ర్ దుహిత్రు+ఏకావళి-దుహిత్-ర్-ఏకావళి-దుహిత్రేకావళి=కూఁతుహారము

ృ + ఐ-ర్ దుహితృ + ఐశ్వర్యము-దుహిత్ ర్-ఐశ్వర్యము-దుహిత్ర్ +ఐశ్వర్యము-దుహిత్రైశ్వర్యము

ృ + ఒ-ర్- దుహితృ + ఓధ్యాణము-దుహిత్ ర్ ఓధ్యాణము-దుహిత్ర్ -ఓధ్యాణముదుహిత్రోధ్యాణము-పుత్రిక ఒడ్డాణము

ృ +ఔ-ర్ పితృ + ఔదార్యము-పిత్రౌదార్యము

---

19 పా ఠ ము

అనుకరణ సంధి

1 విసర్గంబున లోపంబగును కనుకరణంబున

అనుకరణమనఁగా అను ధాతువుయొక్క రూపములు అనియె అని-అనుచు-మొదలైనవి ఇవి పరమగుచో పూర్వమందున్న విసర్గ లోపించును

రామ -అనియె రామ-అనియె రామ-య్-అనియె (సంది లేదు గాన యకారాగమము)రామ యనియె

త్వమేవగతి -అనుచు వచ్చె-త్వమేవగతి-అను చువచ్చె-త్వమేవగతి యనుచు వచ్చె మొ

2 నమ శబ్దము తుదిఅకారమునకు ఓ త్వాదేశము విభాష నగును

రామాయన + అనెను

రామాయనమ + అనెను (1 సూత్రము వలన)

రామాయనమో + అనెను (నమ మకారముసోనిఅకారముం గొటి ఓ వచ్చెను

రామాయనమో య్ అనెను (యకారాగమము)

రామాయ నమో యనెను మొ

వికల్పముగాన రామాయ నమయనెను అనియు నన వచ్చును

3 అనుకరణమునఁ దుది హల్లునకు ద్విత్వము వచ్చును

కింతత్ - అనియె కింతత్త్ - అనియె కింతత్తనియె కస్త్వమ్-అనియె కస్త్వమ్మ-అనియె కస్త్వమ్మనియె మొ

4 అనుకరణమున అహమ్ ఆదుల మకారమునకు ద్విత్వము విభాష నగును

దాసోహమ్ - అనెను

దాసోహమ్మనెను దాసోహమనెను

భోక్తవ్యమ్ - అనెను { భోక్తవ్యమ్మనెను / భోక్తవ్యమనెను

దాసోహంబనె భోక్తవ్యంబనె అనరాదు

5 ఉకారాంత నామంబున కనుకరణమందు వకారాగమం బగును

ఇయంధేను + అనియె ఇయంధేను + అనియె (1 సూ)
ఇయంధేను + వ్ + అనియె ఇయంధేను వనియె మొ

నామంబున కనుటచే తదితరంబులకు రాదని అర్థము
శుభమస్తు + అనియె-శుభమ్-అస్తు + అనియె శుభమస్తనియె
అస్తుక్రియ గాన వకారాగమము లేదు

మీరు వ్రాయు వ్యాసాదులం దీ పాఠ నియమముల ననుసరింపక సంస్కృత వాక్యమును ' ' ఇట్టికొలేఖనులో పెట్టి సంధి చేయక వ్రాయవచ్చును శ్రద్ధగలవారు నియమాను సారముగా వ్రాసినను తప్పులేదు

---

20 పాఠము

ఛందస్సు

1 అక్షరములు లఘువులు గురువులు అని రెండువిధములు

2 ఒక్క మాత్రాకాలమున నుచ్చరింప బడునది లఘువు లఘువునందొక్క మాత్ర యుండును

3 రెండుమాత్రల కాలమున నుచ్చరింపఁబడునది గురువు గురువునందు రెండు మాత్రలుండును

కం మాత్రయన నొక్క లఘువగు
మాత్రలు రెండైన గురువు మఱియెన్నఁబడున్
గురువు నెఱుఁగు తెఱుఁగు

4 దీర్ఘాక్షరములు గురువులు

ఆ ఈ ఊ బూ ౠ ఏ ఐ ఓ ఔ ఇవి దీర్ఘములు

గదా కనుక ఇవి గురువులు ఈదీర్ఘము లెనసిన హల్లులును గురువులే

కా నీ తూ త్యా పే వై యో రౌ మొలలైనవి గురువులు

5 పూర్ణబిందువుగల యక్షరములు గురువులు

గం గ్రొంగ సంగ గంట మొ

రం దొం నం గం ఇవి గురువులు

6 విసర్గముగల వర్ణములు గురువులు

దుఃఖము దు - ఇది గురువు

7 ఊది పలుక బడుచు సంయుక్తాక్షరమునకు పూర్వమందున్న వర్ణము గురువు

సంయుక్తాక్షరమునకు పూర్వమందున్న యక్షరము నుచ్చరించునపుడు ఊది పలుకుదుము అందుచే నది గురువగుచున్నది

గురులక్షణము పట్టని సంయుక్తాక్షరము లుచ్చరించుగ

అద్రి ఈపదముం బల్కుచో అద్ అని పలుకుదుము అదియే ఊది పలుకుట అందువలన అ గురువగును

పుస్తకము పుస్-తకము పుస్ అని పలుకుదుము అదియే ఊది పల్కుట అందువలన పు గురువు స్త సంయుక్తాక్షరము గాన తత్పూర్వ వర్ణము గురువు కాదా

వాని శ్వాస మాడుటలేదు

శ్వా సంయుక్తాక్షరము దానికి పూర్వమందలి ని గురువు కావలయుఁగదా అగునా? కాదా? పూర్వమందూది

పలుకఁబడు చుండవలయు నంటిమి 'నిశ్' అని ఊదిపలుకు చుంటిమా ? లేదు కాన 'ని గురువుగాదు

నిశ్వాస మాడుటలేదు

ఇందలి 'ని ఊది పలుకఁబడుచున్నదా ? లేదా ? ఊది యే పల్కఁబడుచున్నది కాన నిచట 'ని గురువు

ఏకపదమందును సిద్ధసమాసమందును సంయుక్తాక్షరము నకు పూర్వమందలి వర్ణ మూది పలుకఁబడును అది గురు వగునని సారము

అందలి క్రూరులు (తి) లఘువు

అఖిల క్షత్రియులు ల – గురువు

8 నకారముగాని లకారముగాని కలవర్ణములు గురువులు

వానిన్ – మునిఁగెన్ (నిన్ – గెన్ – గురువులు

మున్‌ల్ – చోరుల్ (న్‌ల్ – ర్‌ల్ – గురువులు)

ఇందలి యొక సూత్రము పట్టినచే గురువంటిమి ఇఁక రెండు మూఁడు పట్టినం గురు వగునని చెప్పవలయునా ? కాంక్ష-ఇందలి "కా అనునది 4-5-7 సూత్రాలవలనగురువు

లఘువులు

9 గురువులు కానివి లఘువులు

4-5-6-7-8 సూత్రములు పట్టని వన్నియు లఘువులని భావము

ఎ వర్ణయుక్కు-లం గట్టిగా పలుకుదుము గాన నవి గురువు లని భ్రమింపకుఁడు

నఖరము లఘువు శభము ఫలము నిధనము

బి సంయుక్తాక్షరములు గురువు లని తలంపకు డు

వజ్రము శభ్రము వస్త్రము మత్స్యము

వ్ర-భ్ర- స్త్ర-త్స్న ఇవి ఎన్ని హల్లులున్నను లఘువులే అవి తమకు పూర్వమందున్న వానిని గురువులం జేసి తాము లఘువు లగును

సి అఱసున్న గలవియు లఘువులే

రాముఁడు పలుకకుఁడు

డి ఋత్వము గలవియు లఘువులే గురు లక్షణము పట్టని చో వాని పూర్వాక్షరములను గురువులు కావు

సుకృతి - వికృతి - అపకృతి

ఇ ఎద్రుచు - ఱద్రుచు - పద్రుచు - విద్రుచు ఇట్లగుచు చిద్రుపలు ఇందలి సంయుక్తాక్షరమునకు పూర్వమంలి వర్ణము గురువుకాదు వానిని ఊది పలుకరాదు

ఎఫ్ కం గురువులు నిడుదలు జడ్డ

క్ర్-రముల బొట్టుల పిఱుంద కడ నూదిన యం

క్ర్-రములు పెరయవి లఘువులు

గురులఘువులు మూఁడు గూడుకొన గణములగున్

గురు లఘు చిహ్నములు

10 గురువును 'ం' ఇట్లు సూచింపవలయు లఘువును " ' ఇట్లు సూచింపవలయు

లఘువు నొక మాత్రాకాలములో నుచ్చరింతురు గురువును రెండు మాత్రల కాలములో నుచ్చరింతురు 1 మాత్ర లఘువు రెండు మాత్రలైన గురువు

కొన్ని పద్యములకుఁ గొన్ని దినములు గురు లఘువుల నెఱింగికొనుఁడు

గణములు

11 గురువునకు గ అనియు లఘువునకు ల అనియు సంజ్ఞలు

ల—గ —ల

రెండక్షరముల గణములు

12 గురువుపై గురువున్న గగము లేక గా అనియు నందురు గురువుపై లఘువున్న గలము లేక హ గణము అందురు లఘువుపై గురువున్న లగము లేక వగణము అందురు

ల ల } గగము గురువునకు గ అని పేరుగాన రెండు
రామా } గురువులుంటచే గగ అంటిమి ఇవి నపుంసక
ములు గాన పైని ము చేరుచుండును అందువలన గగము
అయ్యెను

ల } గలము గురువునకు గ లఘువునకు ల రెండును
రామ } గల అయ్యెను ము చేర గలము అయ్యెను

ల } లగము దీనికి వగణ మనియుఁ బేరుకలదు
రమ }

ర } లలము
మ }

మూడక్షరముల గణములు

13 గురు లఘువులు మూఁడు మూఁడక్షరములు చేర ఈ గణము అగును

ల ల ల } మగణము దీనిని పై సంజ్ఞ ప్రకారము
శ్రీరామా } గగగము అనవలయును అట్లనుట సుల

భముకాదు కనుక దీనికి మ అని పేరిడిరి అదియే మగణము
గురువులు మూడిడ మగణము

ల
శ్రీహరి } భగణము (పరగంగా) ఆదిగురువు భగణంబయ్యె

ల ముకుంద – జగణము (ధర) మధ్య గురువు జగణము

ల సుజనుల్ సగణము (నరసగురా) అంత్య గురువు
సగణం బయ్యె

కృహరి – నగణము – నగణంబు మూ డు లఘువులు

ల ల మహాత్మా–యగణము–యగణంబున కాది లఘువు
(యమితనయనిభా)

ల ల శ్రీహరీ – రగణము – రగణంబు మధ్య లఘు వగు

ల ల గోవింద – తగణము – తగణంబున కంత్యలఘువు
(దాక్షిణ్యనిధీ)

14 క్ర॥ గురువులు మూడిడ మగణము
పరగంగా నాది గురువు భగణంబయ్యె
ధర మధ్య గురువు జగణము
నరసగురా అంత్యగురువు సగణం బయ్యె

15 క్ర॥ నగణంబు మూ డు లఘువులు
యగణంబున కాది లఘువు యమితనయనిభా
రగణంబు మధ్యలఘు వగు
తగణంబున కంత్యలఘువు దాక్షిణనిధీ

ఈపద్యములు నోటికివచ్చిన గణముల సులభముగా
నెఱుఁగవచ్చును

ఎట్లొక ప్రక్రియ —

'యమాతారాజభానస అని యీ చక్రమునం గలదు ఇందె చ్చట నుండి యైనను మూఁడు మూఁడక్షరముల స్వవ్యముగాఁ గైకొనుడు ఆద్యక్షరము అమూఁడక్షరముల గణముం దెల్పును

(ఆదిలఘువు) యమాతా —యగణము
(మూడుగురువులు) మాతారా —మగణము
(అంత్యలఘువు) తారాజ —తగణము
(మూఁడులఘువులు) నసయ —నగణము
(అంత్యగురువు) సయమా — సగణము మొ

ఇంద్ర సూర్యగణములు

(a) నగణము
(b) ల గలము } ఈరెండు సూర్యగణములు

ఇంద్రగణములు

స ల

నరహరి-న అను గణముపై ల ఉన్నచో నలము అగును

ల సరహరీ-అను గణముపై గురువున్నచో నగము అగును

గ మునివర్య-స అను గణముపై లఘువున్నచో సలము అగును

16 క్ర. నగణముపై గురువున్నను నగ మగు
లఘువున్న యెడల నలమన బరగున్
నగణముపై గురువున్నను సగమగు
లఘువున్న యెడల సలమనఁబరగున్

— నలము
ఁ — నగము
ఁ — సలము
ఁ — భగణము
ఁ ఁ — రగణము
ఁ ఁ — తగణము – ఈ 6 ఇంద్రగణములు

17

నెలమిని నీయాఱుగణము లింద్రగణంబుల్ /
గల నగ గామము లిరెండును
జలజా ప్త గణంబు లయ్యె జగదాధారా

ఇంద్ర సూర్యగణ విభజనమువలన లాభమేమనెదవా? నాయనా ఒకచోట ఇంద్రగణము రావలయునందు రనుకో అప్పు డీ ఆఱుగణములలో నీయిష్టమువచ్చిన గణమును వేయ వచ్చును అట్లే ఒకచోట సూర్యగణ ముండవలయునన్నపు డా రెండు గణములలో నీ యిష్టము వచ్చిన దానిని వేయ వచ్చును ఈ ఛాయిస్ నీకిచ్చిరి

18 ప్రతిపద్యమునకు గణములు యతులు – ప్రాసములు నుండును పద్యమునకు 4 పాదము లుండును

తే ట గీ తి

తేటగీతి ఆటవెలది అని గీతము రెండు విధములు

19 ఒక్క-సూర్యగణముపై రెండింద్రగణములు వానిపై రెండు సూర్యగణములు నిలుప నొక పాద మగును నాల్గవ గణాద్యక్షరముయతిస్థానము 4పాదము లిట్లేయుండవలయును ప్రాస ముండ వలయు ననే నియమము లేదు పద్యమైన భాగుండు నందురా । వాగ్విస్తరను

తేటగీతి మొదట నొక రవి గణముండుఁ ♦ బిదప నింద్ర
గణము లుండు రెండంత న ♦ ర్కద్వయంబు
నాల్గవ గణంబు మొదలివ ♦ ర్ణంబు న యతి
దిరుగు ప్రాస ప్రతము లేదు ♦ తేటగీతి

1 సూర్య 2 ఇంద్ర 2 సూర్యగణములు పాదమగును

పద్యమున గణములఁ జూచుకొను శక్తి ఇంచుక సూచించెదను ముంద ఎద్యమా యిఅంగ యిండవలయును దాని గణము లేవో దెలిసియుండవలయును అంతట నాయా గణములు వచ్చునట్లు విభజింప వలయు ఉత్పలమాలాది వృత్తములలో నుండవలసిన గణములు వరుసగా నుండుగాన విడఁదీయు నెడల గష్టము లేదు సూర్యేంద్రగణములు వచ్చు గీత సీస ద్విపదాదులలోనే యించుక కష్టము

మొదట నొక రవిగణ ముండు బితప నింద్ర-అను తేటగీతికిం జూతము మొదట సూర్యగణ ముండవలయు గాన సూర్యగణములు వచ్చినట్లే యక్షరములంగొనవలయు మొదటనొ అని 4 అక్షరములంగొన్న నల మగును నల మింద్ర గణము మనకు సూర్యగణముకదా కావలయును కనుక నొక యక్షరము విడిచి మొదట అని మూడు యక్షరములంగొన వలయు ఇది నగణము సూర్యగణము కనుక సరిపోయె

పిదప నొకర అని విభజించిన సూర్యగణ మగు కాని రెండవగణము ఇంద్రగణము గదా ఉండవలసినది కనుక మఱొక అక్షరముం గలిపి చూతము నొకరవి ఇది నల మగును ఇంద్రగణముకూడ నగును కనుక సరిపోయె అంతట గణముం అని తీసిన సగణమగును ఇది సూర్య గణము కాదు ఇంద్రగణము కాదు అదిగాక మూడవ గణ మింద్రగణము కదా యుండవలసినది కనుక మఱొక అక్షరముం గలిపిదొ తీసివేసిదొ చూతము ముం తీసి వేసిన గణ ఉండును ఇది ఇంద్రగణము కాదు కనుక గణముం అనుదానికి మఱొక అక్షరముం గల్పి చూతము గణముండు ఇది నలము ఇంద్రగణము కనుక సరిపోయినది

దీనిపై సూర్యగణము లుండవలయుం గాన పిదప అనియు నింద్ర అనియు విభజించిన రెండు సూర్యగణములు వచ్చును ఇట్లే అభ్యసించునది

ఆట వెలఁది

20 ఆట వెలఁదికి ప్రథమ తృతీయ పాదములలో మొదట మూఁడు సూర్యగణములు పిదప రెండింద్రగణములునుండు రెండు నాలుగుపాదములలో నైదునుసూర్యగణము లే యుండు నాల్గవ గణాద్యక్షరముయతి ప్రాస నియమము లేదు

ఆటవెలఁది —ఇనగణత్ర యంబు ♦ నింద్రద్వయంబును
హంస పంచకంబు ♦ నాటవెలఁది

1-3 పాదములలో 3సూ 2ఇంద్రగణములు

2-3 పాదాలలో 5 సూర్యగణములు

సీసపద్యము

2 ఆతిం దగణములుపైని రెండుసూర్యగణములున్న నొక పాదము అట్టి పాదములు 4ఉండవలయును వీనినిపెద్ద పాదము లందురు వీనిపై నొక తేటగీతిగాని ఆట వెల్ది గాని యుండవలయు ఇట్లున్న దానిని సీసమందురు సీసమున ప్రాసనియమము లేదు పెద్దపాదాలలో మొదటి అక్షరమునకు మూడవ గణాద్యక్షరమునకు యతి మఱియు నైదవ గణా ద్యక్షరమునకు ఏడవ గణాద్యక్షరమునకు యతి ఇట్లు పెద్ద పాదముల రెండు యతులుండును పెద్ద పాదములు గీతముం గలసిన దానినే సీసమందురు

సీ ఇంద్రగణములోఁగ ♦ సినగణంబులు రెండు
పాదపాదమునను ♦ బరగుచుండు
ఆటవెలఁదియైన ♦ తేటగీతియునైనఁ
జెప్పవలయు మీఁద ♦ సీసమునకు

4 పాదాలలో 6 ఇంద్ర 2 సూర్యగణములు తుదిగీతము గీతసీసములలో యతి చెప్పినచోట యతికి ఒదులు ప్రాసము నుండవచ్చును ఉత్పలమాలాది వృత్తములలోవలె 4 పాదా లలో ప్రాసముండనక్కఱలేదు

ద్విపద

22 మూఁడింద్రగణములు పైనొక సూర్యగణము పాద మున కుండును అట్టి పాదములు రెండైన ద్విపది యగును మూఁడవ గణాద్యక్షరము యతి ద్విపదకు ప్రాసనియమము కలదు

ద్విపద ఇం దగణాలు మూ ♦ డినగణమొక్కటి
డం ద్రునూ ద్విపదకు యతి రెంటి పైని
3 ఇంద్ర సూర్యగణము ద్విపదకు

ఇక వృత్తముల లక్షణము వ్రాసెద వృత్తములకు ఇంద్ర సూర్యగణముల విభజన మక్కఅ లేదు చెప్పిన గణములు వరుసగా నుండవలసినదే వృత్తమునకు యతి ప్రాసలు రెండుంగలవు నాలుగు పాదాలు సమానములుగా నుండును

ఉత్పలమాల

23 ఉత్పలమాలకు వరుసగా భ-ర-స-భ-భ-ర-వ గణములుండును క్రమము తప్పరాదు 10-వ యక్షరముయతి 4 పాదాల ప్రాస ముండును

ఉ భానుసమాన వి స్ఫురన ♦ భార లగంబు లంగూడి విశ్రమ
స్థానమునందుఁబద్మజయు ♦ తంబుగ నుత్పలమాలయైచనున్

చంపకమాలా వృత్తము

24 చంపకమాలకు వరుసగా న-జ-భ-జ జ-జ-ర గణము లుండవలయును 1 -వ యక్షరము యతి ప్రాస ముండవలయు

చం నజభజజల్జరేఫల బె ♦ నంగి దశాయతితోడఁ గూడినన్
ద్రిజగదభీష్టదా బుధ నిధీ వినుచంపకమాలయైచనున్

శార్దూల విక్రీడిత వృత్తము

25 శార్దూలమునకు వరుసగా 'మ-స-జ-స-త-త-గ' లుండును 13 వ యక్షరము యతి ప్రాసము నుండు

శా సారాచారవిశారదా యినయతిన్ ♦ శార్దూల విక్రీడితా
కారంబై మసజమ్మ లిమ్మ్మ గ సతా ♦ గ్రహ్యస్థితమై
చెల్వగున్

మత్తేభ విక్రీడిత వృత్తము

26 మత్తేభమునకు వర్ణసంగా స భ-ర-న-మ య వ గణములుండును 14వ యక్షరము యతి ప్రాసమునుండును

మ స్థాయిదూరా ఎల సత్త్వయోదశయత్తి ♦ మత్తేభ
విక్రీడిత హ్వాయమయ్యె నభరమ్మ్ర క్ర
న మ య వ ♦ వ్రాతంబుల నూహించగ

ఒక సంగతి — మూడు మూడక్షరాలు గణము గదా యని వృత్తములలోని గణముల 3 అక్షరాల క్రింద విభజింపకూడ శ్లోకాలమున పాదాంత మందొక గురువు మాత్రమే యుండును దానిం దెచ్చి రెండవ పాదమందలి రెండక్షరములతోఁ గలిపి మూఁడు నొక గణము గదా యని తలంపకుఁడు వృత్తములలో నేపాదమున కా పాదమే అట్లుగానిచో గణములుతప్పను జుమా మ స జ స త త గణములు పైని నొకగురువు ఉన్నంగాని పాదము కాదు మఱల రెండవపాదమందును మ స జ స త త గ లే యుండును

మత్త కోకిల

27 మత్తకోకిలకు వర్ణసంగా ర-స-జ-జ భ-ర లుండును 11 వ యక్షరము యతి ప్రాస ముండును

మత్తకోకిల శ్రావకా భరణాం కవిర్ర స ♦
జాభ శేఫల దిగ్వరా
మావహంబుగ మత్తకోకిల ♦
యంద్రు దీనిఁ గవీశ్వరుల్

ఏ గణమున కాగణము తెలియునట్లు స్థలము వదలి వ్రాసితిని మఱొక సంగతి మ అనిన మగణ మనియు స అనిన

గణ మునియు లక్షణ వాక్యమున కర్థము గ్రహింపుఁడు యతిస్థానము సూచించు చిహ్న ముంచితి

కం ద ము

28 కందనమునకు 4 పాదము లుండును

1-3 పాదములకు 3 గణము లుండును

2- పాదములకు 5 గణము లుండును

గా ద జ స నలము లను గణములు తప్ప తదితర గణములు కందవ ం దుండరాదు

అవి వరుసగా నుండ నక్క-అ దేదు ఎక్క-డనై ననుండ వచ్చును కాని కొన్ని నియమము లున్నవి

1-3 పాదములలో మొదటిగణముగాని మూ డవ గణము గాని జగణము గారాదు

2-4 పాదాలలో రెండవగణము గాని 4 వ గణము గాని జగణము గారాదు

2-4 పాదాలలో మూఁడవ గణమున నలముగాని జగ్ణముగాని ఉండవలయును

2-4 పాదాలలో 5 వ గణము తుదిగురువుండు గగము గాని స గణముగాని ఉండవలె

2-4 పాదాలలో మొదటివర్ణమునకు 4వ గణాద్యక్షరము నకు యతి ఉండవలయును

పద్యము నాలుగు పాదాలలో ప్రాసముండవలయును

ప్రథమ పాదాదివర్ణము దీర్ఘాక్షరమైన తక్కిన పాదము లను మొదటివర్ణము దీర్ఘాక్షరముగానే ఉండవ యును లఘు వైన తక్కిన పాదాదివర్ణమును లఘువుగానే ఉండవలయు

(35 వ సూత్రము చూడు)

1	2	3
భ	నలము	భ
కం కంపము	త్రిశర	ణంబు

1	2	3	4	5
భ	భ	నలము	సలము	గా
నంపము	గాభజ	సనలము	లటవడి	మూట

1	2	3
భ	నలము	భ
బొందును	నలజం	నాటిట

1	2	3	4	
గా	నలము	నలము	భ	గా

నొందుం దుదిగురు వుజగ ణ ముండదు బేసి

కంద లక్షణము కష్టముగా నుండును ఐనను అభ్యాసము చేయుఁడు

పద్యముల మార్పు

29 చంపకమాలయొక్క మొదటి రెండక్షరముల నొక గుర్వక్షరముగాఁ జెసినచో యుత్పలమాల యగును అట్లే ఉత్పలమాల మొదటి గుర్వక్షరమును రెండు లఘువులుగాఁ జేసిన చంపకమాల యగు

చం అవున్న వుఁబద్య మున్మేల పితక్షి రయుగ్మముమార్చి సత్కవీ

ఇది చంపకమాల పాదము దీని మొదటి అవు అను రెండక్షరము నొక గుర్వక్షరము చేసినచో నీ పాద ముత్పల మాల యగును

ఉ ఔనవు బద్యము నెన్మలపి తఱుది యుగ్మము మార్చి సత్కవీ
ఉత్పలమును చంపకముగ మార్చుట

ఉ నిన్నుదినమ్మియుంటిఁగద నీకుఁ గృపారస మేల కల్గదో
చ నిను మది నమ్మియుంటిఁగద నీకుఁగృపారస మేఁకల్గనో

ని అనుదానిని నిను అని మార్చినంత మాత్రమున పద్యమే మాఱెను

30 మత్తేభ మందలి మొఱటి రెండక్షరముల నొక గుర్వక్షరముగాఁ జేసినచో శ్లోకాల మగును అట్లై శాస్త్రాలము యొక్క మొదటి గుర్వక్షరమును రెండు లఘువులుగాఁ జేసిన మత్తేభ మగును

మ కలికి తొల్త నొకింత మార్పులపంగాఁ బద్యమే మాఱె గా
శా కల్కితొల్తనొకింతమార్పులపంగాఁ బద్యమేమాఱె గా

కలికిఁ దీనిని కల్కి అనఁటకోడనే పద్యము మాఱినది

ఇట్లై కల్కి అనుదానిని కలికి అనినను పద్యము మాఱును

ఏ పదములు ఎట్లు మాఱును

A తెలుఁగునఁ బరమధ్యంబుల నలడరల యుత్వంబునకు లోపంబు బహుళంబుగా నగును (10పా 11సూ)

కినుక – కిన్క చిలుక – చిల్క అడుగు – అడ్గు కడుపు – కడ్పు పెరుగు – పెర్గు మొ

B ఉత్వమునకేకాక తదితర స్వరమునకును మధ్యంబున లోపంబు గానంబడెఁని

కలికి-కల్కి ముల్కి - ముల్కి బుడిపి - బుడ్పి పో తి - పో ల్తి మొ

C పదాంతంబు లయి యసంయుక్తములైన నులుకుల యుత్వంబునకును లోపము బహుళముగా నగును

మినుపడె-మిన్పడె కనుఁగొను — కన్గొను

వెలువడు-వెల్పడు మొ

D కొన్ని యెడల 'అయి - అవు లొంటరిగా నున్నను హల్లులమీఁద నున్నను 'ఐ - ఔ లుగా బహుళముగా మాఱును (0 పా గసూ)

అయిన - ఐన	అవును - ఔను
అయిదు - ఐదు	అవుర - ఔర
పయిని - పైని	గవుసెన - గౌసెన
పయిరు - పైరు	సవురు - సౌరు మొ

ఇట్ల రెండువిధముల (లఘుగురువులుగా) నుండు పూవములు పద్యాది నున్నచో మార్పువచ్చును

E లు ల న లు పరంబగునపుడు ము వర్ణమునకు లోపము తత్పూర్వస్వరమునకు దీర్ఘము విభాషనగును చందము చందాలు

శా పెక్కు చం

దాలం బండు నోకప్పుడుం దరుఁ దిం

టం బాడియుఁ బంటయుఁ

మ పెక్కు చం॥

దములం బండు నొకప్పుడుం దరుగ దిం

టం బాడియుం బంటయుఁ

F మూలకు పూర్ణబిందు పూర్వక బువర్ణము గాని మామిడి గాని విభాషను వచ్చును

చం చి

త్తమునను బూని నీరగు పదవ్యయముఁ స్మరియింతు మాధవా

ఉ చి

త్తమునఁ బూని నీరగు పదవ్యయముఁ స్మరియింతు మాధవా

G ద్రుతముయొక్క మార్పుల వం నను ఒద్యముమాఱును

శా వ

శ్చెన్నగుఁతీసుత మధ్యముండును మర స్థేమాభిరామాకృతిఁ

ఇట్లనేక విధముల మార్పవచ్చును

H పడ్వాదు ఇన వర్ణకంబున కత్వంబును కడపల్లునకు ద్విత్వంబును విభాషనగును (ఇవి భూతార్థక విశేషణములు) పడు-ఇడు-చెడు-తగు-అను-కను - కొను-తను- మను- వినుచను-ఇవి పడ్వాదులు పడు+ఇన

పడు + ఆ (ఇన-అను ప్రత్యయమున కాదేశముగా 'అ వచ్చెను)

పడ్డు+అ= డు కడపల్లుగాన దానికి ద్విత్వము వచ్చినది పడ్డ (సంధి) విభాష అనుటచే అత్వద్విత్వములు రానపుడు పడు+ఇన=పడిన అని యుండును

పడ్డ-పడిన - ఇట్లు పడ్వాదులకు రెండురూపములుండును

ఇడ్డ-ఇడిన చెడ్డ-చెడిన తగ్గ-తగిన అన్న-అనిన మొ

ఉ అన్నఫలంబులేదు తుద కక్కట యిట్టులు జేయనేలరా

చం అనినఫలంబులేదు తుదకక్కట యిట్టులు జేయనేలరా

అన్నించి కిల్లే యెఱుంగునది

1 చున్ పరంబగునపుడు అన్వాదుల తుదివర్ణమున ను స్థానంబునఁ బూర్ణబిందువేని విభాషనగును (ఇవి చున్నంత అసమాపకములు)

అను-కను-కొను-తిను-మను-వినుఇవి అన్వాదులు

అను + చున్

అంచున్ (ను వర్ణముండు స్థానమున ం నిండుసున్న వచ్చె

అనఁగా ను వర్ణమున కాదేశముగా నిండుసున్న వచ్చె

ననుట విభాషగాన అను-చున్ =అనుచున్ అనియు నుండవచ్చు

అనుచున్-అంచున్-అన్చున్-ఇట్లు అన్వాదులకు మూఁడురూపము లుండును

కనుచున్ - కంచున్ - కన్చున్ కొనుచున్ - కొంచున్ - కొన్చున్ మొ

చం అనుచు నతండు రాముని పదాంబుగ్రహద్వయ మంటె భక్తిమై

ఉ అంచు నతండు రాముని పదాంబుగ్రహద్వయ మంటె భక్తిమై-ఇట్లన్నిటికి నెఱుంగునది

ప్రాసము

31 పాదమున రెండవయక్షరము ప్రాసము రెండవ యక్షర మనుటచే మొదట నొక యక్షర ముండవలయుం గదా ఉండకెట్లుండును ?

ప్రాసవర్ణ నియమము

32 ప్రాసము హల్లు ప్రధానముగాఁ గలది

ప్రాసాక్షర మొక రక్తమైన హల్లేయైయుండ వలయును ఆ హల్లుపై నే యచ్చున్నను గొఱంత లేదు

1-వ పాదమున ప్రాసాక్షరము రా అయిన 2-వపాదమున రొ 3-వ పాదమున రై 4-వ పాదమున రీ ఇట్లుండవచ్చును లేక సమానముగను ఉండవచ్చును ఏయచ్చుతో గూడినను శేషము మాత్ర ముండవలయును

అనఁగా మొదటి పాదమున నున్న ప్రాసాక్షర మే హల్లో తక్కిన పాదములను ప్రాసాక్షర మా హల్లే ఉండవలయును

కం శ్రీరామునిఁ
నాగ్రూఢిగ
ధారాళమైన
నోగ్రూరఁగ

33 ప్రాసాక్షరమున నెన్నిహల్లు లేవియుండునో తక్కిన పాదములను నన్నిహల్లు లవియే యుండవలయును దానిపై నున్న స్వరమేదియైనం గొఱఁత లేదు

కం అక్కఱకు
మొక్కిన
ఎక్కిన
గ్రక్కున

ప్రాసపూర్వ నియమము

34 ప్రాసాక్షరమునకుఁ బూర్వము పూర్ణబిందు వున్నచో నన్నిపాదముల నట్లే యుండవలయు

కం కంద్రము
నంద్రము

బొందును
నొందుందున

ప్రాసాక్షరమునకు పూర్వము పూర్ణబిందు వనుటచే పర మందు బిందువున్నను నియమము లేదు పై పద్యమున 4 వ పాదమున ప్రాసాక్షరమగు దకారమునకుఁ బరమందు నిండు సున్నగలదు మనకు పూర్వమందలి పూర్ణబిందువే ప్రధానము

35 ప్రాసపూర్వాక్షరము దీర్ఘము గలది యైనచో నన్ని పాదముల దీర్ఘాక్షరమే యై యుండవలయును లఘ్వక్షరమైన నన్నిపాదముల లఘ్వక్షరమే యై యుండవలయును

33-34 సూత్రముల ప్రకారము ప్రాసాక్షర మున్నప్పుడీ నియమమును బాటింప నక్కఱలేదు

కం శ్రీరాముని దయచేతను
నారూఢిగ

రా ప్రాసమిదపద్యమునఁ గలదు ప్రాసాక్షరము నకు పూర్వమందు శ్రీ అను దీర్ఘాక్షర మున్నది కాన రెండవపాదమునను నా అను దీర్ఘాక్షర ముండె
అట్లుగాక— శ్రీరాముని దయచేతను
నరుదుగ అని లఘ్వక్షర ముండరాదు

కంద ద్విపదలలోనే 35 సూత్రమును ముఖ్యముగా గమ నింపవలయును ఉత్పలమాలాది వృత్తములలో 35 సూత్ర మును గొన్ని యెడల పాటింపకున్నను లోటుండదు సీస మందును రెండురకముల గీతములందును ప్రాసములుండవు గాన నచ్చటను బాటింపనక్కఱలేదు కాని సీసగీతములందు యతినేగాక ప్రాసమునుగూడ వాడుదురు దానిని ప్రాస

యతియందు మాత్ర మీ 35 సూత్రమును ముఖ్యముగా గమనింపవలయును

ఆ వె రామ చంద్రమూర్తి ♦ ప్రేమ నే నను జూడు

ఇచట యతికి బదులు ప్రాసయతి కలదు ప్రాసాక్షరమగు మకారముసకు పూర్వమందలి 'రా - ప్రే' అను రెండు వర్ణములుం దీర్ఘాక్షరములే అట్లుండవలయు

తే గీ రామ చంద్రుండు నన్నేలు ♦ నమిత కరుణ

(తప్పు) ఇచటను ప్రాస యతియే కలదు కాని రామ అనినపుడు మకారమునను బూర్వము 'రా' అను దీర్ఘాక్షరము కలదు 'నమిత' అనినపుడు 'మి' అన ప్రాసాక్షరమునకుఁ బూర్వమందు 'న' అను ప్రాసాక్షరము కలదు ఇట్లుండరాదు

'రామచంద్రుండు నన్నేలుఁ ♦ బ్రోవుమో డ' అనిగాని

"రమణ రాముండు నన్నేలు ♦ నమితకరుణ' అని గాని యుండవలయును

సీసగీతములం గాక తక్కిన పద్యములలో 4 పాదాల నాదియందుఁ ప్రాసము నియమముగా నుండవలయుఁ గాన నట్టిప్రాసవర్ణము 4పాదాలనొకరకపు హల్లేయైయుండవలయు

సీసగీతములందు యతి యుండవలసినచోట ప్రాసయతి వచ్చుటచే నట్లుండ నక్కరలేదు యతులు 4 పాదాల వేర్వే ఱుగా నుండవచ్చును కనుక ప్రాసయతులును 4 పాదముల వేర్వేఱుగా నుండవచ్చును

ఆ వె పక్షిరాజపుత్ర ♦ రాక్షస హృణదాత్ర (క్షకార పాక్షికయతి)

దంతిభయవిరావ ♦ శాంతిదావ (బిందుపూర్వక తకార ప్రాసయతి)

ఇంద్రనీలమూర్తి ♦ సాంద్రపాండురకీర్తి (బిందు పూర్వక ద్రకార ప్రాసయతి)

యనుచు నిట్టుచెప్పఁ ♦దనరునెందు (సకారప్రాసయతి)

సీసము పెద్దపాదమున నుండు యతులు రెండును వేర్వే ఱుగా నుండవచ్చును

శ్రీరామచంద్రుండు ♦ ధీరుం డుదారుండు

భక్తిమీఁ గొల్చిన ♦ ముక్తి నొసంగు మొ

యతులు

36 యతి-విశ్రాంతి-విశ్రమము ఇవి పర్యాయపదములు

37 ప్రతి పద్యపాదమున యతి యుండును పెద్ద పాదమై నచో రెండు మూడు యతులుండును కందముయొక్క 1 3 పాదాలు చిన్నవిగాన నందు యతి లేదు

38 పాదాది వర్ణమునకు నిర్దిష్ట స్థానమందలి వర్ణమునకును మైత్రి వలయును *అదియ యతి

ప్రతి పద్యమునకును విశ్రమస్థలములఁ జెప్పితిని పదియవ అక్షరము యతి 11 వ యక్షరము యతి 14 వ అక్షరము యతి మొదలగు విధముఁ జెప్పిన స్థలముల నాయా పాదమందలి మొదటివర్ణమునకును నిర్దిష్టస్థలమందలి వర్ణమునకును యతి మైత్రి యుండవలయును యతిమైత్రి అనఁగా ఒక వర్ణముతో నొకవర్ణమునకు మైత్రియుండుట అదియే యతి మైత్రి ఏ వర్ణమున కేవర్ణము మిత్రమో చెప్పెదను యతి అన్నప్పు డా మిత్రాక్షరమునే నిల్పవలయును గాని మిత్రాక్షరము గాని

దానిని నిల్పరాదు 39 యతికి అచ్చు ప్రధానము

ప్రాసములలో హల్లు ప్రాధానమైనట్లు యతిలో అచ్చు ప్రధానము అనఁగా హల్లేదియైనను (అనఁగా వచ్చిన హల్లే రాకపోయినను) అచ్చుమాత్రము మిత్రాక్షరమే తప్పక యై యుండవలయును

అచ్చుల మైత్రి

1 అ-ఆ-ఐ-ఔ ఈ నాలుగును మిత్రములు

2 ఇ-ఈ ఋ-ౠ ఌ-ౡ ఎ-ఏ ఇవి మిత్రములు

3 ఉ-ఊ ఒ-ఓ ఇవి మిత్రములు

హల్లులపై నీయచ్చు లున్నప్పు డా యచ్చుల మిత్రములం జూచియే యతి నిల్పవలయును

హల్లుల మైత్రి

40 హల్లులలోను హల్లులకు మైత్రిగలదు

ఆ హల్లుల మైత్రి ననుసరించి యతి నిల్పవలయును గాని ఇచ్చవచ్చినట్లు చేయరాదు

యతి యందు అచ్చు ప్రధానము కాని హల్లుకాదనుకొని ఒక హల్లునకు మఱొక హల్లును స్వేచ్ఛగా వేయరాదు హల్లుల లోను మైత్రిం జూచి అచ్చులమైత్రితోఁగల్పి యతి నిల్పవలె

1 క ఖ గ ఘ (ఇవి అన్యోన్యము మిత్రములు)

2 చ చ్ఛ జ జ్ఝ శ ష స —

3 ట ఠ డ ఢ —

4 త థ ద ధ —

5 ప ఫ బ భ వ —

6 ల ళ డ —

7 న ణ జ్ఞ —

8 పు-ఫు బు-భు-ము —

9 ంప-ంఫ-ంబ-ంభ-ంయ ంర-ంల —

ంవ-ంశ-ంష-ంస-ంహ-ము —

10 ంట-ంఠ-ండ-ంఢ-ంత-ంథ-ంద-ంధ-న-ణ —

11 అ-య-హ-్య (యావడి) —

2 ర-ఱ-ు (కొమ్మవడి) —

13 సంశ్లిష్టాక్షరము నందలి యేహల్లు మిశ్రాక్షరము నైనం గొనవచ్చును

క్రతుషమాఁబాపి నన్నేలు ♦ కృగలుగు

క - దీనికిని కీ - దీనికిని యతి చెల్లదు రెండును కకార ములే యైనను అచ్చుల మైత్రిలేదు గాన చెల్లదు కనుక అచ్చుల మైత్రిని హల్లుల మైత్రిని కలిపి యతి నిల్పవలయును

1 వ దాని కుదాహరణము

కంధిమధ్యగేహ ♦ ఖండితారి సమూహ
ఖంజనాభదేహ ♦ గానమోహ
గరుడపక్షివాహ ♦ ఖగవాహజస్నేహ

2 వ దాని కుదాహరణము

శకట దానవ సంహారి ♦ చక్రధారి
షట్పదశ్యామమూర్తి స్వే ♦ చ్ఛావతార్తి

7 వ దానికి

జ్ఞానిచేతోంబుజాత శో ♦ ణకరయనఁగ

9 వ దానికి

సీ మర్దితదైత్య సం ♦ యమి మనోబ్జాదిత్య
మహిత మేఘూభ సం ♦ రక్షి తేభ
మాయాప్రవర్తి సం ♦ లబ్ధనిర్మ్మ కీర్తి
మణిహారసురవశం ♦ వసవిహార
మంబరదైర్య వం ♦ శనినాద చాతుర్య
మాభూప యువతి పుం ♦ షండరూప
మంజులస్వాంత కం ♦ సధరావరకృతాంత
స్మరహరారాధ్య సిం ♦ హనిభ మధ్య
తే యనుచుఁ జరమానునాసికం ♦ బునకు నిట్లు
గ్రాలుఁగృశుల మవర్ణవి ♦ రామము లన
దండి సున్నలు దాపల ♦ నుండెనేని
పెలుచ నంతస్థములు నూష్మ ♦ ములును గృష్ణ
10 వ దానికి – శౌ పెక్క చం
దాలం బండు నొకప్పుడుం దరుగు దిం ♦ టం బాడి
యుంబంటయుఁ

కం మనుసంతతి మండన భం
డ్రన నిర్జిత కార్తవీర్య ♦ నరనాయక ఖం
డన పంక్తి స్వందన నం
ద్రన చందన చక్రవార ♦ ణ లసత్కీర్తి
11 వ దానికి – తే గీ ఆవ్విధంబునఁ దవముచే ♦
యంగరాజు
వారిదయాంతరంగుఁడయి ప్ర ♦ త్యక్షమయ్యె
12 వ దానికి ప్రమగ్గెడువారునై క్రుధ ♦ రావసుసైన్యము
దూపుమాయఁగఁ

13 వ దానికి

తే ॥ శ్లాఘ్యం బాతపత్రంబు ♦ గా ధరించె కకారముతో)
శ్లాకుమారుని బోరను ♦ సంహరించె షకారముతో)
శ్లాకుహాంబున కైనిలిం♦ప పనొంచె (మకారము తో)
జక్రి యనిన సంయుక్త వి ♦ శ్రామము లగు
క్ - ష్ - మ్ ఆ=శ్మా కనుక కకారముయొక్క మిశ్రా
క్షరముతోఁగాని షకారముయొక్క మిశ్రాక్షరముతోఁగాని
మకారముయొక్క మిశ్రాక్షరముతోఁగాని యతి చెల్లను

---

21 వ ర ము

అలంకారములు

1 అనేక శాస్త్రగ్రంథములను జదువుటచే నబ్బిన సాహిత్యముగలవానిని పండితుఁ డందురు

2 సాహిత్యము కలిగి కవిత్వము రచించు నత డు కవి

3 కవి రచితము కావ్యము

4 కావ్యమున గద్యపద్యము లుండును

5 గద్యమును వచనమందురు

6 వచనమునకుఁ బొదినియమము గణములు యతులు ప్రాసములు నుండవు

7 పద్యమునఁ బొడినియమము గణయతి ప్రాసములు నుండును

కందపద్యము-సీసపద్యము ఉత్పలమాల మొదలైనవి

8 మఱియు గద్య పద్యముల నలంకారము లుండును

9 కాంతకు హారాద్యలంకారములవలె గద్య పద్యము లకును వృత్త్యను ప్రాసాద్యలంకారములు శోభాహేతువులు అవి ఆనందజనకములును

10 అలంకారములు రెండువిధములు శబ్దాలంకార ములు అర్థాలంకారములు

11 శబ్దమువలన నేర్పడునవి శబ్దాలంకారములు

12 అర్థమువలన నేర్పడునవి అర్థాలంకారములు

ఉపమా ఉత్ప్రేక్షరూపకాదులు అర్థాలంకారములు

కొన్ని శబ్దాలంకారములు

13 వచ్చిన వ్యంజనమే మఱల మఱల వచ్చిన వృత్త్యను ప్రాసము వృత్తి అనఁగా ఆవృత్తి మఱలవచ్చుట

అనుప్రాస మమటచే ప్రాసాక్షర నియమము ప్రాస పూర్వ నియమము నుండవలె ననుట

ఆనంద కందళిత హృదయారవిందుఁడు (బిందు పూర్వక దకారము 3 సారులు వచ్చినది ఒక చోట పూర్ణబిందు పూర్వకముగా నుండి మఱొకచోట నుండనియెడల ప్రాస నియమము లేకపోవును గాన నీ యలంకారము కానేరదు

ఆక్షణమున పక్షివాహనుఁడు నాక్షాత్కరించి విపక్షులగు రాక్షసుల శిక్షించెను క్షకారము పెక్కుసారులు వచ్చినది

భటుఁడు కడువడిఁ జని పుడమిజేసి యడుగుల వ్రాలి గడ గడ వడఁకుచు నిట్లు నుడువఁ దొడఁగెను (డకారము పెక్కు సారులు వచ్చినది దానికి పూర్వము లఘ్వక్షర మన్నియెడల నుంటయే ప్రాస పూర్వ నియమ ముండుట

అంత్యప్రాసము

14 పదాంతమున ప్రాస మున్న నంత్యప్రాస మగును

ఉ శ్రీరఘురామ చారుతులసీదళదామ శమక్షమాది శృం
గార గుణాభిరామ త్రిజగన్నుత శౌర్యరమాలలామ దు
ర్వార కబంధరాక్షస విరామ జగజ్జనకల్మషార్ణవో
త్తారకనామ భద్ర రి దాశరథీ కరుణాపయోనిధీ

పదాంతమందున్న రామ – ధామ – అభిరామ -లలామ- విరామ-నామ ఇంతవఱకొక అంత్యప్రాసము దాశరథీ - కరుణాపయోనిధీ - ఇదియొక అంత్యప్రాసము

అంత్యప్రాస మున్నదిని పద్యమున కుండవలసిన ప్రాస మును దొలఁగింపరాదు

అర్థాలంకారములు – ఉపమ

ఆమె ముఖము చంద్రబింబమువలె నందముగానున్నది

15 ఒక వస్తువును మఱొక ప్రసిద్ధమైన వస్తువుతోఁబోల్చి నచో ఉపమాలంకారము

16 ఉపమాలంకారమున ఉపమేయము 11 ఉపమానము 11 సమానధర్మము VI ఉపమావాచకము అను నాలు గుండును

1 మన మే విషయమును గూర్చి చెప్పుకొను చుంటిమో అది ఉపమేయము

రాముని ముఖ మందమైనది అది విశాలమైనది అని ముఖముంగూర్చి భాషించుచున్న నది ఉపమేయము ఈ బాలుఁడు తెలివిగలవాఁడు శ్రద్ధతో చెప్పుదాని నాల కించును మఱల నింటికడఁజదువును అని బాలునిగూర్చి భాషించుచున్నచో బాలుఁడు ఉపమేయము పెక్కేల ? మనము దేనింగూర్చి భాషించు టావశ్యకమో అది ఉప మేయము లేక విషయము

1 ఆ విషయము మనహృదయముల స్పష్టముగా హత్తు కొనుటకుఁగాను దానిని వర్ణించి వర్ణించి ఇకమీఁదట వర్ణింపలేక మీరే యోజించుకొనుఁడని దానివంటి మఱొక గొప్పదానిం జెప్పి విడుతురు అదియే ఉపమానము

రామని ముఖము అందమైనది కళ లుట్టిపడుచుండును ద్రష్టల కానందము గలిగించును అహో అది చంద్ర బింబమువలె నుండును అందుము అదియే ఉపమానము

ఆ బాలుఁడు చక్కనివాఁడు మన్మథునివలె నుండును అందుము

బాలుఁడుపమేయము మన్మథుఁడుపమానము

ఈ పోలికలు మన యిష్టమువచ్చినట్లుండరాదు పెద్దలిగి వఱకు నిర్ణయించినవియు సుప్రసిద్ధములైనవియునై యుండవలయును

ఆబాలిక అందమైనది. సుబ్బమ్మవలె నుండును అనరాదు ఆమె కన్నులు వెడల్పైనవి జిల్లేడాకులవలె నుండునననరాదు

1 ప్రసిద్ధమైనదిగదా అని ఆమె ముక్కు చంద్రబింబము వలె నుండును అనరాదు విషయమందున్న గుణమే ఉప మానముసందుండవలయును దీనినే సమానధర్మమందురు. ఉపమానమునందు సమానముగానుండునదెసమానధర్మము ఆబాలుఁడు గంతులువేయును పండ్లిగిలించును వెక్కిరించును వాఁడు కోఁతివలెనున్నాఁడు అందుము కోఁతిగుణములే బాలునియందును సమానముగా నున్నవి గనుక

ఆమె ముఖము చంద్రునివలె నుండును అనినపుడు ముఖమునందును చందుర్నియందును అందము మొదలైన

సమానధర్మము లుండును ఆమె జడ నల్లత్రాచువలె నుండును అనినపుడు నల్లదనము పొడవు దనము రెంటియందు సమాన ధర్మములు

v ఉపమానపదము నంటుకొని వలె-రీతి-పగిది-వంటి చందము మున్నగు పదము లుండును వీనినే ఉపమావాచకము లందురు ఉపమను వచించు పదములు ఉపమావాచకములు ఆమె కురులు తుమ్మెదలవలె నల్లగా నున్నవి

" ఈ నాల్గింటిలోఁ గొన్ని లోపించినచో లుప్తోపమ అందురు

లోపించుట యనఁగా చెప్పవాక్యమునందు లేకపోవుట

ఆమె చిగురుం గేలి నంటికొంటిని

చిగురువలె మెత్తని కేలు=చేయి అని భావము ఇందులో వలె అను ఉపవాచకము లేదు మెత్తని అను సమానధర్మము లేదు చిగురు అను ఉపమానము కేలు అను ఉపమేయము రెండే కలవు కాన నిది లుప్తోపమ

మఱియు నిది సమాసమందుంటంచేతను ఉపమానము పూర్వపదముగా నుంటచేతను చిగురంచేలు దీనిని ఉపమాన పూర్వపద కర్మధారయ సమాసము అందురు

ని వాగమృతమును బంటను

అమృతము వంటి తియ్యని వాక్కు అని అర్థము ఇదియు లుప్తోపమయే ఇందు ఉపమానము ఉత్తరపదముగా నున్నది గాన ఉపమానోత్తర పదకర్మధారయ సమాసము

రూపకము

నీ వాగమృతమును గ్రోలుచుమిలం ద్రావితిమి

19 ఒక వస్తువునందు మఱొక వస్తువు నారోపించిన రూపకాలంకారము

అనఁగా ఉపమేయమందు ఉపమానము నారోపింప వలెను వాక్కు - ఉపమేయము (నీ వాక్కు మంచిది అని చెప్పనుపయున్నదిగాన అమృతము ఉపమానము (త్రాగ నది అమృతమును వాక్కును వినవలసినదే కాని (త్రాగ వీలులేదు జేనితో (త్రాగుట? పుటములతో=దొప్పలతో ఇది నిజమైన అమృతముకాదు వాక్కు లనెడి అమృతము వాక్కును వినుటది చెవి అమృతమును (త్రాగుటకు దొప్ప కావలయును వాక్కున వినుటకు చెవి కానలయును కనుక వాక్కునందు అమృతమును కర్ణములందు దొప్పలను ఆరోపించితిమి ఇదియే ఒక వస్తువునందు మఱొక వస్తువు నారోపించుట

ఉపమేయమునకు నుపమానమునకు నడుమ అను అనెడి అని వచ్చిచో అది రూపకమని యొక గుర్తుపెట్టు"ను డు

ఈకవియను సాగరునియందు సూక్తులనెడి రత్నములున్నవి

ఈ కవిసాగరునియందు సూక్తి రత్నములున్నవి అనినచో సమాస మగును

కవిసాగరుఁడు - సూక్తిరత్నములు - వీనిని రూపక సమాసము లందురు అలంకారముం జెప్పవలసినచో రూపకాలంకారమందురు రూపక సమాసమునే అవధారణ పూర్వపద కర్మధారయ సమాస మందురు

విద్యాధనమును చోరులు దొంగిలింపలేరు

రాతిగియను కాంత నెన్నెల యనెడి చీరను గట్టుకొని చుక్కలనెడి నొమ్ములఁ బెట్టుకొని వచ్చినది

ఉత్ప్రేక్ష

ఈ వెన్నెల పాలవెల్లియో యిసునట్లున్నది!

19 ఉపమానముయొక్క గుణాదిసంబంధముచే ఉపమేయమును ఉపమానముగా నూహించిన ఉత్ప్రేక్షాలంకారము. ప్రకృతమును అప్రకృతముగా సంభావించిన యుత్ప్రేక్షయగునమట. క్రోధతా మ్రాక్షుడైన రాముడు ప్రళయకాల రుద్రుడో యనునట్లున్నాడు. రుద్రుడువలె నున్నాడనియు ననవచ్చును. రాముడు ఉపమేయము. రుద్రుడు ఉపమానము. రాముని రుద్రుడుగా నూహించుటయే ఉపమేయమును ఉపమానముగా నూహించుట.

అతిశయోక్తి

ఆ మేడలు చుక్కలఁ దాఁకుచున్నవి.

20. వస్తువుయొక్క స్థితిని మించి అతిశయముగాఁ జెప్పిన అతిశయోక్త్యలంకారము.

కాలేజీ శిఖరము చుక్కలఁ దాఁకుచున్నది.

మా బావిలోనికిం దిగిన పాతాళవాసుఁ సంభాషణము వినఁబడును మేడలు కొంచె మెత్తుగా నుండును అదివస్తుస్థితి. ఎంత ఎత్తుగానున్నను చుక్కలను దాఁకునా? తాఁకుననిచెప్పుటయే అతిశయము. ఈ అలంకార మిప్పటి వారికి రుచింపదు.

స్వభావోక్తి

21. ఉన్న వస్తువు నున్నట్లు వినువారి కానందముగల్గునట్లు చెప్పిన స్వభావోక్త్యలంకారము

ఆలేళ్ళు మోరలెత్తి చెవులు నిక్కించి తెప్పలల్లార్పక నన్నట్టె చూచి నోటనున్న దర్భాంకురములతోఁగూడ బిట్టెగిరి చెంగున దాటుచుఁ బాఱిఁ దొడంగెను.

పాలు ద్రావువేళ యగుడు లేగ లంబారవంబులు సేయుచు, తల్లులవైపు చూచుచు మెడపలుపులు త్రెంచుకొన గుంజుకొనుచు కట్టుమేకు చుట్టుందిరుగుచుఁ దల్లియఱపుం జెవులునిక్కించి యాలించి బదు లఱచుచు తల్లి దిక్కుమోర సారించుచు గంతులు వేయుచుండెను.

గుట్టను గడ్డి దిని సకిలించి లద్దెపెట్టును, అని ఉన్న దున్నట్లు చెప్పిన నంచము లేదు మనకు చప్పునఁ దెలియని అసాధారణమైన సూక్ష్మవిషయమును వర్ణింపవలయును.

శ్లేషము

రాజంజూచి కువలయము మలరుచున్నది

౭౨ రెండర్థములు వచ్చునట్లు చెప్పిన శ్లేషాలంకారము.

రాజు=చంద్రుడు-ప్రభువు

కువలయము=నల్ల కలువ, భూవలయము.

చంద్రుని చూచినల్ల కలువ లలరుచున్నదనియు, ప్రభువుం జూచి భూమండల మలరుచున్నదనియు రెండర్థము లుండుటచే శ్లేషాలంకారము

పార్వతి పరమేశ్వరులు నిన్నురక్షింతురు

పార్వతీప-శివుడు, రమేశ్వరుడు – లక్ష్మీపతియగు విష్ణువు. ఉభయులు నిన్ను రక్షింతురని యర్థము.

పార్వతియు, పరమేశ్వరుఁడనియు మఱొక అర్థము

నేను మాధవుని సేవించెద

నేను-ఉమాధవుని. ఈశ్వరుని సేవించెద ననియు,

నేను,మా=లక్ష్మియొక్క, ధవుని = పతియగు విష్ణువును సేవించెద ననియు రెండర్థములు

క్రమాలంకారము

ధనమును విద్యను లక్ష్మీ సరస్వతు లిత్తురుగాక.

23 మొట్టఁ జెప్పిన వస్తువులు క్రమమునకు భంగము లేకుండ ననుగుణముగాఁ దరువాతి వస్తువులం జెప్పిన క్రమాలంకారము

దీనికే యథాసంఖ్యము అని మఱొక పేరు. ధనమును లక్ష్మీ, విద్యను సరస్వతియు నిచ్చినది కావున విద్యను ధనమును లక్ష్మీ సరస్వతు లిత్తురనరాదు.

గీ. కసవుచే, నీటిచే, మోదకలనచేత
బ్రదుకు మృగ, మీన, సజ్జన ప్రకరములకు
శబర, కైవర్త, సూచకజనులు జగతిఁ
గారణము లేని పగవారు గారె తలఁప.

గడ్డిచే బ్రదుకుచున్న వెళ్ళకు బోయవాండ్రును, నీటిచే బ్రదుకుచున్న చేపలకు బెస్తవాండ్రును, ఆనందముచే బ్రదుకు సజ్జనులకుఁ గొండెగాండ్రును కారణము లేని శత్రువులు. ఇట్లు క్రమముగా వర్ణము గైకొనవలయును

అర్థాంతరన్యాసము

హనుమంతుఁడు సాగరముం దాఁటెను. మహాత్ముల కసాధ్య కార్యముండునా?

24. సామాన్యముచేత విశేషమునుగాని, విశేషముచేత సామాన్యమునుగాని సమర్థించినచో అర్థాంతరన్యాసాలంకారము.

విశేషమనఁగా నొక్క- వ్యక్తిమాత్రము చెందిన విషయము సామాన్యముగా నండలకుం జెందు విషయము.

సామాన్యము దెవ్వరి పేరు నుండను విశేషమందొక్కని పేరుండును సామాన్యము సాధారణముగా సామెతవలె నుండును. సమర్థించుట యనఁగా ఈ విషయము సరియైనది అగునా? కాదా? అను సంశయమును బాపి యిది యిట్లే అని నమ్మకముగా చెప్పుట

హనుమంతుఁడు సాగరము దాటెను ఇది హనుమంతుఁడను నొకవ్యక్తికి మాత్రమే చెందినదిగాన నిది విశేషము దీనిని నిజమే యని సమర్థించుటకు సామాన్యముం జెప్పితిమి. ఏది యీసామాన్యము? మహాత్ములకసాధ్యకార్యములుండవు అనునది. ఇది ఏ యొక్క వ్యక్తికిం జెందలేదు. ఎల్లరకుం జెందునది.

గుణవంతుల స్నేహము గొద్దివారికిని గౌరవము కల్గించును పూలతోఁ గూడినందువలనంగదా దారమును నెత్తిని బెట్టు గొందురు. మొదటి వాక్యము సామాన్యము దానిని సమర్థించుటకు రెండవ వాక్యమం దొక విశేషముం జెప్పితిమి. ఇది సామాన్యమును విశేషముచే సమర్థించుట.

అర్థాపత్తి

ఏనుఁగులే నిన్నుఁజూచి పలాయనమగుచుండ దోమల మాటం జెప్పవలయునా?

25. కైముత్యన్యాయమున నర్థము సిద్ధించినచో అర్థాపత్త్యలంకారము

'కిముత' యొక్క భావము కైముత్యము. ఇఁక జెప్పవలసిన దేమున్నదని భావము.

ప్రాయము-కలిమి-ప్రభుత్వము - అవివేకము ఇందులో నొకటి యున్ననే యనర్థము కలుగు ననుచుండ నింక నాలు గును ఉన్నచో జెప్పవలయునా?

నీ మొగమునకుఁ జంద్రుఁడే దోడైను. ఇఁకఁబద్మముం జెప్పవలెనా?

కారణమూలాలంకారము

26. ఒకదాని కొకటి కారణముగా వర్ణించిన కారణ మూలాలంకారము.

తే॥ గీ॥ విద్య యొనఁగూను వినయంబు, వినయమునను
బడయుఁ బాత్రతఁ, బాత్రతవలన ధనము,
ధనము వలనను ధర్మంబు, దానివలన
నైహికాముష్మిక సుఖంబులందు నరుఁడు.

---

22 పా ర ము

విభక్తుల వాడుట

శ్రీరాముఁడు రావణుని చంపెను

క్రియంగొని 'ఎవఁడు? ఎవరు? ఏది? ఏవి? అని ప్రశ్నించిన వచ్చు సుత్తరము ప్రథమలో నుండును. క్రియ కర్తం జెప్పుచో నా వాక్యమును కర్తరిప్రయోగమందురు. అందుకర్త ప్రథమలో నుండును

చంపెను-ఎవఁడు? శ్రీరాముఁడు. ఇది ప్రథమాంతము. కర్త. నదులు ప్రవహించుచున్నవి. వృక్షములు పెరుగును. మొదలగునవి.

2 క్రియం గొని ఎవనిని? ఎవరిని? దేనిని? వేనిని? అని ప్రశ్నించిన వచ్చు నుత్తరము ద్వితీయలోనుండును ఆ ద్వితీయాంతపదము కర్మ కర్మ ద్వితీయలోనుండును.

రాముఁడు రావణుని చంపెను

ఎవనిని చంపెను? రావణుని. ఇది ద్వితీయాంతము కర్మ పదము

నేను గుఱ్ఱముం బట్టితి నీవు పొత్తములం జదువుము మొ!

3. కర్మణి ప్రయోగమున కర్తకు 'చే-చేత' వర్ణకము లగును. అపుడు కర్మ ప్రథమలో నుండును

రామునిచే రావణుఁడు చంపఁబడెను

ఎవఁడు చంపఁబడెను? రావణుఁడు ఎవఁడని ప్రశ్నించిన నిచట రావణుఁడను కర్మపదము వచ్చుచున్నది అనఁగా క్రియ కర్మను చెప్పుచున్నది కాన ఈవాక్యమును కర్మణి ప్రయోగమందురు.

కర్మణి ప్రయోగమున 'ఎవఁడు' అని ప్రశ్నించిన కర్మ వచ్చును

రాముఁడు రావణుని చంపెను. ఎవఁడని ప్రశ్నించిన వచ్చునది కర్తృపదము. అనఁగా క్రియచే కర్త చెప్పఁబడు టచే కర్తరి ప్రయోగమందురు. కర్తరిప్రయోగమున 'ఎవఁడు' అని ప్రశ్నించిన కర్త వచ్చును. కర్మణిప్రయోగమున కర్త తృతీయలోనుండును కర్మ ప్రథమలోనుండును ధాతువునకు అఁబడు చేరిన పిదప, అనఁగాఁ గర్మార్థకధాతువుపై ఆ యా ప్రత్యయములుచేరి క్రియయగును (ఇంగ్లీషు వర్ధతి ప్రకారము కర్మణి ప్రయోగ మందును ప్రథమావిభక్త్యంత

పదమే కర్త అనఁగా-రామునిచే రావణుఁడు చంపఁబడెను. రావణుఁడు - ఈపదము కర్తయగును.) కాని కర్త యనఁగా చేయువాఁడని అర్థము కాన చంపు కార్యము చేసినది రాముఁడు కాని రావణుఁడు కాఁడు. కనుక రావణుఁడు పదము కర్తకాదు అట్లనుట తప్ప రావణుఁడు కర్మపదము. ఒకపనిని చేయువాఁడు కర్తగదా. కనుక క్రియాపదమున-కేయర్థమున్నదో ఆ యర్థప్రకార మాపనిని చేయువాఁడు కర్త దీనినే ధాత్వర్థ వ్యాపారాశ్రయము కర్త అనుట. అట్టి కర్తృపదమునకు చే-చేత అను తృతీయావిభక్తులు వచ్చును.

5 కరణార్థమున "తో-తోడ" లు వచ్చును

కరణము - కొఱముట్టు. దానికి తో - గాని తోడఁ గాని వచ్చును. కత్తితో-నఱికెను. దువ్వెనతోడ దువ్వితి.

6 ఉద్దేశమాత్రమున "కొఱకు కై" లు వచ్చును.

విద్యకొఱకు కష్టపడుచున్నాఁడు.

డబ్బుకై పాటుపడుచుండెను

కష్టపడుట దేని నుద్దేశించి? విద్య నుద్దేశించి. కనుక 'విద్య' అను పదమునకు కొఱకు చేరెను.

7 హేతుభయాదు లెద్దానినగునో దానికి 'వలన' చేరును.

ధనము వలన సౌఖ్యము కలుగును.

సౌఖ్యము ఏ హేతువుచే కలుగును? ధన హేతువుచే కనుక 'ధనము'. దీనికి వలన చేరెను

దొంగ వలన భయపడితిని.

భయము ఎవరి వలన? దొంగ వలన. కనుక దొంగ పద మునకు వలన చేరెను

8. నిర్ధారణమున 'కంటె' వచ్చును
గోదావరికంటె కృష్ణ మంచిది.
మానహానికంటె మరణము మేలు.

9 సంబంధమున 'యొక్క' చేరును.
నా యొక్క తమ్ముఁడు
నీ యొక్క కాలు

యొక్కను విశేషముగా వాడరు అర్థము చెప్పునప్పుడే దాని నుపయోగింతురు వాక్యములలో 'యొక్క' లోపించి యుండును, నా తమ్ముడు-నీ కాలు మొ॥

10. ఇ-ఈ-ఐ అంతములమీఁది 'కి' చేరును తక్కిన అంతములమీద "కు" చేరును. 'నీ-మీ'ల మీఁదను "కు" చేరును.

హరికి నమ్మ-శ్రీకిఁ బంపుము – నైకిఁ జూడుము – నీకు తమ్ముఁడు – మీఁకు బంపితిని మొ॥

నీకి తమ్ముఁడు మీకిఁబంపితిని అనరాదు

11. ఆధారమునకు "అందు, న" చేరును
కుండయందు నీరున్నది.

నీరుండుట కాధారమేది? కుండ. కనుక దానికి 'అందు' చేరును వనమున సింహముండెను సింహముండుట కాధారమేది? వనము? కనుక దానికి "న" చేరెను.

12. ఉకారాంతములైన జడవాచకములకే "ను" చేరును. తదితరములకు చేరదు

జడము = ప్రాణము లేనిది. పుస్తకము, ఉకారాంతము జడము – కాన పుస్తకమున సిరా పడెను అనవచ్చును

'రామున సుగుణము లున్నవి' అనరాదు. రాము ఉకారాంత మైనను జడము కాదుగాన 'న' చేరదు. రామునందు లేక రామునియందు అనవలయును.

ఏ యే విభక్తి లెపుడు వచ్చునది యించుక సూచించితి.

ఒక విభక్తికి మఱొక విభక్తి వచ్చుట

13 ఉకారాంత జడవాచకములకు వచ్చు తృతీయా బదులు 'న' వర్ణకమును వచ్చును

రాముఁ డొక్క- బాణంబుతో వాలిం జంపెను.

బాణంబు – ఉకారాంతము – జడము కాన రాముఁ డొక్క- బాణంబున వాలిం జంపెను, అనియు ననవచ్చు.

14 జడమ్మ్ సిద్ధ ద్వితీయకుం బ్రభవ మైకల్పికముగా నగును

వాఁడు పుస్తకమును దెచ్చెను

వాఁడు పుస్తకము దెచ్చెను అనియు ననవచ్చును

నేను కలము కొంటిని. కలమును కొంటిని రెండు విధ ముల ననవచ్చును.

సిద్ధ ద్వితీయ అనఁగా 15వ సూత్రము వలన వచ్చు ద్వితీయగాక కర్తార్థమున నచ్చిన ద్వితీయ అని అర్థము. ఒక విభక్తికి బదులుగా వచ్చినది సిద్ధ ద్వితీయకాదు. అట్టి ద్వితీయకుఁ బ్రభవమరాదు.

15. జడంబు తృతీయాస్తములకు ద్వితీయ బహుళముగా నగును

ఉకారాంత జడంబులకు మాత్రము బహుత్వమందె తృతీయాస్తములకు ద్వితీయ వచ్చినది.

వాడుఁ కోలతోఁ గొట్టెను (తృతీయ)

వాడుఁ కొలం గొట్టెను అనియు నవవచ్చును

కోలతో అను తృతీయాంతమునకు బదులు 'కోల్' అని ద్వితీయాంతమును రావచ్చును అర్థము చెప్పునపుడు కోల్=కిట్టితో అనియే చెప్పుదుము

నిన్ను నర్సరావుపేటయందుఁ జూచితిని.

నిన్ను నర్సరావుపేటం జూచితిని అనియు నవవచ్చు

ఇచట సప్తమికి బదులు ద్వితీయ వచ్చినది.

రాముఁడు ఖరుని బాణంబులతోఁ గూల్చెను

రాముఁడు ఖరుని బాణంబులం గూల్చెను అనియు నవవచ్చు.

బాణము ఉకారాంతము జడము కాన బహుత్వసుండె తృతీయకు ద్వితీయ వచ్చినది.

కమలములు సరోవరమునందు నుండును

కమలములు సరోవరములనుండును అనియు నవవచ్చు

సరోవరములందు అనుటకు అనగా సప్తమికి సరోవరములన్ అని ద్వితీయ వచ్చినది

23 పాఠము

వాక్యరచనము

1. వాక్యము కర్తృ కర్మ క్రియలతో విస్పష్టముగా నుండవలయు. కర్త-కర్మ-క్రియమాత్ర మున్న వాక్యము సామాన్య వాక్యము. రాముఁడు వాలిని చంపెను

2. అసమాపక క్రియలవలన సామాన్యవాక్యము పెద్దది కావచ్చు. అప్పు డసమాపక క్రియలకును కర్తకర్మలుండును. ఈ పెద్దవాక్యమును సంశ్లిష్ట వాక్య మందురు

రాముఁడు గుంటూరుపోయి పాఠశాలంజేరి చదువు కొనుచు బుద్ధిమంతుఁడై యుండెను.

3. సంశ్లిష్ట వాక్యమును చిన్నచిన్న వాక్యములుగా విభజింపవచ్చును.

అనఁగా అసమాపకములను సమాపకములుగాఁ జేసినచో నగును. రాముఁడు గుంటూరు పోయెను రాముఁడు పాఠశాలం జేరెను రాముఁడు చదువుకొనుచుండెను రాముఁడు బుద్ధిమంతుఁడై యుండెను.

ఇట్లుండవలసిన చిన్నచిన్న వాక్యముల 2 వ సూత్ర ప్రకారము పెద్దవాక్యముం జేయవచ్చును.

4. కర్తృకర్మ క్రియాపదములకు విశేషణము లుండును.

శౌర్యవంతుఁడగు రాముఁడు, దుష్టుఁడగు రావణుని, కఠినముగా మోడెను.

.5 విశేష్య మే లింగవిభక్తి వచనములనుండునో తన్మవిశేషణమును ఆ లింగవిభక్తి వచనములలో నుండవలయును.

రాముఁడు ధన్యుఁడు (పుం. ఏకవచనము)
వారు పూజ్యులు (బహువచనము)
ఆమె పుణ్యాత్మురాలు (స్త్రీ. ఏ.)

6 నామమునకు వచ్చు సర్వనామక్రియలు నామలింగమందే యుండును.

రాముఁడు చదువు చున్నాఁడు. వాఁడు బుద్ధిమంతుఁడు 'వాఁడు' అను సర్వనామము రాముఁడు పదమునకు బదులు వచ్చెను రాముఁడు పుంలింగము కాన దీనికివచ్చిన "చదువు చున్నాఁడు" అను క్రియయు, వాఁడు అను సర్వనామమును పుంలింగ మందే యున్నవి

సీత పూజ్యురాలు ఆమె పతిమాట మీఱదు

7. ప్రథమావిభక్త్యంతములగు యుష్మదస్మద్వి శేషణములకు 'ఏకత్వమున "అవు-అను" లును. బహుత్వమున "అరు-అము" లును అంతమున వచ్చును ఇకారాంతములపై ఏకత్వమున "వి-ని" లు వచ్చును.

యుష్మచ్ఛబ్దము – నీవు – మీరు
అస్మచ్ఛబ్దము – నేను – మేము

నీవు-దీని విశేషణమునకు "అవు" చేరును-నీవు ధన్యుఁడవు.
మీరు – దీని విశేషణమునకు – అరు....మీరు ధన్యులరు.
నేను – దీని విశేషణమునకు – అను ... నేను ధన్యుఁడను
మేము – దీని విశేషణము – అము ... మేము ధన్యులము.

నీవు-ధన్యుఁడు, నీవు అను పదమునకు ధన్యుఁడు పదము విశేషణము. ప్రథమావిభక్త్యంతము. దానికి 'అవు' చేరును.

మీరు-ధన్యులు .మీరు బహువచనముగాన విశేషణమును బహువచనాంతముగా నుండఁదగుఁ గాన 'ధన్యులు' అని ప్రథమా బహువచనాంతముగా నుండ 'అరు' చేరును ధన్యులరు అగును.

నేను ధన్యుఁడు, నీవు ధన్యుఁడు—ఇట్లు వ్రాయరాదు.
ఇకారాంతములపై-నీవు సుకృతివి-నేను సుకృతిని.

8. విశేష్యమునకు పూర్వమందు విశేషణ మున్నచో సహజ విశేషణమనియు, పరమందున్నచో విధేయవిశేషణ మనియు నందురు.

రాముఁడు ధన్యుఁడు – విధేయవిశేషణము

ధన్యుఁడు రాముఁడు – సహజవిశేషణము

9. సహజ విశేషణ విశేష్యముల నడుమ "అగు" అయిన, మున్నగు ధాతుజ విశేషణము లుండును. అపుడు సహజ విశేషణము ప్రథమలోను దిశేష్య మే విభక్తిలో నైన నుండవచ్చును

పూజ్యుఁడగు రామునికి సమస్కారము

పూజ్యుఁడగు రామునిం జూచితిని

పూజ్యుఁడగు రామునితోఁ జెప్పము మొ॥

ఇందు రామశబ్దమునకు పూజ్యుఁడనుపదము సహజ విశేషణము. కాన నెంటినడుమ 'అగు' అనుధాతుజ విశేషణము వచ్చినది. ఆ విశేషణము ప్రథమాంతమే కాని విశేష్యము మాత్రము రామునికి-రామునితో ఇట్లు మిఁతొక విభక్తిలోఁ గలదు. ఇట్లుండవచ్చును

10. శ్రోతకు నిస్సంశయముగా నర్థమగుచో వక్తలొన్ని పదముల విడువ వచ్చును

ఓ ధృతరాష్ట్రుఁడా, నన్ను నిందింతురు. (జనులని శ్రోతకుఁ దెలియును.)

11. వాక్యమున లేని పదములఁ దెచ్చుకొనుట నధ్యాహార మందురు.

నిన్ను నిందింతురు. జనులు అను పద మధ్యాహార్యము.

రాముఁడు ధన్యుఁడ-అగునను క్రియ అధ్యాహార్యము.

12 వాక్యమున అజడంబగు నామము ప్రథమలో నున్నచో అది కర్తృపదమే యని భావింపుఁడు (కర్తకు కర్మ క్రియ లుండుంజుమీ)

అజడము జడము కానిది. మహాదర్థకముగాని మహార్థకముగాని.

13. వాక్యమున కర్తృపదము లనేకము లున్నచో సమాపక క్రియ బహువచనమందే యుండును కర్తృపదములకు సముచ్చయము చేరును.

రాముఁడును లక్ష్మణుఁడును సీతయు నడవి కేగిరి

ఏగిరి అను క్రియకు రాముఁడును లక్ష్మణుఁడును సీతయు అను పదములు కర్తలు మూఁడు కర్తృపదములు గాన క్రియ బహువచన మందుండెను.

మూఁడు కర్తృపదములు కాన 'ను-యు' అను సముచ్చయములుచేరెను. రాముఁడును లక్ష్మణుఁడును, ఇందని 'ను' సముచ్చయము 'ను' వర్ణముంజూచి ద్వితీయా విభక్తి యని భ్రమింపకుఁడు సముచ్చయమును వేఱుచేసిన 'రాముఁడు లక్ష్మణుఁడు' అని ప్రథమాంతములే మిగులును ప్రథమాంతములు కాన కర్తలు (చూడు 12 వ సూత్రము)

14. కర్త లనేకములున్నచో క్రియకు సమీపమందున్న కర్తయొక్క లింగవచనములే క్రియకు నుండును.

కోటప్పకొండ తిరునాళ్ళకు స్త్రీలును పురుషులు ప్రభలును వచ్చెను.

ఈ వాక్యమున కర్తృపదము లనేకములు. అందువచ్చెను అను క్రియకు సమీపమున 'ప్రభలు' అను అమహాదర్థక ముండెను కనుక దానిననుసరించి క్రియయునమహాదర్థక మేవచ్చినది.

కోటప్పకొండ తిరునాళ్ళకు ప్రభలును స్త్రీలుం బురుషులును వచ్చిరి. పురుషులు మహాదర్థకము కాన వచ్చిరి అను మహాదర్థక క్రియ వచ్చినది. క్రియకు సమీపమునఁగదా పురుషులు పదమున్నది

పుంలింగము మహాదర్థకమనియు, స్త్రీలింగము మహాత్యర్థకమనియు, నపుంసకలింగము అమహాదర్థకమనియు, సామాన్యముగా గ్రహింపుఁడు.

15. అన్య, యుష్మ, దస్మ, కార్యంబులం దుత్తరోత్తరంబు బలీయంబు

1. అన్య-వాఁడు, వారు, రాముఁడు మొదలైన ప్రథమ పురుషములు.

2. యుష్మత్ - నీవు, మీరు మధ్యమపురుషములు.

3. అస్మత్ - నేను, మేము. ఉత్తమ పురుషములు.

ఒక వాక్యమం దీ సర్వనామములున్నచో క్రియ యే పురుషమునం దుండవలయు ననఁగా 1 వ దానికంటె 2 వది, 2 వ దానికంటె 3 వది బలీయముగాన బలీయమైన చాని క్రియను వేయవలయును

అనఁగా, ప్రథమ మధ్యమపురుషము లున్న మధ్యమ పురుషక్రియను, మధ్యమ ఉత్తమము లున్న ఉత్తమ పురుష క్రియను, ప్రథము ఉత్తమములున్న ఉత్తమ పురుష క్రియను

వేయవలయును కర్త లనేకమైన క్రియ బహువచనమందే యుండవంగదా.

వాడును నీవును వచ్చితిరి (నీవు అను దానిం బట్టి మధ్యమపురుషక్రియ వచ్చె)

నీవును నేనును వచ్చితిమి. (నేను అను దానిం బట్టి ఉత్తమ పురుష క్రియ)

వాడును నేనును వచ్చితిమి. (నేనను దానిం బట్టి ఉత్తమ పురుష క్రియ)

పూర్వపర నియమము లేదు.

ఉత్తమ ప్రథమ పురుషములైనను ఉత్తమ పురుషక్రియయే

మధ్యమ ప్రథమములైనను మధ్యమపురుష క్రియయే

ఉత్తమ మధ్యమ ప్రథమములైనను ఉత్తమ క్రియయే

మధ్యమ ఉత్తమ ప్రథమములైనను ఉత్తమ క్రియయే యుండవలయును.

నేనును వాడును వచ్చితిమి (ఉత్తమక్రియ)

నీవును వాడును వచ్చితిరి (మధ్యమ క్రియ)

నేనును నీవును వాడును వచ్చితిమి. (ఉత్తమక్రియ)

నీవును నేనును వాడును వచ్చితిమి. (ఉత్తమక్రియ)

బహువచనమునందును ఇట్లే

వారును నీవును వచ్చితిరి.

వారును నేనును వచ్చితిమి.

వారును నేనును మీరును వచ్చితిమి.

మీరును మేమును వారును వచ్చితిమి.

మేమును వారును మీరును వచ్చితిమి. మొ॥

ఇందు 11 వ సూత్రప్రకారము క్రియాసమీపమందలి కర్తలొక్క లింగవచనములు రావు

వాక్యమందెచ్చట నే వచనమందైనను ఉత్తమమున్నచో ఉత్తమక్రియను, ఉత్తమపురుషయుండక మధ్యమ పురుష యున్నచో మధ్యమ పురుషక్రియను వేయవలె ఇట్టి వాక్యములలో రెండు కర్తలుగాని మూఁడు కర్తలుగాని యుండుంగాన క్రియ బహువచనమందే యుండవలయు ననుటను మఱువకుఁడు.

16. తిర్యగ్జడపదములు కర్తలై బహువచనాంతములైనను వాని క్రియలుమాత్రము భూత తద్ధర్మ ప్రథమ పురుషముల నేకవచనమందే యుండును.

తిర్యక్కు లనఁగా పశుపక్ష్యాదులు. జడము లనఁగా ప్రాణము లేనివి.

తిర్యక్కు. భూతకాలము. — చిలుకలు పలికెను. చిలుక పలికెను (చిలుకలు బహువచనమైనను పలికెను అనునది ఏకవచనమే)

తిర్యక్కు. తద్ధర్మము — పులులు చంపును. పులులు చంపెడును. పులులు చంపెడిని. పులి చంపును. పులులు బహువచనమైనను చంపును అను క్రియ ఏకవచనమే.

జడము. భూతకాలము మబ్బులు గ్రమ్మెను. మబ్బు గ్రమ్మెను.

జడము – తద్ధర్మము – ఏఱులు పొంగును. ఏఱులు పొంగెడిని. ఏఱులు పొంగెడును. ఏఱు పొంగును.

17. భూతతద్ధర్మముల మధ్యమపురుష వకారముకు లోపము విభాష నగును.

భూతకాలము —నీవు వండితివి.

వండితి (వ్ + ఇ (వకారము లోపింపఁగా 'ఇ' మిగులును)

వండితి (తి + ఇ) = తి సంధి వచ్చినది) ప్రత్యయములకు నిత్యసంధి. నీవు వండితి. నీవు వండితివి. ఎట్లయిన ననవచ్చు.

వండితి-ఇది యుత్తమపురుషయు కావచ్చును గాన అర్థ సందర్భములంబట్టి యే పురుష యో గ్రహింపుఁడు.

తద్ధర్మార్థము —నీవు వండుదువు.

వండుదు (వ్) + ఉ ("వు") అను దానిని విడఁదీయ

వ్ + ఉ - అని యుండ వకారము లోపించును 'ఉ'

మిగులును వండుదు (దు + ఉ=దు - సంధి వచ్చినది)

నీవు వండుదు-నీవు వండుదువు-రూపములు రెండుండును

నీవు వండెదవు

వండెద - న్ +ఉ-వండెద+ఉ వండెదు (ద+ఉ = దు-నిత్యసంధిగదా)

నీవు వండెదు - నీవు వండెదవు - రెండు రూపములు సాధువులే.

18. వాక్యాంతమున సంధిగలదు

వాక్యము ముగిసినపిదప మఱొక వాక్యారంభమందు అచ్చున్న నుండవచ్చును. పూర్వపు వాక్యముతో సంధిచేయ నక్కఱలేదు.

హరుడు చదువుచుండును. అతని నే నెఱుఁగుదు.

19 వాక్యము నడుమ నెచ్చటను అచ్చు తన నిజస్వరూపముతో నుండదు. ఉంచి వ్రాయరాదు.

అచ్చునకు పూర్వమం దుకారమున్నచో సంధిచేసి వ్రాయుఁడు. ఉకారమునకు తదితర స్వర మున్న సంధిలేదు గాన యకారము ఆగమంబగును ఆ ఆగమయకారముతో కలిపి వ్రాయుఁడు. ద్రుత ప్రకృతిక పదము పూర్వమం దున్నచో నాద్రుతముతో కలిపి వ్రాయుడు. ఇట్లు అచ్చు హల్లుతో కలిసి యుండును గాని ఒంటరిగా వాక్యమధ్యమం దుండదు.

మేము. మీకు నిస్సంశయముగా విషయముం దెల్పుట కీ నియమము బాటింపలేదు.

20 సంధి నియమములం బాటించుచు నచ్చులో వలె నేపదమున కాపదము నెడమెడముగా నుండునట్లు వ్రాయుటయు నుత్తమము.

చిహ్నములు

21 వాక్యము పూర్తియగుటతోడనే వాక్యాంత సూచకముగా '.' ఇట్లు చుక్కను పెట్టవలయును. (ఈ చుక్క తర్వాత అచ్చును వ్రాయవచ్చును. సంధి చేయనక్కరలేదు) ఈ చుక్కను ఫుల్‌స్టాప్ అందురు.

22 పెద్ద వాక్యమునందు స్పష్టముగా నిస్సంశయముగా వెంటనే యర్థముగుటకు అసమాపక క్రియాదులయొద్ద ',' ఇట్టి గుర్తుండ వలెను. దీనిని 'కామా' అందురు.

రాముఁడు ఘోరారణ్యముల సంచరించు చుండఁగా

నొకనాఁడు దుష్టులగు రాక్షసులు వచ్చి, భయంకరముగా బోరాడి మడిసిరి

23. ప్రశ్నించు వాక్యమునందును చివర ?' ఈ గుర్తు నుంతురు నీవేచేమి? ఎవ్వడువచ్చితివి?

24 ఆశ్చర్యాదులం దెల్పుటకు .' ఈ గుర్తు నుంతురు ఆహా. ఎంతమంచిపండు!

25 లోకోక్తులంగాని, ఇతరుల వాక్యములంగాని ముఖ్యాక్షరాదులంగాని దెల్పుటకు వాని ఆద్యంతముల " " ఇట్టి గుర్తు నుంతురు వినలేదా? "సత్యంవద" అని పెద్దలందురు

26 అప్రధానము లగు పదాదులకు ( ) ఇట్టి కుండలీకరణము నుంతురు కుండలీకృత పదాదు లప్రధానములైనను ఏ చే నొకభావమును సూచించుచుండును లేదేని వ్రాయనే వ్రాయరు గదా ఈ పొత్తము (వ్యాకరణము నిండ నిట్టివేకలవు

27. వ్రాసిన బంతిలో మఱల, మఱచిన అక్షరాదుల వ్రాయవలసినపు డెచ్చటినండి వ్రాయవలయునో అచ్చట ఇట్లు హంసపాదము నుంతురు.

దె

నేను పుస్తక ముచ్చిటిని

Λ

28 వ్రాత జిలుగుకాని కొట్టివేతలుకాని హంసపాదములుకాని లేకుండనుండవలయును.

24 పాఠము

పదవిభాగాదులు

1. తెలుఁగులో పదవిభాగము చేయుట కష్టము గాన కొన్ని సూచనలు చేసెదను.

ప్రత్యయము చివరఁ గలదియు సర్థవంతమైనదియు పదము అనంబడు

ప్రత్యయ మనగా అసమాపక సమాపక క్రియలకుం జేరు ప్రత్యయములనియు, విశేష్యవిశేషణ సర్వనామము లకుం జేరు'డు, ము' మొదలైన ప్రథమాదివిభక్తులనియు గ్రహింపుఁడు.

వచ్చి – చూచుచు – రాముఁడు – ధన్యుని – వానిఁ – మొదలైనవి

2 వాక్యమున విభక్త్యంతములు కాని విశేష్యము లుండవు ప్రథమైక వచనము లోపించినవియుం బదములే యన్నమాట మఱువకుఁడు

జలముక్కు-హరి-లక్ష్మి-దాత-తండ్రి గోడ మొ॥
గోడ పడెను-కాకియుఁ జెను. మొ॥

3 ప్రతిపదోక్తావ్యయములుం బదములే.
అంత, అక్కట మొ॥

4 సమాసమును సమాసపదమందును.

సమాసమునఁ దుదిపదమునకుఁ గాని విభక్తి యుండదు గాన విభక్త్యంతము పదముగుటచే సమాసమునంతయు నొక పదముక్రిందనే గ్రహింపుఁడు, అది సమాసపద మనంబడు.

5 పదముల యొక్క విభజనము పదవిభాగము.

6 పదముయొక్క ఆద్యంతములు తెలియుటకు పదవిభాగ మొనర్తురు

పదముయొక్క ఆద్యక్షరము పరుషమో? సరళమో? స్వరమో? ఏదో తెలియవలయును

రాముఁడిల్లు సేరెను · పదముయొక్క అంతమున ద్రుత మున్నదో? లేదో? తెలియవలయును

రాముఁ డింటికిఁబోయె

7. పద విభాగమున స్పష్టముగాఁ దెలియుటకై ద్రుత ప్రకృతికముల ద్రుతమును "ఁ" ఇట్లు ప్రదర్శింపవలయును

రాముఁడు-ఇంటికిఁ బోయెఁ

8 వాక్యమునఁ బదసంధివశమున మాఱిన యక్షరములు పదవిభాగమున స్వస్వరూపములం బొందవలయు. వాక్యమున సంధి వచ్చిన పిదప నున్నరూపము కనంబడును.

పద విభాగమున సంధి రాకపూర్వ మున్నరూపము కనం బడును. కనఁబడునట్లు పదవిభాగ మొనర్పవలయు

మఱియు స్పష్టముగా వ్రాయుమందురా?

9 రెండుపదముల సంధిని విడఁదీయవలయు

ఎ. ఉకారమునకుఁగాని ద్రుతమునకుఁగాని అచ్చు పర మైన కలిపి వ్రాయుదుము కాన వానిని విడఁదీయవలయు.

రాముఁడింటికి నేగెను. రాముఁడు, ఇంటికిఁ, ఏగెఁ.

బి ప్రథములు మీఁది కచటతపలు గసడదవలై యున్నచో వానిని మఱల కచటతపలుగానే చెప్పవలయు.

రాముఁడు వలికెను. రాముఁడు పలికెఁ

సి. ద్రుతప్రకృతమ్ము మీఁది నసుషములు సరళము లయ్యు, ద్రుతము మాఱియు, నుండుఁగాన వానితోఁటిరూపములఁ బ్రదర్శింప వలెను

రామునిం జూచితి. రామునిఁ, చూచితిఁ.

డి. సరళస్థిరములు పరమైనపుడుగాని, వాక్యావసానంబున్న లోపించిగాని యున్నద్రుతమును బ్రకటింపవలెను.

అతని ఖరము, దన్నె : అతనిఁ, ఖరము, తన్నెఁ.

ఇ ద్రుతము స్వాత్వరూపమున్ బొందినను 'ఁ' ఈరూప ముతోఁ జూపవలె.

వానిని బిలుచుటకును వచ్చితి

వానిఁ, బిలుచుటకుఁ, వచ్చితిఁ.

ఎఫ్. పదాంత మందలి యఱసున్నకు నకారముంజెప్ప వలెఁగాని పదమధ్యమందలి యఱసున్నకుఁ జెప్పరాదు

అరటి చెట్టుఁ జూచితి

అరఁటి, చెట్టుఁ, చూచితిఁ.

అరఁ, టి, అని చెప్పరాదు. "అరఁటి" ఒక పదము

జి. వాక్యమందాగమమైన యకారముం దొలఁగించి అచ్చునే ప్రకటింపవలెను.

చూచి యుండెను చూచి, ఉండెన్.

10 ప్రత్యయమును విభజింపరాదు.

ఏకపదమందు ప్రత్యయము చేరుటచే గలిగిన సంధిని విడఁదీసి ప్రకృతి ప్రత్యయముల విభజింపరాదు.

మూఁడెఁడు. మూఁడు-ఎఁడు అని పదవిభాగ మొనర్ప

రాదు. 'ఎఁడు' పదముగాదుగదా విదవిభాగమందు పద ముసే గదా విడఁదీయనలసినది.

రామునికిఁ జదివిచెప్పితిని

రాముని, కిఁ, చదువు + ఇ చెప్పితి, ని ఇట్లు విడదీయ రాదు.

11. సమాసమందలి వానిని విభజింపరాదు.

పోవుచున్న బాలుఁడు

పోవుచున్న వేఱుగాను, బాలుఁడు వేఱుగాను జెప్పరాదు.

చూచు నాతని చూచు-వేఱుగాను ఆతనిన్ వేఱుగాను చెప్పరాదు.

రామునిగుణములు - కఱకుటమ్మ - సరిసంపుంబలు కులు - మొదలగు సమానములఁ బద విభాగమున విడఁదీయ రాదు.

సుందరుడగు రాముఁడు.

సుందరుఁడు - ప్రత్యయాంతము గాన పదము. దీనిని విభజింపవలె.

అగు రాముఁడు - కలిపి చెప్పవలె.

ధాతుజ విశేషణముల నెప్పుడు విభజింపరాదు

12. "అ-ఎ-ఏ" • ఇవి ఏవార్థకములు వీనిని భాగింప వలెను.

రాముఁడ పలికెను రాముఁడు - అ పలికెను....

నేనే వింటిని - నీవె చెప్పితివి.

13. సమాపక క్రియలమీఁద జేరిన ప్రశ్నార్థకాదుల విభ జింప నలెను.

ఇడుములు వడఁడె - ఇడుములు - పడఁడు - ఎ

14. యు - ను - అను సముచ్చయముల విభజింపవలెను.

హరియు బలుఁడును వచ్చిరి

హరి, యున్, బలుఁడు, ను, వచ్చిరి

15. అవ్యయములు. అసమాపకములు - సమాపకములు సమసింపవు కాన వానిని ప్రత్యేకించుట సుళువు.

అంత నతఁ డింటికి వచ్చి చదువుకొనక ముచ్చటలాడుచు నుండెను

అంతన్, అతఁడు, ఇంటికిన్, వచ్చి, చదువుకొనక, ముచ్చటలు- ఆడుచున్, ఉండెన్.

అన్వయములు

16 పద్యమునఁ బదము లన్వయక్రమముననుండవు కర్త యొకచోట- కర్మ యొకచోట, క్రియ యొకచోట నిట్లుండును.

వీచెను చల్లఁగా గాలి గాలి వీచెను చల్లఁగా . చల్లఁగా గాలి వీచెను మొ॥

గీ॥ వినుము దుష్టుఁడౌ రావణ దనుజ లంక
నపరిమిత సత్త్వుఁడౌ రాముఁడాజిఁ గూల్చి
పిదప దెచ్చె జానకిని బృథ్వీకళత్ర
యుర్వి జనులెల్ల మనముల నుల్లసిల్ల

17. అన్వయ క్రమమునఁ బద్యము నందలి పదములం గూర్చిన, ఖండాన్వయ మగును.

అన్వయ క్రమమనఁగా, కర్త కర్మ క్రియలు వరుసగా నుండుట. ఖండాన్వయమున సమాపక క్రియ యెప్పుడును చివరనే యుండును ఆరంభమునఁ గర్తయుండును. తక్కిన

పదముల నెడ నెడ యన్వోచితముగా నిల్పవలయు. ఈ భావము నించుక విస్తరించెద.

మొదట సంబోధనపదము. పిదప దాని కర్మ క్రియలు నుండును. ఇది యొక వాక్యమగును. అవ్వల సప్తమ్యంత పదము అంతట కర్తృవిశేషణము తరువాత కర్తృపదము. పిమ్మట కర్మ విశేషణము. ఆపై కర్మపదయు, మీఁద నసమాపక క్రియా విశేషణము, ఆవల అసమాపక క్రియ, పదపడి క్రియా విశేషణము తుదకు సమాపక క్రియయు ఖండాన్వయమున నుండవలయు.

అర్థానుగుణ్యముగా సవ్యయము సుచితస్థలమున వైవ వలయును ఉపమాన వాక్యము ం జెప్పి పిమ్మట నుపమేయ వాక్యముం జెప్పవలయును.

ఇవ్విధమున నభ్యాస మొనర్పుఁడు.

18. పద్యమున, ననేక వాక్యములు నుండవచ్చుంగాన ఖండాన్వయమునకు ముందు వాక్యవిభజన మొనర్చుకొన వలయు

19. ఖండాన్వయముం జేసికొనిన పిదప నాక్రమముననే ప్రతిపదార్థము జెప్పవలయు పద్యమందలి ప్రతి పదమునకు నర్థము జెప్పినఁ బ్రతిపదార్థమగును

20. ప్రతిపదార్థ మందును బదివిభాగ లక్షణముం బాటించి పద్యమందలి పదముల వాడవలయును.

ప్రతిపదమునకు నర్థము జెప్పుదుము గాన నా పద్య మందలి పదము కళయో ద్రుతాంతమో అజాదియో తెలియునట్లు వాడవలె ననుట.

21. ఖండాన్వయ క్రమమున నున్న పదముల కర్థమును మాత్రము చెప్పుచు పద్యమందలి పదములం జెప్పక వదలి నచో నది దండాన్వయ మగును

పద్యమందలి పదములం జెప్పక ఆ పదముల యర్థము మాత్రము చెప్పిన దండాన్వయ మగును.

22. పద్యనుండలి విషయమంతయు స్పష్టముగా బోధ పడుటట్లు సొంతమాటలతో నుడివిన తాత్పర్యమగును.

ఈ తాత్పర్యము చెప్పుచో పద్యమునందలి పదముల యన్నింటి యర్థము తప్పక రావలయునన్న నియమము లేదు. కొన్ని వ్యర్థపదముల యర్థమును బరిత్యజింపను వచ్చు. కొన్ని పదములు సూక్ష్మముగా బోధించు భావముల విస్తరింపను వచ్చు. పద్యమందొక వాక్యమేయున్నను తాత్పర్యమందనేక వాక్యము లుండవచ్చు దండాన్వయ మందట్లుండవీలు లేదు.

మాదిరి —

నిర్జిత రాక్షసుండవగు నీకు జోహారు శ్రీతావన వ్రతా.

పదవిభాగము – నిర్జిత రాక్షసుండవు, అగునీకున్, జోహారు, శ్రీతావనవ్రతా, పదవిభాగమున ఉన్న పద్యమున కున్నట్లే పదముల విభజించుచుఁ బోవలయుంగాని ఖండాన్వయమందు వలెఁ బదములఁ దా గ్మారు చేయరాదు

ఖండాన్వయము – శ్రీతావనవ్రతా! నిర్జిత రాక్షసుండవు, అగునీకున్, జోహారు.

దండాన్వయము,– ఆశ్రితుల రక్షించు వ్రతముగల వాఁడా! గెలువఁబడిన రాక్షసులుగల వాఁడవగు నీకు నమస్కారము.

తాత్పర్యము - ఓ భగవంతుడా! నీవు దుర్మార్గులగు రాక్షసుల సంహరించి ఆశ్రయించిన భక్తులను సంరక్షించెదవు ఇది నీకొక ముఖ్యవ్రతము ఇట్లు దుష్టశిక్షణము శిష్టరక్షణము నాచరించు నోదేవా నీకు నమస్కారము లాచరించెదము. మమ్ములరక్షింపుము

---

25 పాఠము

శబ్ద లక్షణము

1. శబ్ద లక్షణము వాక్యమునకుఁ గాని పద్యమునకుఁగాని చెప్పుచో ముందుఁ బదవిభాగము చేసికొనవలయును.

2 ధాతుజ విశేషములకు నామ విశేషణములకుఁ గూడ శబ్దలక్షణము చెప్పవలయు.

3. సమాసమున్నచో దానిని సమాసపదము అని ముందు చెప్పి పిదప సమాసాంతపదముం గ్రహించి దానిని శబ్దలక్షణము నుడువవలయు.

4. కర్తృపదమైనచో

1. కర్త. (ఆపదమునుప్రాసి ఇది కర్త అని వ్రాయవలయు) పిమ్మట (ఆకర్తకు దేనిని దేనిని చెప్పవలయునో వ్రాసెద) 2. ఏ విశేష్యము! లేక ఏ విశేషణము? లేక ఏ సర్వనామము? 3. ఏ లింగము? (లేక మహాదాద్యర్థకములలోనేది?) 5 ఏ పురుషము? 5 ఏ విభక్తి? 6 ఏ వచనము? 7. కళయా? ద్రుతప్రకృతికమా? 8. ఏ క్రియకు కర్త?

5. కర్మపదమైనచో

1. కర్మము (పదము వ్రాసి కర్మము అని వ్రాయవలయు) 2. ఏ విశేష్యము? ఏ విశేషణము? ఏ సర్వనామము? 3 ఏ లింగము? (మహదాద్యర్థకములలో నేది?) 4. ఏ పురుషము? 5. ఏ విభక్తి? 6 ఏవచనము? 7. కళయా? ద్రుతాంతమా? 8. కర్తృపదమేది? 9 ఏ క్రియతో నన్వయము?

6. సమాపక క్రియ యైనచో

1. సమాపకక్రియ (ఆ క్రియ వ్రాసి సమాపక క్రియ అని వ్రాయవలెను) 2 ఏ ధాతువు? 3. కర్తృర్థకమా? కర్మార్థకమా? ప్రేరణార్థకమా? ఆత్మనేపదమా? ప్రేరణాత్మనేపదమా? 4 సకర్మకమా? అకర్మకమా? 5 ఏకాలము? ఏ అర్థకము భూతభవిష్యద్వర్తమాన కాలములలో నేది?తద్ధర్మ-వ్యతిరేక ప్రార్థనార్థకములలో నే యర్థకము,) 6. ఏలింగము? 7. ఏ పురుషము? 8 ఏ వచనము? 9 కళయా? ద్రుతప్రకృతికమా? 10 కర్త యేది? 11. కర్మమేది?

6. అసమాపక క్రియయైనచో.

1 అసమాపక క్రియ. 2. ఏ ధాతువు? 3 కర్తృర్థకమా? కర్మార్థకమా?ప్రేరణార్థకమా? ఆత్మనేపదమా? ప్రేరణాత్మనేపదమా? 4 సకర్మకమా? అకర్మకమా? 5. ఏ యసమాపకము? (ఇగంతమా? అకాంతమా? చున్నంతమా? అన్నంతమా? డున్నంతమా? ఇనన్నంతమా?) 6. కళయా? ద్రుతప్రకృతికమా? 7. కర్తయేది? 8 కర్మమేది? 9. ఏసమాపక క్రియతో నన్వయము?

8 నామవిశేషణము సంస్కృతపదమైనచో.

1. నామవిశేషణము 2. దేనికి విశేషణము? (ఏ నామమునకు? లేక ఏ సర్వనామమునకు?) 3 ఏ లింగము? 4. ఏ పురుషము? 5. ఏవిభక్తి 6. ఏవచనము? 7 కళయా? ద్రుత ప్రకృతికమా?

9. నామవిశేషణము తెలుఁగుపడిమైనచో

1. నామ విశేషణము 2 దేనికి విశేషణము (ఏనామమునకు? ఏ సర్వనామమునకు) 3. ఏ విశేషణము? గుణవాచకమా? ధాతుజ విశేషణమా?)

10. ధాతుజవిశేషణమైనచో

1. ధాతుజవిశేషణము 2 ఏధాతువునుండి యేర్పడినది? 3. ఏకాలమును సూచించు విశేషణము? లేక తద్ధర్మ వ్యతిరేక ప్రార్థనార్థకములలో నేది? 4 దేనికి విశేషణము?

11. క్రియావిశేషణమైనచో:

1. క్రియావిశేషణము 2 ఏసమాపకమునకు? 3. కళయా? ద్రుతాంతమా?

12. సర్వనామమైనచో. 1. సర్వనామము 2. ఏ సర్వనామము? (పురుషబోధకమా? ప్రశ్నవాచకమా? సంఖ్యావాచకమా?) 3 దేనికి బదులుగా వచ్చినది? 4. ఏ పురుషము? 5. ఏలింగము? 6. ఏవిభక్తి? 7 ఏవచనము? 8 కళయా? ద్రుతాంతమా? 9. కర్తయా? కర్మమా? 10 క్రియ యేది?

13. ప్రతిపదోక్తావ్యయమైనచో

1. ప్రతిపదోక్తావ్యయము 2 కళయా? ద్రుతాంతమా?

14. సముచ్చయమైనచో 1. సముచ్చయము.

ఇప్పటి కిది గ్రహింపఁగల్గిన జాలును.

ముందు శబ్దమును వ్రాసి పిదప l వ అంకె క్రింద నిచ్చిన దానిని వ్రాసి పిదప తక్కినవానికి నుత్తరములు వ్రాయు వలయును

---

26 పా ఠ ము

తప్పుల దిద్దుపాటు

బాలురు వ్యాసములందు వ్రాయు దోషము లని S. S. L. C. విద్యాప్రణాళికలో IX వ పేజాలో నిచ్చిన వానిం జూపెదను. వానినే కాక మఱికొన్ని దోషములం గూడఁ బ్రబోధించి యన్నింటికి నొప్పురూపములు నిరూపింతు. మొదటినుండియు నీ వ్యాకరణముఁ జదివి తెలిసికొన్నవా రీ తప్పులను వ్రాయనే వ్రాయరు

1. అవ్యక్షర దోషములు

(ఎ) యకారము వాక్యాది నుండదు.

తప్పు	ఒప్పు	తప్పు	తప్పు
యపుడు	అపుడు	యెందుకు	ఎందుకు
యాతఁడు	ఆతఁడు	యొకనాఁడు	ఒకనాఁడు
యింద్రుడు	ఇంద్రుఁడు	యోరిమి	ఓరిమి
యీతడు	ఈతఁడు	యూరా	ఔరా
యుప్పు	ఉప్పు	యేనుగు	ఏనుగు
యూరు	ఊరు	యైదు	ఐదు

మొదలైనవి.

(బి) వు-వూ-వొ-వో లు పదాది నుండవు.

తప్పు	ఒప్పు
వుట్టి	ఉట్టి
వూరు	ఊరు
వొకడు	ఒకఁడు
వొప్పు	ఒప్పు
వోకిరింత	ఓకిరింత మొ॥

యకారమున వు వూ వొ వో లు సంధివశమున వాక్య మధ్యంబున నుండవచ్చును.

ఆ వొకటి యింటికి వచ్చెను.

సి. వచ్చు-వెళ్లు మున్నగు హలాదులను అజాదులుగా వాడరాదు.

తప్పు	ఒప్పు
వాఁడొచ్చెను	వాఁడువచ్చెను
వీఁడెళ్ళెను	వీఁడు వెళ్ళెను
అతఁడొండెను	అతఁడు వండెను
ఆతఁడినెను	ఆతఁడు వినెను మొ॥

2. కళాద్రుత ప్రకృతికముల నెఱుఁగనివ్రాత కూడదు

a. ద్రుతప్రకృతికములపై యకారాగమము చేయరాదు.

తప్పు	ఒప్పు
వానిని యెందువలన యడిగితివి	వానినెందువలన నడిగితివి
అంతయొకనాడు	అంత నొకనాడు
తరువాత యనెను	తరువాత ననెను
వనమున యుండెను	వనమున నుండెను.

b. ఉకారాంతములపై యకారము వ్రాయరాదు.

తప్పు	ఒప్పు
వాఁడుయుండెను	వాఁడుండెను
రాముఁడు యనెను	రాముఁడనెను

c. కళలపై నకారాగమము చేయరాదు

తప్పు	ఒప్పు
చూచి నడిగితి	చూచి యడిగితి
చదివి నుంటివి	చదివియుంటిని
చదువక నుండెను	చదువక యుండెను

d. ఇంకన్ మున్నగువానిని దీర్ఘమిచ్చి వ్రాయరాదు
ఇంకా నిన్నుకూడా చాలా తిట్టెను (తప్పు)
ఇంక నిన్నుఁగూడఁ జాలఁ దిట్టెను అనవలెను.

e. సముచ్చయమును ద్వితీయాంతముగా వ్రాయరాదు
నేనున్నూ, రాముడున్నుఁ చూచితిమి (తప్పు)
నేనును రాముఁడును జూచితిమి, (ఒప్పు)

3. దుష్టసమాసంయోగము కూడదు.

తప్పు	ఒప్పు
తచ్చమయము	తత్సమయము
వుప్పాతాలు	ఉత్పాతాలు
వుచ్చాహము	ఉత్సాహము

4. వ్యతిరేకార్థ మిచ్చునట్లు ప్రార్థనార్థక రూపమును వాడరాదు.

a. ధాతువునకు 'అ' చేరిన పిదప పురుష ప్రత్యయములు చేరి వ్యతిరేక క్రియ యగును

చేయు + అ - ఁడు - చేయఁడు, చేయుము చేయవు - చేయును - చేయుము - మొ॥ జీతమిచ్చెద మన్నను చదువ మనుచున్నారు-(చదువము+అనుచున్నారు)

కూలి యిచ్చెద మన్నను చేయుమనిరి. (చేయుము+అనిరి)

b. ధాతువునకు ఏకత్వమున "ము" బహుత్వమున "ఁడు" చేరిన ప్రార్థనార్థక మగును. చేయుము, చేయఁడు.

నీవు చేయుమనెను (చేయుము + అనెను.)

చేయుమనెను అనుటకు చేయుమనెను అనరాదు.

వ్రాయుమంటిని.... ....వ్రాయమంటిని.... ....

చదువుమన్నాఁడు.... ....చదువమన్నాఁడు.... ....

సంధి విడఁదీసినపు డేయర్థము వచ్చునో యెఱింగి పిదప వ్రాయుఁడు.

5. a. ప్రార్థనార్థక ము వర్ణకము అచ్చుపరమైన లోపింప రాదు.

తప్పు	ఒప్పు
చూడుమనియె	చూడనియె
నడువుమనుచు	నడువనుచు
కొట్టుమిపుడు	కొట్టిపుడు

b. ప్రార్థనార్థక ము వర్ణకము వాక్యాంతమున వికల్పముగా లోపించును.

నన్నుచూడు-నీవు చదువు } రెండు విధములు
నన్నుచూడుము-నీవు చదువుము } వ్రాయవచ్చును.

c. హల్లు పరమగునపుడును వికల్పముగా లోపించును.

నన్ను చూడు నృపతీ నన్ను చూడుము నృపతీ	ఎట్లయినను వ్రాయ వచ్చును.

6. a. ఆత్మనేపదధాతువు "కొను"నకు బదులు "క" చేర్చరాదు.

తప్పు	ఒప్పు
చదువుక ఇచ్చెను	చదువుకొని యిచ్చెను
పట్టుక పోవును	పట్టుకొని పోవును
వండుక పోయెను	వండుకొని పోయెను

b. కొను చేరునపుడు ధాతువు "యు" కారమునకు "సి" ఆ దేశము చేయక వ్రాయరాదు

తప్పు	ఒప్పు
చేయుకొని-చేసుకొని	చేసికొని
వ్రాయుకొని-వ్రాసుకొని	వ్రాసికొని
మోయుకొని-మోసుకొని	మోసికొని

7. క్త్వార్థకమునకు సంధికూడదు.

తప్పు	ఒప్పు
చూచనెను	చూచియనెను
వ్రాసిచ్చెను	వ్రాసియిచ్చెను

8 భూతకాలోత్తమ పురుషక్రియ కచ్చు పరమైన ద్రుతము తత్పూర్వస్వరము లోపింపదు.

తప్పు	ఒప్పు
వింటిప్పుడు	వింటినిప్పుడు
చూచితిపుడు	చూచితినిపుడు

9. వర్ణవ్యత్యాసము కూడదు.

a. సకారమునకు శకారము వ్రాయరాదు.

తప్పు	ఒప్పు
శనగలు	సెనగలు
శలవు	సెలవు
చేశెను	చేసెను
నివశించెను	నివసించెను
వాశెను	వాసెను
సశ్యము	సస్యము
శీతాదేవి	సీతాదేవి
శకలము	సకలము: అన్ని అని అర్థము.
పశివాఁడు	పసివాఁడు
వీశెడు	వీసెఁడు

b. శకారమునకు సకారము వ్రాయరాదు.

తప్పు	ఒప్పు
సివుడు	శివుఁడు
వస్యము	వశ్యము
విస్వాసము	విశ్వాసము
ఆస్వాసము	ఆశ్వాసము
ఆసీర్వాదము	ఆశీర్వాదము
సీతకాలము	శీతకాలము
సకలము	శకలము (తునుక)

c. ష కారమునకు స కారము వాడుకరాదు.

తప్పు	ఒప్పు
కష్టము	కష్టము
నష్టము	నష్టము
దుస్టుడు	దుష్టుడు
సృస్టి	సృష్టి

d. ఖ-ఘ లనోన్యము రారాదు.

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
ఘరము	ఖరము	మేకము	మేఘము
సుఘము	సుఖము	ఖనము	ఘనము
నఘరము	నఖరము	సంఖము	సంఘము
లేఘు	లేఖ	శంఘము	శంఖము

e. థ-ధ లనోన్యము రాగూడదు.

తప్పు	ఒప్పు
స్ధానము	స్థానము
ధనము	ధనము
అశ్వద్ధామ	అశ్వత్థామ
స్ధిరము	స్థిరము

(నా 'వ్యాసవిలాసము' న వివరముగా వ్రాసితి)

f. ఒత్తులు తారుమారు చేయరాదు.

ఒప్పు	తప్పు
భేదము	బేధము
సంబంధము	సంభందము
బంధువు	భందువు

బోధించెను	భోదించెను
బాధ	భాద
బోధ	భోద

8. కార్యవడి బుత్వము ఒకదానికొకటి రాదాదు.

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
కుర్ష్ణుడు	కృష్ణుడు	కృంకెను	కుర్రంకెను
కుర్ప	కృప	స్మకెక్కెను	సుర్రెక్కెను
తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
ద్రుతరాష్ట్రుడు	ధృతరాష్ట్రుడు	కృంగెను	కుర్రంగెను
కుర్ష్టి	సృష్టి	దృపదుడు	దర్రపదుడు
బ్రుహస్పతి	బృహస్పతి	ద్రుతప్రక్రుతి కము	ద్రుతప్రకృతి కము
వ్రుకోదరుడు	భృకోదరుడు	కుక్కురు	కుక్కుర్రుడు
వ్రుషభము	వృషభము	ఇంగ్రుడు	ఇంద్రుడు
ద్రుష్టద్యుమ్నుడు	ధృష్టద్యుమ్నుడు	చంద్రుడు	చంద్రుర్రుడు

ఈ దోష మెంత చెప్పినను తీఱదు. దీని కొక్కటే యుపాయము పాఠ్యగ్రంథము నందలి పదములైన జ్ఞప్తియందుంచుకొన్నచో కొలది కాలములోనే నిర్దుష్టముగా వ్రాయవచ్చును.

10 లింగ వచన విరోధము కూడదు

లింగవిరోధము – రాముఁడింటికి వచ్చుచున్నది	(తప్పు)
రాముఁ డింటికి వచ్చుచున్నాఁడు	(ఒప్పు)
ఆవు పాలిచ్చును, ఆమెకు మేత వేయుము	(తప్పు)
దానికి మేత వేయుము	(ఒప్పు)
చెట్టు కాయుమన్నది. వానికి నీళ్ళుపోయుము.	(తప్పు)
దానికి నీళ్ళు పోయుము	(ఒప్పు)

వచన విరోధము

తప్పు	ఒప్పు
రాముఁడు వచ్చుచున్నారు.	రాముఁడు వచ్చుచున్నాఁడు
జనులు వచ్చెను	జనులు వచ్చిరి

11. విశేషణ విశేష్యలింగ విరోధము కూడదు.

తప్పు	ఒప్పు
దుష్టయగు రావణుఁడు	దుష్టుఁడగు రావణుఁడు
మనోహరమగు బాలుఁడు	మనోహరుఁడగు బాలుఁడు
ప్రియమగు పుత్త్రుఁడు	ప్రియుఁడగు పుత్త్రుఁడు

12. పునరుక్తి కూడదు

ఏ. శ్రీ శైల పర్వతము చూచితివా· ఒకటే యర్థముకల్గిన శైల-పర్వతములు రెండేల? శ్రీ శైలము అని కాని శ్రీ పర్వతము అనికాని అనవలెను ఆదారిమార్గమునఁ బొమ్మ· అదారిం బొమ్మ-లేక, ఆ మార్గమునం బొమ్మ. అనవలె అగ్ని నిప్పుం డెమ్మ అగ్నిం డెమ్మ. లేక, నిప్పుం డెమ్మ అనవలె.

బి. నలుఁడు జూదమాడె, నలుఁడు రాజ్య మోడెను-నలుఁడు దమయంతితో నడవికేగెను. నలుఁడు దమయంతిని విడచెను. ఇట్లు వ్యాసమున వచ్చిన పదమే వచ్చిన దోషము. క్రియలం గూడ వాడిన పదమునే మఱల వాడరాదు. రాముఁ డింటికి వెళ్ళెను. నేను బడికి వెళ్ళితి నీ వెక్కడికి వెళ్ళితివి?

13. ఔపవిభక్తికముల సామాన్య శబ్దములుగా వాడ రాదు. ఇ. తి. టి చేఁక వాడరాదని భావము.

తప్పు	ఒప్పు
నేయితో కల్పుము	నేతితో గల్పుము
ఇల్లును చూడుము	ఇంటిని జూడుము
కాలుతో దన్నెను	కాలితో దన్నెను మొ॥

14. ప్రత్యయముల నిచ్చవచ్చినట్లు చేర్పరాదు.

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
వాడికి	వానికి	వాడిని	వానిని
వీడికి	వీనికి	వీడిని	వీనిని

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
రాముడికి	రామునికి	రాముడితో	రామునితో
ఎవడికి	ఎవనికి	ఎవడియొక్క	ఎవనియొక్క
వాటికి	వానికి	వాణ్ణి	వానిని
వీటికి	వీనికి	రాముణ్ణి	రాముని
ఇతణ్ణి	ఇతనిని	ఎవణ్ణి	ఎవనిని మొ॥

b. ప్రథమా ప్రత్యయము మార్చరాదు.

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
అతను	అతడు	వనం	వనము
ఇతను	ఇతడు	ధనం	ధనము
ఈతను	ఈతడు	పుస్తకం	పుస్తకము మొ

15. క్రియల నిచ్చవచ్చినట్లు వ్రాయరాదు.

తప్పు	ఒప్పు
అంటాడు	అనును
వస్తాను	వచ్చెదను
చెప్పుతుంది	చెప్పుచున్నది

వెళ్తాడు	వెళ్లగిలడు
ఎగురుతవి	ఎగురును
వ్రాస్తున్నా	వ్రాయుచున్నాను మొ।

16. లేనిచోట నఱసున్నను నిల్పరాదు.

ఎ. ఔపవిభక్తికమగు 'టి' కి పూర్వ మఱసున్నయుండదు.

తప్పు	తప్పు
అన్నిఁటికి	అన్నిటికి
కొన్నిఁటికి	కొన్నిటికి

బి కర్మధారయమున ము వర్ణమునకు వచ్చు 'పు' వర్ణకమునకుఁ బూర్వ మఱసున్న యుండదు

తప్పు	ఒప్పు
సరసఁపుమాట	సరసపుమాట
విరసఁపు వాక్యము	విరసపు వాక్యము

సి. పడు – పాటులకు పూర్వ మఱసున్న యుండదు.

పడు – పాటులు పరమగునపుడు ము వర్ణకంబునకు లోప గార్ణబిందువులు విభాషనగును

భయముపడె
భయపడె
భయంపడె } ఈ మూఁడు విధముల వ్రాయవచ్చును.

భయఁపడె – ఇట్లు వ్రాయరాదు.

17. ప్రేరణ చకారమున కా యాచోట్ల పకారాదేశము యమి దోషము.

ఎప్పుడెప్పుడు పకారము వ్రాయవలయునో చూడుము
(16 పా. 50 సూ.)

తప్పు	ఒప్పు
రక్షించఁడు	రక్షింపఁడు
రక్షించగలడు	రక్షింపఁగలఁడు
రక్షించుము	రక్షింపుము
రక్షించనివాఁడు	రక్షింపనివాఁడు

స మా ప్త ము

యూనిటి ప్రింటర్స్, తెనాలి — 10-6-47
పిరియట్ పబ్లిషింగ్ కంపెనీ, తెనాలి. బి. 1 ఎ కా. 8000